# ఆంధ్రసచిత్రవారపత్రిక



23-2-73 50



వి జ య ల లి త



రామవిజేతా ఫిలింస్
రామరాజ్యం
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం
కె. బాబూరావు
నిర్మాత
కె.ఎ. ప్రభాకర్
లక్ష్మి ఫిలింస్ రిలీజ్
LAKSHMI PUBS

# ఉత్తరాలు

## కథలు

12—1—73 ఆంధ్రపత్రిక సచిత్ర వార పత్రికలో ప్రచురింపబడిన శ్రీ సత్యం మందపాటి గారి కథ చాలా బావుంది. వ్యభిచారిణి జీవితం చాలా దీనంగా చూపించారు. ఇటువంటి కథలు మన సమాజంలో వ్యభిచారం తగ్గించడానికి కొంతవరకూ ఉపయోగపడతాయని నా అభిప్రాయం. రచయితకి నా అభినందనలు.

'ఉమ',
30 స్క్వాడ్రన్, ఐ. ఏ. ఎఫ్.,
99 ఎ పి ఓ.

* * *

26—1—73వ తేదీ పత్రికలోని 'వెండిగిన్నె' కథ చాలా బాగుంది. అందులో బుగత (ల) కు జరిగిన అన్యాయం కళ్లకు కట్టినట్లు చిత్రించిన శాస్త్రి గార్కి నా ధన్యవాదములు. నిజంగా వారి (బుగతగారి) కుటుంబములో జరిగిన (అన్యాయ) సంఘటనలు నా మనస్సుకు చాల బాధ కల్గించాయంటే నమ్మండి. మరొకసారి 'వెండిగిన్నె' శాస్త్రిగార్కి నమస్కృతులు.

ఎస్. బి. దుర్గారావు (బొబ్బిలి)

* * *

26—1—73 తేదీ 'సంచిక' ఆంధ్రసచిత్ర వారపత్రికలో శ్రీ వేమకోటి సీతారామశాస్త్రిగారు రచించిన 'వెండిగిన్నె' అనేకథ — చాలా బాగుంది. అందుకు ఈ కాలపు, కుమార్తెలకు తగిన విజ్ఞానము వచ్చేటట్టు ఇంకా చక్కని కథలు వ్రాస్తారని, శ్రీవేమకోటి సీతారామశాస్త్రికి మా అభినందనములు సమర్పించుటకు ప్రార్థిస్తున్నాము.

కే. ఈశ్వర్ (శ్రీకాకుళం)

* *

“కులంకానివాడు” అనే కథను చదివేక యీ ఉత్తరం వ్రాయాలనిపించింది. సహజంగా నేటి సమాజంలో కులం, ఆస్తులు—అంతస్థులు, గౌరవ ప్రతిష్ఠలు, వంశమర్యాదలు . . అనే వాటితో ఎందరో ప్రేమికుల జీవితాలు బాధలో బలైపోతున్నాయి. అలాంటి నిరాశాపరులకు (యీ కథలో) నీరజ వ్రాసిన ఉత్తరం ఒక సవ్వాల్ లాంటిది. తన చెల్లెలు భవిష్యత్తు కోసం . తనే సర్వస్వం అనుకున్న ప్రియుడ్ని వదలి, ఒక సంస్కారంలేని వాడ్ని పెళ్ళాడి తన జీవితాన్నికాదు . . తన ప్రియుడి జీవితాన్ని కూడా బలిగొన్న (త్యాగమయి) వసుంధర పాత్ర చెప్పుకోతగ్గది.

ఆర్. త్రినాథరావు, బారాంగ్ (కటక్)

## వ్యాసాలు

12—1—73 మరియు పై వారపు పత్రికలలో “జీసస్ కాశ్మీరులో ఖననం చేయబడెనా?” అనే జె. యన్. సాధు వ్యాసమును ఆకుండి నారాయణమూర్తిగారు ఏ ఉద్దేశముతో ఆంధ్రీకరించిరో మీరు దానిని ఏలాగూ ప్రచురించితిరో తెల్పుదు గాని, మాకు మతవిభేదములు లేకున్న ఈ ఉత్తరమును కూడా ప్రచురిస్తారని ఆశిస్తాను.

జె. యన్. సాధు తన ఏతమైన పరిశోధనానుభవముచే ఈవ్యాసము వ్రాసి ప్రచురింపవూనుకొనుట హాస్యాస్పదము. పరిశోధన చేసినవారు తుది వరకు సత్యాసత్యములు తెల్సికొనవలసియుండెను. పరిశోధనకు, వూహను చేర్చి వ్యాసము వ్రాసి, క్రీస్తు కాశ్మీరులో ఖననం చేయబడినట్లుగా తెల్పుట గొప్ప పొరపాటు. క్రీస్తుప్రభువు సిలువయొదుట, సమాధి ఎదుటను బలిష్ఠమైన రోమారాజ్యపు సైనికులు కావలియుండిరి. అయితే వారి కన్నులలో దుమ్ముగొట్టి శిష్యులు క్రీస్తును కాశ్మీరుకు తెచ్చినట్లు వర్ణించుట, సాధు రోమారాజ్యపు శక్తిని, చరిత్రయు గ్రహించకయే పొరపడెనని తెలియుచున్నది.

క్రీస్తు మరణము, జననము, పునరుద్ధానము చారిత్రాత్మకమైన సంగతులు. ఈ సంఘటనలు అప్పటిరోమా అధికారియైన పిలాతు ద్వారా చెప్పబడి, లిఖించబడిన పత్రములు ఇప్పటికిని ఇస్తంబుల్, ఇశ్రాయేలు దేశముల గ్రంథాలయములలో భద్రపరచబడియున్నవి. కాశ్మీరులో నున్న సమాధి, క్రీస్తు బోధలను అనుకరించిన మరే ఇతర యూదు లేక మహమ్మదీయ మతగురువుదై యుండవచ్చును. కాని ఈ పోలిక వలన క్రీస్తును తన వ్యాసము ద్వారా కాశ్మీరులో ఖననం చేయుటకు చూచుట, చరిత్రను తారుమారు చేయుటయే అగును.

క్రీస్తుకు పూర్వమే, ఆయన జననము మరణము, పునరుత్థానముల విషయమై ప్రవక్తల ద్వారా ప్రవచింపబడెను. ఈయనయే తమ 'మెస్సయ్య' అని యూదులు గ్రహించలేదు. క్రీస్తు ఈ ప్రవచనముల నెరవేర్పుకొరకే వచ్చెను. క్రీస్తు తాను చనిపోక ముందే, తాను చనిపోయి తిరిగి మూడవనాడు లేచునని తెల్పెను. ఆయన సిలువకు అప్పగింపబడకముందు, ఆయనను పట్టుకొనుటకు రాగా, ఆయనతో యున్నవారిలో ఒకడు నరుకు మహాప్రభువా అనిచెప్పి, ప్రధాన యాజకుని చెవి తెగనరికెను. అయితే ప్రభువు వారిని వారించి, వానిచెవి ముట్టి బాగుపర్చెను. యేసు — “ఈ సమయమున నేను నా తండ్రిని వేడుకొనలేననియు వేడుకొనిన యెడల ఆయన పన్రెండు సేనావ్యూహము (6,000 యోధులు)ల కంటే ఎక్కువ దూతలను ఇప్పుడు పంపుననియు నీవనుకొనుచున్నావా? నేను వేడుకొనిన యెడల — ఈలాగ, జరుగవలెనను లేఖనము (ప్రవచనము) ఎలాగు నెరవేరునని” అతనితో చెప్పెను. (మత్తయి 26 50—54) ఆయన శిలువశ్రమలకు, మరణమునకు భయపడేవాడైన సిలువకొరకు తన్నుతాను అప్పగించుకొనే అవసరమే యుండకపోయెడిది.

క్రీస్తు ప్రభువు చనిపోకముందు తాను తిరిగి మూడవనాడు లేతునని చెప్పిన సంగతిని (లూకా 18: 31—34, మత్తయి 28 5—7) ఆయనను అప్పగించిన యూదులు జ్ఞాపకమునకు తెచ్చుకొని, పిలాతు ద్వార సెలవొంది క్రీస్తుదేహము యుంచిన సమాధికి ముద్రవేసి సైనికులను కావలియుంచిరి.


పద్మనాభం సమర్పించు 1000 నవ్వుల హాస్యచిత్రం
రేఖా & మురళీ ప్రొడక్షన్స్
ఆజన్మ బ్రహ్మచారి
నిర్మాత
బి. పురుషోత్తం
స్క్రీన్‌ప్లే - దర్శకత్వం
పద్మనాభం
సంగీతం ఎస్.పి. కోదండపాణి
లక్ష్మీ ఫిలింస్ రిలీజ్

ఆయన సిలువపై యున్నప్పుడు, చనిపోయేటప్పుడు, దేహము సమాధిలో యుంచినప్పుడు కావలిగా రోమా సైనికులు యుండగా, శిష్యులు ఆయనను ఎత్తుకొనిపోయి కాశ్మీరుకు తెచ్చుట ఎలాగు సంభవించును? ఆయన సిలువపై చనిపోయినప్పుడు, సమాధిలో నుండి మూడవనాడు లేచినప్పుడు సైనికులు ప్రత్యక్షముగా చూచిరి

క్రీస్తు కూడా ఇతరుల మాదిరి చనిపోయి, పునరుత్థానము పొందకున్న, ఆయన విషయమై ప్రవచింపబడిన ప్రవచనములు నిరర్థకమైనవియు, ఆయనను విశ్వసించుచున్న క్రైస్తవలోక విశ్వాసము కూడా వ్యర్థమే! (1 కొరింథి 15 1—19)

నిజక్రైస్తవుల (కూటికి, బట్టకొరకు పేరు మార్చుకొన్న క్రైస్తవులుకాదు) విశ్వాసము: ఆయన తమ పాపముల ప్రాయశ్చిత్త బలిగానాయెనని, దాని ద్వార తమ పాపములకు శిక్ష విధింపబడెనని, ఆయన మరణించుట ద్వారా, తామును ఈలోక పాపక్రియల కొరకు మరణించినామని, ఆయన పునరుత్థానము నొందుట ద్వారా ఆయన ఆత్మశక్తి ద్వార తిరిగి నూతన ఆత్మీయ జీవితము జీవించుటకు కృప నొందియున్నామని క్రైస్తవులు విశ్వసించి, ఈ పునరుత్థానశక్తి ద్వారానే నీతి జీవితము జీవించుటకు వీలగును ఈలాంటి క్రైస్తవుల నూతన జీవితమే, పునరుత్థాన శక్తి యొక్క ప్రత్యక్ష సాక్ష్యము.

క్రీస్తు విరోధిగా, తన యూదు మతమందు అభిమానము కల్గిన వాడగు పౌలు, క్రీస్తు దర్శనము ద్వారా పౌలుగా మార్చబడి ఆయన నామము కొరకు అంతమువరకు జీవించి సువార్తను లోకమంతా వెదజల్లెను. అలాంటి పౌలు — క్రీస్తు లేపబడి యుండనియెడల మేము చేయు (సువార్త) ప్రకటన వ్యర్థమే. . . క్రీస్తు లేపబడనియెడల మీ

## ఉత్తరాలు

(క్రైస్తవుల) విశ్వాసము వ్యర్థమే (1 కొరింథి 15: 14—19) అని తెల్పెను

క్రీస్తు ప్రభువు తాను పునరుత్థానము పొందిన తరువాత 40 రోజులవరకు తన శిష్యులకును, ఇతరులకును తన్ను తాను సజీవునిగా కనుపరచుకొనెను (అపో కార్యములు 1 3,1కొరింథి 15 3—11) క్రీస్తును నమ్మిన విశ్వాసులు, ఎన్ని హింసలకైన ఓర్చుకొనిరి కాని తాము నమ్మిన సత్యమును విడువలేదు నీరోచక్రవర్తి క్రింద క్రైస్తవుల హింసలు దీనికి ఒక నిదర్శనము.

క్రీస్తు పునరుత్థానము శక్తిద్వారానే నేడు ప్రపంచమందు, ఆయన నామము ద్వారా దయ్యములు వెళ్ళగొట్టబడుట, దీర్ఘరోగులు స్వస్థత పొందుట, చనిపోయినవారు సహా లేపబడుట మొ అద్భుతములు జరుగుచున్నవి క్రీస్తుప్రభువు తిరిగి ఈ లోకములో తన రాజ్యము స్థాపించుటకు రెండవ పర్యాయము వచ్చుచున్నాడు, అప్పుడు అందరి సంశయములు తీరిపోవును.

ఇదిగో ఆయన మేఘారూఢుడై వచ్చుచున్నాడు ప్రతినేత్రము ఆయనను చూచును ఆయనను పొడిచిన వారును చూచెదరు, భూజనులందరు ఆయనను చూచి రొమ్ముకొట్టుకొందురు, ఉవును ఆమెన్ ప్రకటన 1 7

కె థామస్ నరసింహారెడ్డి, (హైదరాబాదు)

* * *

మీ పత్రికలో మూడువారాలు క్రమముగా ప్రచురించిన 'జీసస్ క్రీస్తు కాశ్మీరులో' ఖననం

(6 వ పే చూడండి)


# ఆంధ్రసచిత్ర వారపత్రిక


వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 1972)

శుక్రవారం : 23-2-73
శ్రీపరీధావినామ సం|| మాఘమాస || బ|| షష్ఠి
సంపుటము : 66 సంచిక : 23
స్థాపితం 1908
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
ఆంధ్రపత్రిక కార్యాలయము
7 తంబుచెట్టి వీధి, మద్రాసు-1
విడి ప్రతి వెల 50 పైసలు


## విషయానుక్రమణిక

ముఖచిత్రం , సటి లక్ష్మి.


వేర్పాటు వాదులైన నాయకులతో చర్చలు
అవి మాకు భవిష్యత్తే లేకుండా చేస్తాయి
సమైక్యతా వాదులు
వేర్పాటు ఉద్యమం
ఆశావాది!
వాగ్దానాలని అమలు పరచడం కావాలి గాని మనుష్యుల్ని మార్చడంవల్ల నాకేమిటి ప్రయోజనం?
కేంద్రమంత్రి వర్గంలో మార్పులు
ప్రజలు
వీళ్ళ నింకో చోటుకి మార్చడం చాలా కష్టం
జగ్జీవన్‌రామ్
ఫ. ఆ. అహమ్మద్
స్వరణ్ సింగ్
చవాన్
ఇందిరాగాంధీ మంత్రివర్గంలో పాతుకుపోయిన మంత్రులు

# కొన్ని సందేహాలు

భారతదేశం రాష్ట్రపతి రాజకీయాలకీ, వాటికి సంబంధించిన వ్యాఖ్యలకీ అతీతుడనే మంచి సాంప్రదాయం ఉన్నది. ఆ పదవిని అలంకరిస్తున్న వ్యక్తి రాజకీయాలకి అతీతుడుగా, దేశ ప్రజల శ్రేయోభిలాషిగా మాత్రమే వ్యవహరిస్తున్నారని దేశ ప్రజలందరూ నమ్ముతున్నారు.

## ప్రకటనలు


భారతదేశం రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిగారు పత్రికలలో వాణిజ్య ప్రకటనల ద్వారా ఆంధ్రప్రాంతం ప్రజలకి హింసా విధానాలని వదులుకొనమని విజ్ఞప్తి చేస్తున్నారు. అంత ఉన్నతమయిన పదవిలో ఉన్న వారి విజ్ఞప్తి ప్రచారానికి వాణిజ్య ప్రకటనలు అవసరమని ప్రభుత్వం వారు నిర్ణయించటం విచారకరమయిన విషయం. రాష్ట్రపతి హితవచనాలకి భారతదేశంలోని ప్రచార సాధనాలన్నిటిలోనూ ఒక ప్రత్యేకమయిన గౌరవస్థానం ఉండక తప్పదు. ఈ సంగతిని అలాగ ఉంచి శ్రీ వి. వి. గిరి గారి విజ్ఞప్తి చదివిన వారిలో కొన్ని సందేహాలు ఉదయించక మానవు. వారు అలంకరిస్తున్న పదవికి ఇవ్వదగిన గౌరవాన్ని ఇస్తూ, పయిన చెప్పిన సత్సాంప్రదాయానికి ఏటువంటి భంగం రానివ్వరాదనే సంకల్పంతోనే ఈ సందేహాలని వెలిబుచ్చవలసి వస్తున్నది.

## ప్రజాస్వామ్యమా ?

భారతదేశంలో ఉన్నది ప్రజాస్వామిక వ్యవస్థ అని రాష్ట్రపతి తమ విజ్ఞప్తిలో పేర్కొన్నారు. భారతదేశం ప్రజాస్వామ్యం కనుకనే వారిని ఉద్దేశించి కాని, ఇతర నాయకులని ఉద్దేశించి కాని ఇటువంటి సందేహ ప్రకటన చెయ్యటానికి వీలు అవుతున్నది. మనది ప్రజాస్వామ్యం కనుకనే ఆంధ్రప్రాంతంలో ప్రజలు మొదట్లో ఎంతో ప్రశాంతంగా తమకి 'తమ' రాష్ట్రంలోనే తమ ప్రాథమిక హక్కులకి భంగం కలిగించే ముల్కి నిబంధనలని అమలుపరచవద్దని కోరారు. ప్రజాస్వామ్యం పట్ల పాలకవర్గాలలోనే తగిన గౌరవం ఉండిఉంటే ఇంత నెమ్మదిగా జరిగిన కోరికల ప్రదర్శన, క్రమంగా పెరుగుతూ వచ్చిన కల్లోల పరిస్థితికి దారితీసేది కాదు; సి. ఆర్. పి. వగయిరా దళాలద్వారా క్రూరమయిన దమననీతిని అవలంబించకపోతే ఇంత విధ్వంసం జరిగేది కాదు. కొంత ఆలస్యంగానే అయినా తమ ప్రజల ఆందోళనని గుర్తించిన ఏందరో శాసన సభ్యులూ, పార్లమెంటు సభ్యులూ, మంత్రులూ, మరికొందరు ఇతర ప్రజా ప్రతినిధులూ కేంద్రనాయకత్వం విధించిన 'క్రమశిక్షణ'కి ఎదురుతిరిగారంటే ఇక్కడ ప్రజాస్వామిక వ్యవస్థ పూర్తిగా కుంటుపడలేదు కాబట్టే. మన రాష్ట్రపతి ప్రజాస్వామ్యాన్ని గురించి చేస్తున్న ఈ విజ్ఞప్తి ప్రత్యేకాంధ్రోద్యమంలో పాలుగొంటున్నవారికి మాత్రమే వర్తిస్తుందా అన్నది ఉదయించే సందేహాలలో ఒకటి.

## ఎవరి వత్తిడి ?

'ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకి సంబంధించి తలయెత్తిన అన్ని సమస్యలను, అన్ని కోణాలనుంచి జాగ్రత్తగా పరిశీలించవలసిన అవసరం ఉంది,' అని శ్రీ గిరిగారు అన్నారు. ఈ అవసరాన్ని కేంద్రనాయకత్వం గుర్తించి ఉంటే నేటి పరిస్థితి ఏర్పడి ఉండేదే కాదు. 'బెదిరింపులు, వత్తిడులు, బలప్రయోగం ద్వారా ఒక నిర్ణయానికి వచ్చే ప్రసక్తే లేదు' అని కూడా వారు అన్నారు. మొదటనుంచి కేంద్ర, రాష్ట్రనాయకత్వం



చేసిన బెదిరింపులు, పార్టీ క్రమశిక్షణ పేర తీసుకువచ్చిన వత్తిడులు, పోలీసుద్వారా చేసిన బలప్రయోగం ప్రసక్తి శ్రీ గిరిగారి విజ్ఞప్తిలో ఎందుకు లేదు, అన్నది మరొక సందేహం.

## పరిష్కారేచ్ఛ అంటే ?

కార్మిక నాయకుడిగా తమకి గల అనుభవాన్నిబట్టి 'చర్చలకి సంబంధించినంత వరకు తుదిమాట అంటూ యేదీ లేదని రాష్ట్రపతి 'దృఢంగా' చెప్తున్నారు ఒకప్పుడు వారే కార్మిక నాయకులుగా తమ మంత్రి పదవికి రాజీనామా ఇచ్చిన సంగతిని ఇప్పుడు గుర్తుచెయ్యటంలో గౌరవ, మర్యాదలకి లోటు రాదనిపిస్తుంది. 'పారిశ్రామిక సంబంధాల'లో కార్మికులు కొన్ని కనీసపు కోర్కెలు వ్యక్తపరిచిన తరువాత నిర్వాహకులు వాటిని మన్నించటానికి పూర్తిగా నిరాకరించినప్పుడే సమ్మెలవంటివి మొదలవుతాయి ఈ సమ్మెల సందర్భంలో శాంతి, భద్రతలపేర దమననీతిని అనుసరిస్తే అశాంతి చెలరేగుతుంది. 'విశ్వాసంతో కూడిన పరిష్కారేచ్ఛ ఉంటే పరిష్కార మార్గం సాధించగలమనే నా నమ్మకం' అని వారు అన్నారు. భారతదేశంలో అన్ని ప్రాంతాలవారికీ ఉండే ప్రాథమిక హక్కులనే తమకీ ఇవ్వమని కోరినవారికి 'పరిష్కారేచ్ఛ' లేదనవచ్చునా, అన్న సందేహం 'విజ్ఞప్తి'లో ఈ భాగం చదివిన అనంతరం ఉదయించక మానదు.

## సానుభూతి ఎక్కడ ?

ప్రాణహాని, ప్రభుత్వం ఆస్తికి నష్టం' పరిపాలన స్తంభన — వీటిని కావాలని ఎవరూ కోరుకోరు, వాటిని ఎవరూ సమర్థించలేరు కూడా. అవి జరగకుండా చూసే బాధ్యత పాలకులకి ఉన్నది. దమననీతిద్వారా మాత్రమే ఈ బాధ్యతని నిర్వహించటం వీలుకానిపని. రాష్ట్రపతి విజ్ఞప్తి అంతా చదివినవారికి పోలీసు కాల్పులలో ప్రాణాలు కోల్పోయినవారిపట్ల సానుభూతి ప్రకటన అసలే ఎందుకు లేదా అన్న సందేహం కూడా కలుగుతుంది.

—రా ●

# శాంతికి లేఖ

ప్రియమైన శాంతీ!

అశాంతితో, ఆవేదనతో, అలమటిస్తున్న మనస్సుతో నీకీ లేఖ వ్రాస్తున్నందుకు విచారిస్తున్నా. అవాంఛనీయమైన సంఘటనలతో, అపోహలు, అవినీతి, ఆవేశాలకు లోనైన ప్రజలతో మన భారతావని ఎంత దురపిల్లుచున్నదో యూహించుట కష్టము.

ప్రకృతి సిద్ధమైన అవాంతరాలు నలుదిశలా విజృంభిస్తూనే ఉన్నవి. విపరీతమైన ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్యలలో సతమతమవుతూనే ఉంది ప్రజానీకం. రాజకీయ నాయకుల చదరంగపుటాటలో సామాన్యులు హతాశులగుచునే ఉన్నారు.

ధరల నరికట్టుడాలు, పంచవర్ష ప్రణాళికలు, నిరుద్యోగ నిర్మూలనం, గరీబీ హటావ్ నినాదాలు, లాండ్ సీలింగ్ వంటి భూసంస్కరణలు అమలులోకి వస్తున్నాయనే శంఖారావములు పూరిస్తూనే యున్నారు పెద్దలు. ఇట్టి సమయంలో, స్వరాష్ట్రంలో వచ్చిపడింది ముల్కీ సమస్య. ఒక్కటిగా సమైక్యభావంతో సంబంధ బాంధవ్యాలలో, ఆచార వ్యవహారములలో, ఇచ్చిపుచ్చుకోవటంలో, వ్యాపార రీతులలో, చదువు సంధ్యలలో, మాటా మర్యాదలలో కలసి మెలసి మసలుచున్నారనే తరుణంలో ముల్కీ అనే విషనాగు కాటు వేసింది. రెండుగా విడివడ్డాయి. చీలిపోయినవి అతుక్కోవడం కష్టసాధ్యం. రెండు తునకలు అతుక్కుంటాయని అనుకోవడం అసమంజసం.

శాఖోపశాఖలుగా ఎన్ని గంట్లున్నా విస్తరిస్తున్న వృక్షరాజం ముల్కీ అనే కరవాలముతో వేటు వేయబడింది. విభిన్న మనస్సు తత్వాలతో, భేదాభిప్రాయాలతో మనస్పర్ధలతో ఒక కుటుంబంలోని మనుష్యులు గాని, ఓ సంస్థలోని మెంబర్లుగాని సఖ్యంగా మెలగుతారనుట కల్ల. వేర్పాటుకై సిద్ధపడ్డారేగాని సద్భావంతో కలసి ఉంటారనేది వట్టి భ్రాంతి పరస్పర ద్వేషాలతో ఒకే త్రాటిపై నడుస్తారనేది అవివేకం.

విభిన్నమైన వృక్షరాజం యొక్క భాగాల్ని పైకి లేవనెత్తి పెంచుట పెద్దల కర్తవ్యం

ఆస్తిపాస్తుల నష్టాలతో, వ్యర్థ ప్రసంగాలతో, శుష్క వచనాలతో కాలయాపన చేయడం గర్హనీయము. మరింత అవమానాలకి, అపనిందలకు కారణభూతమౌతోంది ఈ జాప్యం.

ఆహుతి అవుచున్నదాన్ని శాంతింపజేసి, ఉన్నదాన్ని వేరువేరుగా పునరావృత్తి చేసికొని, పునరుద్ధరించుకోవడం ఎంతేని శ్రేయస్కరం. ఆలస్యం అమృతం విషం కాకూడదు. ఇప్పటికైనా పదవులలో నున్నవారు మేల్కొని పరిష్కరించి, శాంతిని నెలకొల్పడానికి కృషి చెయ్యాలి. దేశ శాంతికి విశ్వశాంతికి పాటుపడాలి.

మిత్రులుగా విడిపోతున్న వారికి చేయూత నిచ్చి ఆదరించాలి, ఆశీర్వదించాలి.

అని కోరుతూ
సదా ప్రశాంతతను వాంఛించే
రాష్ట్రేతర సోదరి.
—ఎస్. ఎల్. దేవి.

# హైదరాబాద్ నోట్ బుక్

## తిరుమల రామచంద్ర

### శ్రీ శంకరగిరి యాత్ర

శ్రీ శంకరగిరి ఆంధ్ర రాజకీయ యాత్ర జంటనగరాలలో నూతనోత్సాహ సన్నాహాలు కలిగించింది. దీనికితోడు రాష్ట్రపతి అభ్యర్థన, పరిపాలన, దౌర్జన్య పద్ధతుల పట్ల జనానికి కొంత వైరస్యం కలిగించాయనే అనవచ్చు. రాజకీయాల దృష్టితోనే గాక ప్రజా శ్రేయస్సు దృష్టితోను చూడవలసిన ఇంతటి మహత్తర విషయాలలో పట్టువిడుపులు అవసరంకాని, పట్టుదలలు, పిడివాదాలు పనికిరావని, ఉభయ పక్షాలు ముందుకు నడిచి ఒకచోటికి చేరుకొనడానికి శ్రీ గిరి అనధికార దౌత్యం సహకరించిందనే భావన ప్రబలింది. శ్రీ శంకరగిరి తను సొంత హోదాతో వచ్చానని, ఆంధ్ర పౌరుడుగా వచ్చానని పదే పదే అంటున్నా, జంటనగరాల పౌరులు, ఇతరులు మాత్రం ఆవిధంగా అనుకోడంలేదు. ఆయన రాయబారాల ఫలితాలు సుదూర ఫలితాలను ఇచ్చేవిగానే అందరూ ఆశిస్తున్నారు. సాంస్కృతిక రంగాలవారు, ఇంతవరకు సమైక్యమే జపిస్తున్నా, చలన చిత్ర నట ప్రముఖులు శ్రీయుతులు ఎన్. టి. రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, ఎస్. వి. రంగారావు, కవిపుంగవులు శ్రీయుతులు దేవులపల్లి కృష్ణశాస్త్రి, శ్రీశ్రీ, మున్నగువారూ ఎలుగెత్తి విడిపోవడమే మంచిదనడంతో ఉద్యమ తీవ్రత అందరికీ అర్థమవుతున్నది. 'అయితే, సినిమా రచయితలూ విడిపోతారా?' అని ప్రశ్నించారు ఒకరు. కాని, సమైక్యవాదులు బలమైన వినతి పత్రాయుధాలను, విచ్ఛిన్నవాదుల వాదాలను విచ్ఛిన్నం చేయడానికి తరచు ఢిల్లీ పయనం కావడంతో మరొక వదంతి బయలుదేరింది! ఉభయ ప్రాంతాలకూ ఇష్టమైన ఒక తెలంగాణా ప్రముఖుని ముఖ్యమంత్రి చేసి, హైదరాబాద్ జిల్లాలో ఉభయులకూ సమాన ప్రతిపత్తి ఇచ్చి, చినిగిపోయిన సమైక్య కవచానికి టంకం వేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనేవే ఈ వదంతులు. 'సమైక్యం కోసం ఢిల్లీకి పరుగులెత్తడం ఎందుకు?' అన్నారు ఒకరు. 'ఆంధ్ర సంస్కృతాలను చదువడానికి హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి వెళ్లడం ఎందుకో, అందుకే!' అన్నారు నా మిత్రులయిన విద్వాంసులొకరు.

### రిపబ్లిక్ దినోత్సవం

ఈసారి రిపబ్లిక్ దినోత్సవం విశిష్టంగా జరిగింది జంటనగరాలలో. కింగ్‌కోఠీ దారి చౌక్‌లోను, ఇతరత్రా చాల చౌకులలోను తెలంగాణా పతాక రెపరెపలాడింది. ప్రత్యేక తెలంగాణా తప్ప మరొకటి తమను సంతృప్తి పరచదని ప్రతిజ్ఞలూ జరిగాయి. ఒక ప్రాంతంలో నిరసన, మరొక ప్రాంతంలో తత్తుల్యమైన ప్రత్యేక పతాకా విష్కరణ—ఇంత బలమైన భావం సామాన్యపు అందడుకు ఏర్పాట్లతో ఎలా తీరుతుందో చూడాలి.

### పత్రికలపై శ్రీ పి. వి. విసుర్లు

పత్రికల వారి దురదృష్టం అదేమో కాని, శ్రీ పి. వి. నరసింహారావు అనుగ్రహం ఎప్పుడూ సంపాదించుకోలేక పోతున్నారు. అవసరం వచ్చినప్పుడంతా ఆయన పత్రికలపై విసుర్లు విసిరే అవకాశం జారవిడువరు. ఆ మధ్య భద్రాచలంలో 'పత్రికలవారు ఉన్నవి ఉన్నట్లే వ్రాస్తే చాలు!' అన్నారు. మొన్న జనవరి 28వ తేదీన భారతీయ విద్యాభవన్ హైదరాబాద్ కేంద్రం వారి జర్నలిజం కళాశాలలో జరిగిన ఖాసా సుబ్బారావు 75వ జన్మదినోత్సవంలో ప్రసంగిస్తూ, 'పత్రికలు సత్యా



ఐక్యరాజ్యసమితి ఉన్నత కార్యదర్శి డాక్టర్ వాల్డ్‌హీమ్, ఆయన సతీమణి ఫిబ్రవరి 4న ఆగ్రాలోని తాజ్ మహల్‌ని సందర్శించినప్పుడు తీసిన చిత్రం.

వికి కట్టుబడడం లేదన్నట్టు ధ్వనించారు. 'విశృంఖలంగా ఆలోచించే ఉడ్డా ముగ్గురు రాజకీయ నాయకులు, పత్రికా రచయితలు చేసే కృత్యాలకు ప్రజల భాగ్యం బలి కాకూడదు' అన్నారు. పత్రికల వల్ల పుస్తకాల వల్ల ప్రపంచం మారిపోయేట్టయితే, ఎన్నో రాజ్యాంగాలు, మంత్రాంగాలు మారేవి. అన్న భార్య తల్లి అని రామాయణం చెత్తిన నోరుపెట్టుకొని అరిచినా, ఉత్తర భారతంలో అన్న అనంతరం అన్న భార్యను తమ్ముడు పెళ్ళాడే సంప్రదాయం నేటికీ పోలేదు. పత్రికలు ప్రజాభిప్రాయం

తెలిపేవేగాని, అవే ఉద్యమాలు ఆరంభిస్తాయా? ఇప్పటి ఉద్యమం ఒకరిద్దరి తిక్కలతో వ్యాపించిందంటే సత్యదూరం కాదా? కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ యండమూరి వెంకటరమణ తమ కళాశాల కార్యకలాపాలను నివేదిస్తూ ప్రసంగించారు.

### నవ్యనాట్య కళాసమితి పోటీలు

నవ్యనాట్య కళాసమితి వై. ఎం. సి. ఏ లో నిర్వహించిన అఖిలభారత సంగీత నృత్య స్పర్ధలు జనవరి 28వ తేదీతో పూర్తయాయి. బహుమాన ప్రదానం రవీంద్ర భారతిలో జరిగింది ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోపాల్‌రావ్ ఎక్‌బోటే ప్రసంగిస్తూ ఇలాటి పోటీలు ఆయా కళల ప్రమాణం పెంచడం మాత్రమే కాక భావ సాంస్కృతిక సమైక్యానికి తోడు పడుతున్నాయన్నారు. విద్యాశాఖ కార్యదర్శి శ్రీ రామమూర్తి సతీమణి శ్రీమతి లక్ష్మి రామమూర్తి బహుమతి ప్రదానం చేశారు. భరతనాట్యం (సీనియర్స్)—కుమారి ఎన్. విజయలక్ష్మి మొదటి బహుమతి, కూచిపూడిలో కుమారి పి. జయశ్రీ మొదటి బహుమతి సంపాదించారు. జూనియర్స్—కుమారి ఆనందశంకర్—కూచిపూడి భరతనాట్యంలో మొదటి బహుమతి. కర్ణాటక సంగీతం సీనియర్ రెండవ బహుమతి—కుమారి వి. సీతారత్నకుమారి, జూనియర్స్ కర్ణాటక సంగీతం—మొదటి బహుమతి—కుమారి ఎం. విజయలక్ష్మి.

### సంస్కృత అకాడెమీ

ప్రాచీన సంస్కృత లిఖిత గ్రంధాలను సేకరించి; భద్రపరచి, పరిశీలించి, అపూర్వమైన వాటిని ప్రచురించడం, సంస్కృత వ్యాప్తికి కృషి చేయడం, అనే ఉన్నత లక్ష్యాలతో 1954 లో స్వతంత్ర సంస్థగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణలో నెలకొన్నట్టిది సంస్కృత అకాడెమీ కులపతి శ్రీ కె. ఎం. మున్షీ దీనికి ప్రారంభోత్సవం చేశారు. మొదటి డైరెక్టర్, కార్యదర్శి డాక్టర్ ఆర్యేంద్రశర్మ, ప్రస్తుతం కార్యదర్శి, డైరెక్టర్ డాక్టర్ బొమ్మకంటి రామలింగేశ్వరశాస్త్రి. ఈ సంస్థ ఇంతవరకు యుగద్ధసారం, క్షేమేంద్రుని లఘుకృతులు, వాణినీయ వ్యాఖ్యా కారికా, ధర్మసూరి సాహిత్య రత్నాకరం వంటి 20 కి పైగా అపూర్వ గ్రంథాలను ప్రచురించింది. దీనికి మూడు లక్షల

## హైదరాబాద్ ...

రూపాయల వ్యయంతో క్రొత్త భవనం ఇటీవలే సిద్ధమయింది. శ్రీయుతులు వి. సుందరశర్మ, దత్తాత్రేయ గోవింద సాథ్యే, అనంతాచారిదేవల్ వంటి పండిత పరిశోధకులు ఉన్న ఈ సంస్థ అపూర్వ కృషి చేయగలదనడంలో నాకు చాల నమ్మకం ఉంది.

### డాక్టర్ బొమ్మకంటి రామలింగశాస్త్రి

సంస్కృత అకాడెమీ ఉస్మానియా విశ్వవిద్యాలయం సంస్కృతశాఖ ఉన్నప్పుడు, దాని ఆచార్య డాక్టర్ బొమ్మకంటి రామలింగశాస్త్రి ప్రథమ గణ్యులు తాము బాగు పడిన ప్రాంతం నుంచి, మరొకరు గొప్పవారయ్యారంటే ఒక విధమయిన ఆత్మీయత కలుగుతుంది. అలాటిదే నాకూ డాక్టర్ బి. ఆర్. శాస్త్రిపై ఉంది. నేను లాహోరులో చాలాకాలం ఉన్నాను. డాక్టర్ శాస్త్రి లాహోర్ విశ్వవిద్యాలయం 'శాస్త్రి'

### తెలంగాణా సోదరా!

తెలంగాణా సోదరా!
జై తెలంగాణా అనరా!
జై తెలంగాణా —జిందాబాద్
జై తెలంగాణా —జిందాబాద్
అని నినాదమ్ములను చేస్తు
నీవు ముందుకు సాగరా!
తెలంగాణా సోదరా! జై తెలంగాణా అనరా!
తెలంగాణా పోరాటంలో
అసువులు బాసిన మృతవీరులకు
శాంతిని చేకూర్చుటకై
నువు ముందుకు నడవరా! పోరాటం
సాగించరా!
తెలంగాణా సోదరా! జై తెలంగాణా అనరా!
మన నాయకులే వినాయకులైతే
ప్రజల వాంఛ లెలా నెరవేరతాయిరా!
మన కష్టాలు ఎలా తీరతాయిరా!
అందుకే—
అందుకే నువు ముందుకు సాగరా!
అన్యాయమును రూపు మాపరా!
తెలంగాణా సోదరా! జై తెలంగాణా అనరా!
శాంతి, నిరాహారదీక్ష మానరా!
భీభత్సమైన సమ్మె మొదలు పెట్టరా!
స్వార్థపరుల ఆట నువు కట్టరా!
నిస్వార్థ పరులకు కృతజ్ఞత చెప్పరా!
తెలంగాణా సోదరా! జై తెలంగాణా అనరా!
జై తెలంగాణా!

—అక్కినపెల్లి గంగాధర్.

పట్టభద్రులు. శాస్త్రి పరీక్షకు నిరుక్తం పూర్తిగా పాఠ్య గ్రంథం గనుక తక్కిన సంస్కృత పరీక్షలకన్నా విశిష్టతఉంది శ్రీ శాస్త్రి ఢిల్లీ విశ్వవిద్యాలయంలో సంస్కృతం ఎం ఎ. లో ప్రథములుగాను, ఉస్మానియాలో ఇండాలజీ ఎం. ఎ లో ప్రథములుగాను వచ్చారు. ఉస్మానియాలో మొట్టమొదటి సంస్కృత పి. హెచ్ డి. విషయం—దండి, అతని రచనలు ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఉస్మానియాకు వచ్చారు. ఇంతవరకు సంస్కృతంలో 35 (ముప్పై అయిదు) నాటకాలు రచించారు విక్రాంత భారతం అనే దానికి ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం 1966లో బహుమతి ఇచ్చింది. పది పన్నెండు భాషలు — గ్రీక్, లాటిన్, జర్మన్, ఫ్రెంచ్‌లతో సహా— వచ్చిన వారు. సంస్కృతంలో అనర్గళంగా, సరళ శైలిలో ప్రసంగిస్తారు. రచన కూడ వాల్మీకి వరవడిలో సరళతరం. 22 సంవత్సరాలుగా అధ్యయనాధ్యాపనలు నిర్వహిస్తున్నారు ఇటీవలే ధర్మసూరి సాహిత్య రత్నాకరం పరిష్కరించి ప్రచురించారు, అకాడెమీ పక్షాన. వారి నాటకాలలో కొన్ని సత్యాగ్రహోదయః, దేవయాని, రామాయణ నిర్వాణః అన్నవి. పెక్కు విశ్వవిద్యాలయాలలో సభ్యత్వం వివిధ రీతులుగా గలవారు. వారిది అనురూప దాంపత్యం వారి సతీమణి శ్రీమతి బాలా త్రిపురసుందరి గారూ సంస్కృత విదుషీమణి; సంగీత విదుషి. రేడియోలో లలిత, శాస్త్రీయ సంగీత కచ్చేరీలు చేస్తారు. ఒకరి జోలి ఏమీ లేక, తమ పనే తామై డాక్టర్ శాస్త్రి అధ్యయనాధ్యాపనాలకు పేరుగన్న తమ వంశం సంప్రదాయాలు కాపాడుతూ, ఇంకా 45 ఏళ్ళవారే గనుక—కనీసం మరి 45 ఏళ్ళయినా, సంస్కృత వాఙ్మయానికీ, తద్వారా దేశానికీ ఎంతో చేయగలరనే విశ్వాసం, ఆయనతో పరిచయం ఉన్న ఎవ్వరికైనా కలుగుతుంది.

### ఉపశ్రుతి

'ఏమిటి చూస్తున్నారు దీక్షగా?' అని అడిగాను ఒక పత్రికా పాఠకుణ్ణి 'మూర్తి రాజు, శంకరగిరిగార్లు కలిసి తీసుకొన్న ఫోటో చూస్తున్నాను' అన్నారు ఆయన. 'ఎలా వుంది దృశ్యం?' అని అడిగాను. మూర్తిరాజుగారు ఆంధ్రుల వాంఛగాను, శంకరగిరిగారు వాంఛాసిద్ధిగను అనిపిస్తున్నారు' అన్నారు.

# ప్రశ్నోత్తరం

...కె. రామలక్ష్మి...

**రాధిక, శక్కర్‌నగర్**

స్త్రీలు నగలు చీరలు తప్ప మరేదానికీ ప్రాధాన్యత ఇవ్వరని మగవారి అభిప్రాయం, మీ సమాధానం ?

పుస్తకానికో చీరో నగో కొనిచ్చి— అదిగో నగ చేయించాను. ఇదిగో చీర కొన్నానని వాటికి ప్రాధాన్యం ఇచ్చేది మగవారే.

**ఎమ్, డి. జె, విజయవాడ**

ఏదేనా దొరికితే వాటా కావాలనేవాడు ఏదైనా పోతే ఎందుకు వాటా పడరు ?

అదొక్క దొంగ వ్యాపారంలోనే జరుగుతుందట.

**ఎం, ఎం, ఆర్, పోరుమామిళ్ళ**

అనుకున్నది సాధించలేక పోయినప్పుడు జీవించి లాభం ఏమిటి ?

జీవించి వుంటే ఇంకో ఛాన్సైనా వుంటుంది. చస్తే అదీ వుండదు కదా.

**ఆర్. ఆర్. ఆర్. పెనుమంత్ర**

పెరుగుతున్న నాగరికత అసభ్యంగా తయారవుతోంది మీ ఆడవాళ్ళలో మరీను. ఏమంటారు ?

కళ్ళు మూసుకుని కృష్ణా రామా అనుకుంటూ కూర్చోండి. నాగరికత— అదే మారిపోతుంది.

**ఆర్. వి. ఎల్. పెనుమంత్ర**

ఆడపిల్ల ఏ చిన్న పొరపాటు చేసినా వూరంతా తెలిసిపోతుంది. మరి మగవాడు ఏం చేసినా పట్టించుకోరెందుకు ?

ఆడవారంటే లోకువ చేత. ఆడది చేస్తేనే తప్పు అన్న మూఢత్వంలో పడి.

**పి. వి. ఎస్, తెమ్మనూరు**

**(మహబూబునగరు)**

నా చేతిలో అధికారం వుందని, సమాజంలో నాకే పలుకుబడి వుందని విర్రవీగే ఈ మొగ ఆడవారి పవర్సు ఎప్పుడు తగ్గుతాయి ?

భయపడకు సోదరా, ఇంక తగ్గవు. . . . హనుమాన్ చాలీసా కంఠస్థం చెయ్యి— భయం తగ్గుతుంది.

**సంధ్య, జగిత్యాల**

స్త్రీల సమస్యపై సమాధానం ఇస్తూ —ఛాందసుల దృష్టి దోషం అన్నారు. కాని ఈ విధంగా ఆడవారిని ఎల్లవేళలా నెత్తికెక్కించుకోవడంలో — నేను మీతో ఏకీభవించను. ఆడవారు ఆ మాస్తే ఛాందసుల దృష్టి లోపాన్ని సవరించేలాగా డ్రస్ చేసుకోవడం బాగుంటుందని నా అభిప్రాయం.

'వాళ్ళ సరదా— అలా వేసుకున్నారని' ఎందుకూరుకోరు? ఛాందసుల దారి మార్చడం అంత సులభం గాదు— కొన్నాళ్ళు వాళ్ళు చెప్పిందల్లా చేస్తే— వీధిలోకి ఆడవాళ్ళు రాకూడదు. దగ్గర నుంచి ఆడవాళ్ళు చదువుకో కూడదు దాకా రూల్సు అమల్లోకి తెస్తారు!

**కె. ఎస్. ఎమ్; ఎస్. వి. ఎస్,**

**కైకలూరు**

నేటి సమాజంలో విద్యలేని పురుషుని విలువ ఎంత ?

మినిమమ్ విద్య ఉండాలి. తరువాత ఏదైనా వృత్తి చేపట్టడానికి శిక్షణ పొందాలి. అదీ విద్య, అంతేగాని ఎన్ని డిగ్రీలు పేరు చివర వేసుకుని ఏం ప్రయోజనం?

**సి. వి. డి. ఎస్, హైద్రాబాదు**

'తన భార్య తన సొంతం' అనేలా మనిషి మారడానికి......

ఇదేదో వింతగా వుంది. తన భార్య తన స్వంతం అని ఏ భర్త అనుకోడూ?! అయితే— ఆ స్వంతం— అమ్మేయడానికీ కాల్చుకు తినడానికీ కాదు.

**వి. ఆర్. ఎస్, చేబ్రోలు**

అసలీ వెధవ ప్రేమంటే నాకు అసహ్యం.

అయితే మీరు మనుష్యులు కారన్నమాటే!!

**కె. ఆర్, ఎల్, గుంటకల్**

మీ రేడియో ప్రసంగం మీ అన్ని వ్యాసాల్లాగే చాలా చక్కగా హుషారుగా వుంది. కాని ఏం కారణమో తెలియదు— ప్రసంగం లోతులోవున్న చురుకుతనం స్పీచ్‌లో కనిపించలేదు...

కారణం చెప్తాను నవ్వకండేం. నేను మైకు దగ్గిర కూర్చున్నాను— ఫాను ఆపేశారు. కరెంటు కట్టుచేత ఎయిర్ కండిషనింగు లేదు. గాలి పైకి వెళ్ళే దారి లోపలికి వచ్చేదారి లేదు. చాలా వుత్సాహంగా చదవడం ప్రారంభించిన నన్ను ఆ క్షణంలో వేడిగా తరమడం మొదలు పెట్టింది! అంతే! ఎక్కడ చదువుతున్నానన్నదానికంటే ఆ ఊపిరి సలుపెడుతోందన్న ధ్యాస ఎక్కువైంది! ఏం చేయం. మా మద్రాసు రేడియోలో స్టూడియోలో తెలుగువాళ్ళకి అంతే!

**కె. జె. ఎమ్, కంటకపాలెం**

ఆడవాళ్ళ కాళ్ళ వేళ్ళకు ధరించే మెట్టెలు— అలంకారానికా శాస్త్రమా ?

తాపీ ధర్మారావుగారి పెళ్ళి— దాని పుట్టుపూర్వోత్తరాలు చదువు సోదరీ— ఇలాంటి చిల్లర అనుమానాలన్నీ తొలగిపోతాయి. మంగళసూత్రం, గాజులు, మట్టెలు, ఇవన్నీ అనాదిగా, ఆటవిక జాతులు పెళ్ళయిన ఆడదని తెలియడానికి గుర్తులుగా వుంచేవారట.

**కె. ఎమ్, కావలి**

మగవాళ్ళను అసమర్థులకిందా మతిమరుపులకిందా చిత్రించే కార్టూనిస్టులపై మీ అభిప్రాయం ?

ఆ కార్టూనిస్టులలో ఆడవారు లేనందుకు కొంచెం ధైర్యంగా వుంది నాకు! లేకుంటే ఆవి మా ఆడవారు మగజాతిమీద విరుచుకుపడ్డానికి, చిహ్నాలుగా తలపోసి తలపోసి— కుమిలిపోయేవారు!

**కె, వి. ఎస్, జగదల్‌పూరు**

ఆడవాళ్ళని తడిగుడ్డతో గొంతుక కోయాలంటారు ఆ సామెత ఎందుకు వచ్చిందో వివరించెదరా ?

తడిగుడ్డతో గొంతుకోయడం— అన్నది నమ్మించి మోసం చేయడానికి వాడుతారు. అంతేగాని ఆడాళ్ళని తడిగుడ్డతో గొంతుకోయాలని కాదు! అది మీ మనస్సులోని కోరికేమో?!

**జె. పి. ఎస్, విజయవాడ**

ఎవరికీర్తి ఎవరిని బాధింపదు?

చచ్చిన వాళ్ళది!

**కె. కె. ఆర్, విశాఖపట్నం.**

నలభై, నలభయిఅయిదు సంవత్సరాలు దాటితేగాని స్వార్థం తగ్గి దేశంకోసం పాటు పడలేరు —అంటాను,

మీ పిచ్చి అంటాను. నలభయికీ, ఏభయికీ మధ్య ప్రతి మగవాడూ విరాగియేనా అవుతాడు, భోగియేనా అవుతాడు!

## డిటెక్టివ్ సీరియల్

# ఖబడ్దార్-ఖూనీకోర్



VENKATARAO

డా॥ కొమ్మిపాటి గంగాధరరావు

### జరిగిన కథ

రామం, రంగనాథం ఇద్దరూ జంటకవుల్లా ఒక డిటెక్టివ్‌నవల రాయాలనుకున్నారు. రాయటానికి ఒక స్థలం కావాలి గనక 'హాలిడే ఇన్' హోటల్‌లో ఒక గది అద్దెకి తీసుకున్నారు. అక్కడ నవలరాయడం ఆరంభించారు. పాత్రలపేర్లన్నీ హోటల్లో పనిచేసేవారి పేర్లే పెట్టేశారు. వారు రాస్తున్నట్టుగా— వకుళాదేవి హత్య నిజంగా జరిగిపోయింది. ఎస్సైస్ భోలానాథ్ పరిశోధనకి ఉపక్రమించాడు. రాస్తున్నది యథాతథంగా జరగటంతో ఇద్దరూ భయపడిపోయారు. వకుళాదేవి బ్రతికే వుందని, హత్య మరింకెవరిదో అని తెలిసింది. జంటకవుల సాయంతో పరిశోధన పాకాన పడింది.

## 7

సులేమాన్ పెద్దగా ఏడవటం మొదలెట్టాడు.

'చంపకండి సాబ్. చంపకండి. దణ్ణం పెడతాను. నిజం అంతా చెప్తాను.'

'చెప్పు' అని మళ్ళా కొట్టబోయాడు భోలానాథ్.

'50 రూపాయలు యిస్తానంటే బుద్ధి తక్కువై గడ్డితిని ఆవేషం వేశాను. అంతే. అంతకంటే నేనేపాపం ఎరగను.'

'ఎవరు? ఎవరు నిన్ను వేషం వెయ్యమన్నది?'

'చెప్తాను సాబ్. నిజం చెప్తాను. నన్నీ వేషం వెయ్యమన్నది వకుళాదేవి; ఆ కథ కాగితాలుకూడా తెమ్మన్నది.'

భోలానాథ్ మరొక నిమిషం వృథా చెయ్యలేదు.

'ఎరెస్ట్. ఎరెస్ట్.' అంటూ వకుళాదేవి గదివైపు పరుగెత్తాడు.

వకుళాదేవి గదికి వెళ్ళి భోలానాథ్ గది అంతా వెతికాడు. అలమారాలు— తెరిచి చూశాడు. బాత్‌రూమ్‌లు వెతికాడు. ఎక్కడా వకుళ కనిపించలేదు. దీక్షిత్ వడిగితే 'ఊళ్ళోకెళ్ళి గంటయింది. తిరిగి ఎప్పుడువస్తుందో తెలియదు' అన్నాడు.

నిరాశగా భోలానాథ్ రంగనాథం గదిలోకి వచ్చేశాడు.

'వకుళాదేవి హోటల్‌లో ఎక్కడా లేదు. గంటక్రితమే ఎక్కడికో దూసుకుపోయింది. నేను తలచుకుంటే ఈ కారణంగనే ఆమెను అరెస్టు చెయ్యవచ్చు. మా పోలీసుశాఖకున్న అధికారాలేవీ ఆమెకు తెలిసినట్లులేదు. ఏం లాభం. అంతా వృథాఅయిపోయింది. ఈ కేసు సులేమాన్‌గాడు చెప్పేశాడని తెలిసి, యిక యీ హోటల్‌కే రాదామె. ఆమెను వెంటనే పట్టుకునే గీత లేదు. తొందరగా ప్రమోషన్ గీతాలేదు' అంటూ నసుగుతున్నాడు—భోలానాథ్.

'ఇంటక్రిందే వకుళాదేవి వెళ్ళిపోయిందా!' 'అవు'నన్నాడు భోలానాథ్.

'కనక మనమామెను అనుమానిస్తున్నట్లు ఆమెకిప్పటికీ తెలిసే అవకాశంలేదు. అందుకనీ—ఈ సులేమాన్‌నీ ఫజల్‌సాయిబ్బుగారినీ తీసుకెళ్ళి రిమాండ్‌లో వుంచండి' అన్నాడు రంగనాథం.

'నేనెందుకూ' అంటూ ఫజల్‌సాహెబ్ లబలబలాడబోయాడు.

'వాడికితోడు' అన్నాడు రంగనాథం— తాపీగా. తర్వాత —

'మనం వకుళాదేవిని అనుమానిస్తున్నట్లు నరమానవుడికి తెలియగూడదు. అందరికీ అనుమానం లేనట్లే చెప్పండి. అందరికీ సులేమాన్, ఫజల్‌సాయిబ్బు— సారీ — సాయెబ్బుగారూ హంతకులని చెప్పండి. ఈ పని మీరు చెయ్యగలిగితే— వకుళాదేవి తిరిగి వస్తుంది' అంటుంటే రంగనాథం మొహం ఎంతో గంభీరంగా కనిపించింది.

'ఆకలేస్తే భోజనాల వేళకి ఎట్లాగో తిరిగి వస్తుంది.' అంటూ రామం చప్పరించేశాడు.

'వకుళాదేవి ఆకలేసి రాదు. మరో హత్య చేయటానికే వస్తుంది.' అని రంగనాథం నొక్కి వక్కాణించాడు.

'మరో హత్యా!' అన్నారందరూ ఒక్కసారిగా.

'అవును మరొక హత్య. బాబాయి ఆస్తికి వారసుడు మా రామం. మా రామాన్ని హత్యచేయటానికి వచ్చి ప్రయత్నిస్తుంది. అది ఏ నిమిషానైనా కావచ్చు— ఈరాత్రిలోగా—'

చాలాసేపు ఎవ్వరినోటా మాటరా లేదు— చివరకు భోలానాథ్ 'ఇప్పుడేం చేద్దాం?' అన్నాడు.

'ఓరి! మీకింకా ఉపాయం తట్టలేదా?' అంటూ రంగనాథం పకపకా నవ్వాడు. తర్వాత నవ్వాపుకుని.

'సరే. నేనే చెప్తా'నంటూ కాస్త ఊపిరి తీసుకున్నాడు.

'పెద్దపులిని పట్టుకోవటానికేంచేస్తారో మీరెప్పుడూ వినలేదా. ఒకమేకను పెద్దపులి తిరిగేచోట కట్టేస్తారు. దానికోసం పెద్దపులి వస్తుంది. వేటగాళ్లు చెట్లమీద దాక్కునివుండి, పెద్దపులిని చంపేస్తారు. ఇప్పుడు మన పెద్దపులి ఆ వకుళాదేవి... మనమేక— మా రామం. వీణ్ణి ఒక్కచోట కట్టిపడేస్తే, వకుళాదేవి వెతుక్కుంటూ వస్తుంది. అప్పుడు మనం తేలిగ్గా పట్టుకోవచ్చు.'

ఈ పన్నాగం ఎవ్వరికీ పూర్తిగా నచ్చలేదు రామానికి బొత్తిగా నచ్చలేదు. మెడకోతాడు కట్టించుకొని ఒక రాట చుట్టూ తిరుగుతూ, వకుళాదేవికోసం వేచివుండడం ఏ మానవమాత్రుడికి యిష్టంగా వుండదు. అందువల్ల ఈ ప్రతిపాదనకు కొన్ని సవరణలు తప్పలేదు. మెడకు తాడు లేకుండా రామం ఒక గదిలో ఒంటరిగా వుంటే చాలు. పక్కనున్న అన్నిగదుల్లోనూ వకుళాదేవి గదికిక్కూడా గట్టి పోలీసు 'నిఘా' ఏర్పాటుచెయ్యాలి.

'రామం ఒంటరిగావుంటే నాకేం తోచద'ని మళ్లీ పేచీపెట్టాడు.

రంగనాథం తనుకూడా తోడుగావుంటానంటే 'సరే'నన్నాడు.

సరేనన్నాడేగాని మరి కాసేపటికి మరో సందేహం వచ్చింది.

'మీరందరూ జాగ్రత్తగా కాపలా కాస్తుంటారు; సరే. ఆ వకుళాదేవి వస్తుంది; రానియ్యండి. బాకో ఏదో తీస్తుంది; తియ్యనియ్యండి. పొడవబోతుంది — వెంటనే మీరందరూవస్తారు. మీ అందరూ వచ్చినా వకుళాదేవి ఆగకపోతే—! వెనక్కి తియ్యకుండా ఆ బాకు ముందుకేపోనిస్తే...! వకుళాదేవి యిదివరకే ఓహత్యచేసింది. మరో హత్యచేసినా చెయ్యచ్చు. ఎన్నిసార్లు హత్య



వేసినా ఉరిశిక్ష వెయ్యగలిగింది ఒక్కసారే. రెండవసారి పడదు.'

రామానికివచ్చిన ఈ సందేహానికెవ్వరూ ఏ సమాధానం చెప్పలేకపోయారు.

అందరూ కలిసి ఎంతో ధైర్యం చెప్పిన మీదట 'ఇక మరీ పిరికితనంగా వుంటుం ద'ని రామం ఎట్లాగో చివరకు ఒప్పుకున్నాడు.

యస్. ఐ. భోలానాథ్ తగిన కట్టుదిట్టాలుచెయ్యటం వెంటనే మొదలుపెట్టాడు. ఫజల్‌సాహెబ్ సులేమాన్‌ల ఇద్దరినీ తీసుకెళ్ళి రిమాండ్‌లో వుంచారు. హోటల్‌లో అంతా వాళ్ళే హత్యచేశారని పుకారు లేచింది.

మఫ్టీలో పోలీసులు రూములో వచ్చి చేరారు. ఎంతవచ్చినా వకుళాదేవి మాత్రం ఎంతసేపటికీ రాలేదు.

* * *

అప్పటికే చీకటిపడింది. రాటకు కట్టేసిన మేకలాగ రామం గదంతా తిరుగుతున్నాడు. చీమ చిటుక్కుమంటే—హంతకుడని అదిరి పడుతున్నాడు. ప్రతి పది—పదిహేను నిమిషాలకూ ఒకబోయ్‌వచ్చి కాఫీ సిగరెట్లు సప్లై చేస్తున్నాడు. ప్రతిసారీ వకుళ యింకా హోటల్‌కురాలేదనే రిపోర్టు చేస్తున్నాడు. వకుళ రాలేదన్నవార్త విన్నప్పుడల్లా రంగనాథానికి నిరుత్సాహం ముంచుకు వస్తోంది. రామానికి ప్రాణం కొంత కుదుటపడుతున్నది.

ఏనిమిదిన్నరగంటలకు బోయ్‌వచ్చినప్పుడు 'వకుళాదేవి యిప్పుడే టాక్సీలో వచ్చింది సాబ్. టాక్సీని అట్టే పెట్టేసింది. భోజనం చేస్తున్నది' అన్నాడు.

ఆ వాక్యాలు వినగానే—అంతవరకూ ఆకలిగావున్న రామానికి ఆకలెయ్యటం మానేసింది. భోజనానికి కూర్చున్నా సహించి ఏడవలేదు. చావబోయేవాడు — తాగబోయే జావలాగే — వున్నాయి పంచభక్ష్య పరమాన్నాలు.

మరో అరగంట గడిచిందో—గంట గడిచిందో బోయ్‌వచ్చి 'వకుళాదేవి దీక్షిత్ గారూ తలుపు బిగించి గాఢ నిద్రపోతున్నారు. జాగ్రత్త' అని చెప్పాడు.

'ఇహ జాగ్రత్త కేముంది. ఆ పోలీసులేం చేస్తున్నారు?' అన్నాడు రామం ఠింగనా;

'అందర్నీ నిద్రపొమ్మని చెప్పాలిప్పుడే.'

'వాళ్ళు నిద్రపోతే ఎలాగూ' అంటూ రామం బావురుమన్నాడు.

# ఖబర్దార్-ఖూనీకోర్

'వాళ్ళందరూ మేలుకునేవుంటే హంతకురాలెట్లా బయటకువస్తుందీ' అంటూ రంగనాథం తర్కించాడు. ఈ తర్కం రామానికేం నచ్చలేదు.

నచ్చినా నచ్చకపోయినా నిద్రపోయేవాళ్ళు ఎట్లాగో నిద్రపోతూనే వున్నారు.

కాలక్షేపానికి మిత్రులిద్దరూ రకరకాల ఆటలాడారు. చివరకు యిద్దరూ నిద్ర నటిస్తే నన్నా హంతకురాలికి నమ్మకం కుదిరి—వస్తుందేమోనని గంటసేపు 'ఒంటి కంటి' నిద్ర నటించారు. అయినా హంతకురాలు నిద్రపోతోందన్న వార్తే — ప్రతిసారీ వస్తున్నది.

సరిగ్గా పన్నెండుగంటలకు అకస్మాత్తుగా వకుళాదేవి గదిలో ఏవో పెద్ద పెద్ద కేకలు వినిపించాయి. ఏవరిస్థానంలో వారు ఉలిక్కిపడిలేచి కూర్చున్నారు. దీక్షిత్ ఏవో పెద్ద పెద్ద కేకలువేస్తున్నాడు.

వకుళాదేవి అమాంతంగా తలుపు తెరుచుకుని బయటకు పరుగెత్తుకువచ్చింది. సరాసరి రామం గదికే పరుగెత్తింది. 'అన్నయ్యా అన్నయ్యా' అంటూ తలుపు తెరుచుకుని లోపలికి వెళ్ళింది: 'అన్నయ్యా' అంటోం దెవర్నా అని మిత్రులిద్దరూ తెల్లబోయి చూశారు.

'నన్ను రక్షించు అన్నయ్యా. ఆయన— ఆ దీక్షిత్—నన్ను చంపేస్తానంటున్నాడు. చీరి ఏండేస్తానని కర్ర పుచ్చుకుని వెంట బడ్డాడు...'

వకుళ చాలా ఖంగారుపడ్తోంది. పూర్తిగా వణికిపోతోంది. గుండెదడ ఏదట వున్న యిద్దరికీ వినిపిస్తోంది.

'హంతకురాలు అనుకున్న మనిషివచ్చి, కత్తి చూపించటమో, నెత్తిబద్దలు కొట్టటమో చెయ్యక— 'శరణు శరణం'టుంటే యిద్దరికీ ఏం పాలుపోలేదు.

ఏం పాలుపోక రామం తలపట్టుకుని ఆలోచిస్తుంటే—రంగనాథం— 'మీరు 'అన్నయ్యా' అంటున్నదెవరిని? నన్నుగాదు గదా?' అని అడిగాడు.

'ఈయన్నే, ఈయన మా అన్నయ్యేగా! మా బాబాయి ఈయన్నేగా పెంచుతోంది.'

రంగనాథానికి కాస్త సందేహం తొలగిపోయింది.

'ఇవాళ నేనీగదిలోనే పడుకుంటాను. చాటూ—? అరే...రెండు మంచాలేవున్నాయే! పోనీ - ఈ పూటకి మీరు బయటికెళ్ళి ఏక్కడన్నా పడుకోండి ప్లీజ్'.

వకుళ రంగనాథాన్ని తెగ బతిమాలటం మొదలుపెట్టింది,

ఆడపిల్ల అంత బతిమాలుతుంటే రంగనాథం ఏప్పుడూ అంతసేపు వెనక్కి తియ్యలేదు.

తర్వాత యిక బొత్తిగా బాగుండదని 'సరే'నన్నాడు. అతను సరేనన్నాడో లేదో— రామం భయంతో గజగజ వణుకుతున్నాడు. రాటకు గట్టిన మేకపిల్ల నెవ్వరూ వేరే ఎక్కడా చూడక్కరలేదు. రామాన్ని మాస్తే ఆ సరదా తీరిపోతుంది'

రంగనాథం ఇద్దరికీ 'గుడ్‌నైట్' చెప్పి దిండూ సిగరెట్లు తీసుకుని, బయటకు వెళ్ళబోతూ, వెనక్కి చూశాడు.

అప్పటికే వకుళాదేవి పక్కమీద వాలి రెండు సార్లు కింతలు పెట్టింది. కొన్ని నిమిషాలు పక్కకి తొలగించి. వకుళాదేవి బొడ్లో ఎర్రని పిడి కత్తి లాంటిదేదో రంగనాథానికి కనబడింది. రంగనాథం అట్లాగే చూపు నిలిపి నుంచున్నాడు—

కొసేపు.

# ఇందిరా!!

1. ధర్మమూర్తివి, న్యాయవర్తివి,
ఆంధ్రులాలి యభీష్టదాయివి —
ఆంధ్రభవ సద్వాంఛితమ్ము మన్నించవలెనా! ఇందిరా!

2. 'ముల్కి చట్టము' విధులు మునిలో
ములుకులటు కడు కలతపెట్టగ,
వేరు రాష్ట్రము గోరు ఆంధ్రుల
కోర్కె తీర్పవె? ఇందిరా!

3. ఐక్యరాష్ట్రము నందు బ్రతుకుచు
ఆ తెలంగాణుల హితార్థము,
ఆత్మగౌరవ మాంధ్రులాహుతి
చేసికొందురె? ఇందిరా!

4. రాష్ట్ర విభజన జరుగు వరకును
రాత్రి బవలనకుండ, ఆంధ్రులు,
ప్రాణములను పణంబుగా నిడి
పోరు సల్పరె? ఇందిరా!

5. త్యాగశీలివి, ధైర్యశాలివి —
ఆలసింపక, మేలెరింగియు,
ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రము
అందజేయవె? ఇందిరా!!

జయ్ — ఆంధ్రా!!!

— భాగవతుల జగన్నాథం.


అందమైన అతివకు
అపూర్వమైన క్రొత్త రకపు సబ్బు
LUX
LUX SUPREME
లక్స్ సుప్రీమ్
బ్యూటీ క్రీమ్ కూడ కలిగినది
లక్స్ సుప్రీమ్ మీ ముఖ చర్మము పట్టువలె
మృదువుగా, అందముగా ఉండుటకు అపూర్వమైన
క్రొత్త సబ్బు. దానిలో మాత్రమే బ్యూటీ క్రీమ్ కూడ ఉంది.
పుష్కలముగా వచ్చే దాని నురుగులో బ్యూటీ
క్రీమ్ ఉన్న అనుభవము మీకు నిజంగా కలుగుతుంది.
లక్స్ సుప్రీమ్‌యొక్క నురుగు మీ
ముఖమునకు మెరుగులు పెడుతూంటే, దాని
క్రొత్త సువాసనతో మీరు పెలుగొందుతారు.
లక్స్ సుప్రీమ్‌తో మీ అందమునకు రాణింపు చేకూర్చుకోండి.
బ్యూటీ క్రీమ్‌గల ఏకైక సబ్బు యిదే.
బెంగుళూరు, హైదరాబాదు, సికిందరాబాదులలో లభిస్తోంది.
హిందూస్తాన్ లివర్ లిమిటెడ్ వారి ఒక నాణ్యమైన తయారీ.

# ఖబర్దార్ - ఖూనీకోర్

'ఏం చూస్తున్నావ్రా పీడా'. అని రామం కూడా నిశితంగా చూశాడు. రంగనాథం చూస్తున్న సిల్కుతాడు తనుకూడా చూసి దిగ్గున ఎగిరిపడి కూర్చున్నాడు. రంగనాథం పూర్తిగా నిరుత్సాహపడ్డాడు.

'లాభంలేదురా. ఇవ్వాళ నీకు నిద్ర పట్టదు' అనేశాడు.

'నిద్రపట్టకపోతే నాదగ్గర ఫస్ట్‌క్లాస్ మాత్రలున్నాయి. ఒక్కటి వేసుకోండి. దివ్యంగా నిద్రపడుతుందం'టూ వకుళాదేవి భ్రాతృవాత్సల్యం వలకపోసింది మాత్రలు తీస్తూ.

రంగనాథానికింతకంటె మంచి ఉపాయం కనిపించలేదు. రామాన్ని ఆ మాత్రవేసుకోమని తనూ బ్రతిమలాడు.

చివరకు ఆపద్బాంధవుడిలాగ రూంబోయ్ 'టీ' తీసుకువస్తే రంగనాథం చాటుగా నిద్రమాత్ర అందులోపడేసి — రామానికిచ్చేశాడు.

మరో అరగంటలో రామం గుర్రుపెట్టి నిద్రపోయిన తర్వాత—'ఇక మీరు బయట కెళ్ళిపడుకోండి' అంటూ వకుళాదేవి 'సస' మొదలుపెట్టింది. అతన్ని బయటకు పంపించి తలుపులు వేసేసింది ..... రంగనాథం బయటకు వెళ్ళి.దర్వాజా దగ్గరే వరండాలో పక్కవేసి నిద్ర నటిస్తున్నాడు.

అంతా నిశ్శబ్దం. చాలాసేపు నిశ్శబ్దం.

మరోగంటకు దీక్షిత్ చప్పుడు కాకుండా గది తలుపు తీసుకు బయటికివచ్చాడు. తలుపు మీదమూడుసార్లు 'టిక్—టిక్ — టిక్'మని కొట్టాడు. నిశ్శబ్దంగా నడిచి వెళ్ళిపోయాడు బయటకు.

మళ్ళా అంతా నిశ్శబ్దం.

అప్పుడప్పుడూ రంగనాథం తాళం చెవి కంతలోంచి చూస్తూనేవున్నాడు. 'ఈ హంతకురాలు లేవలేదేమా!' అనీ, 'బొత్తిగా తొందరలేదేమా' అనీ, విసుక్కుంటున్నాడు, గూడా.

మరోగంట తర్వాత......

హంతకురాలు లేచింది. భయంకరంగా కనిపిస్తున్న ఎర్రని సిల్కుతాడు బాడీలోంచి తీసింది. రామం కంఠానికి నిర్భయంగా ఉచ్చు తగిలించింది. రెండవ కొనపట్టి లాగబోతుంటే—భోలానాథ్ 'ఈల' వినిపించింది. గది తలుపు గడియలు ఫెళ్ళున విరిగిపోయాయి.

'ఖబర్దార్—ఖూనీకోర్' అంటూ సి. ఐ. భోలానాథ్ రంగనాథంతో ప్రవేశించాడు.

* * *

మర్నాటి ఉదయానిగ్గాని రామానికి తెలివిరాలేదు. వకుళాదేవి హత్యచేసినట్టు తెలిగ్గానే వప్పుకుంది.

'జంగ్‌బహద్దూర్ వెంగళరాయుడుగారు నాకు పెంపుడు తండ్రి. నా ప్రవర్తన నచ్చక ఆయన నాకేం ఆస్తి యివ్వనని బెదిరిస్తున్నారు.

ఆయన ఈ వూరు వస్తారని నాకు ముందే తెలుసు. వస్తే మోహనాంగిగారి భర్త— భీమశంకరంగారిని కలుసుకుంటారనీ, మోహనాంగిగారు ఈ వూరు వస్తే ఈ హోటల్లోనే దిగుతారని కూడా తెలుసుకున్నాను. అందరికంటే ముందే యిక్కడికి దీక్షిత్‌తో వచ్చాను. వెంగళరాయుడుగారితో వచ్చిన అమ్మాయి సంగతి నాకు తెలుసు. బాబాయి ఆమెను ఇక్కడికే తీసుకువచ్చి భీమశంకరంగారి అన్న కొడుకుతో పెళ్ళి చేసి ఆస్తి యివ్వాలని ప్రయత్నిస్తున్నారు. అందుకే నా వారసురాలైన ఆ అమ్మాయిని హత్య చేయాలని నిశ్చయించుకున్నాను. బాబాయి విందుకు వెళ్ళిన తర్వాత, నేనామె గదికి వెళ్ళి మాట్లాడాను. కట్టుకథలు కల్పించి, 'రాత్రికి నువ్విక్కడ వుంటే నిన్ను మోహనాంగి హత్య చేయిస్తుం'దని బెదిరించాను. ఆ అమ్మాయి భయపడి పారిపోతానంటే మీకారు వుందనీ, తీసుకుపొమ్మని చెప్పాను. తాళం చెవులా కారుకు అక్కరలేదు. గేరుపెట్టి తిప్పమని సలహా యిచ్చాను. నేనప్పుడు కట్టుకున్న చీరా జాకెట్ లామెకిచ్చి నేను వేరే కట్టుకున్నాను. ముందే వెళ్ళి, కారు వెనక సీటులో నేను నక్కి వున్నాను. దోవలో హత్యచేశాను. తిరిగి వస్తూ నా వజ్రాలహారం విసిరేశాను-అది రామం రంగనాథంగార్ల గదిలో పడింది.........'

నేరారోపణ జరిగిపోయింది. విచారణ జరుగుతోంది. ఫజల్‌సాహెబ్‌గారినీ, సులేమాన్‌ని ఆ మరునాడే రిమాండ్‌లోంచి వదిలేశారు.

అందరికీ వున్న సందేహాలన్నీ విడిపోయాయిగాని ఫజల్‌సాహెబ్ గారికున్న సందేహం ఒకటి తీరలేదు.

'ఈ హత్య జరగకముందే ఈ విషయాలన్నీ మీకెట్లా తెలుసును?' అని మొహవ

అడిగేశాడాయన:

'బ్రుర అండీ సాయిబ్బుగారూ! బ్రుర'— అంటూ రంగనాథం విజయగర్వంతో కుర్చీలో కూలబడ్డాడు. వెంటనే నెత్తిమీద మొట్టుకుని 'సారీ సాయిబ్బుకాదు. సాహె— హె—హెబ్బు. అంతేగాదండీ' అన్నాడు.

అందరూ పకపకా నవ్వుకున్నారు.

ఫజుల్ సాహెబ్‌గారి కెవరి బ్రుర మీదా అంత నమ్మకం లేదు వీళ్ళ దగ్గరేదో ఇంద్రజాలమో! నాలికమీద బీజాక్షరాలో వున్నాయని ఆయన అనుమానం.

సందేహ నివృత్తి కోసం ఆయనా మాట కూడా అడిగేశాడు

బీజాక్షరాలు అనేటప్పటికి రంగనాథానికి నెలరోజుల క్రితం జరిగిన సంగతి రకాలున జ్ఞాపకం వచ్చింది. ఓ రోజు ఉదయాన ఒక బుడబుక్కలవాడు వచ్చాడు. 'అర్ధ రూపాయి యిస్తే నాలిక మీద బీజాక్షరాలు రాస్తా' నన్నాడు. రంగనాథం అర్ధ రూపాయిచ్చాడు. వాడేదో అక్షరాలు వ్రాశాడు. నాలుగురోజులు నాలిక మంట పుట్టింది. తర్వాత తగ్గిపోయింది.

రంగనాథం ఆ సంగతే మర్చిపోయాడు. ఇప్పుడది జ్ఞాపకం వచ్చి 'ఇదంతా దాని ప్రభావమేమోరా' అన్నాడు రామంతో.

'మరీ నెలరోజుల్నించీ దీని ప్రభావం చూపించటం లేదేం' అని రామం సందేహించాడు.

'ప్రభావం అది చూపిస్తున్నా — మనం గమనించలేదేమో!' అని రంగనాథం అనుమానించాడు.

మొత్తానికిద్దరూ బీజాక్షరాలు వ్రాయించుకున్నందుకు చాలాసేపు పశ్చాత్తాప పడ్డారు.


పశ్చాత్తాపాలెప్పుడూ చేతులు కాలిన తర్వాతే వస్తాయి

'పొరబాటయింది. పెద్ద పొరబాటు. ఊరికే రాసినా సరే — ఎప్పుడూ ఎవరూ ఇలా బీజాక్షరాలు వ్రాయించుకోగూడదు.' అన్నాడు రామం — ప్రపంచానికేదో సందేశమిస్తున్నట్లు.

'అవునవును. ముఖ్యంగా డిటెక్టివ్ నవలా రచయితలు—బీజాక్షరాలు వ్రాయించుకోనే గూడదు, కూడదు గాక కూడదు'— తెగేసి చెప్పేడు రంగనాథం

(అయిపోయింది) ●

# మిత్రుడు ఎలా ఉండాలి?



బులుసు వెంకటరమణయ్య—ధర్మపథం

మనం మిత్రులని అనుకునేవాళ్ళు అందరూ మిత్రులుకారు. కొందరు అవతలివాళ్ళ అమాయకత్వం ఆధారం చేసుకుని, తమ కార్యాలు నెరవేర్చుకోవడం కోసమై మిత్రత్వాన్ని నటించి, అవసరం తీరినవెంటనే కనబడకుండా వెళ్ళిపోతారు. కొందరు డబ్బు ఉన్నంతకాలం అభిమానం నటిస్తూ వుండి, ఆ తర్వాత చల్లచల్లగా జారుకుంటారు ఇట్టివారు మిత్రులని నమ్మకూడదు.

నిజమైన బంధువులు ఎలాంటివారో ఇది వరలో తెలుసుకున్నాం. నిజమైన బంధువుకీ, నిజమైన మిత్రుడికీ ఎక్కువ తేడా ఉండదు. నిజమైన బంధువులో మైత్రి కూడా కలిసి ఉంటుంది. ఆ విధంగానే నిజమైన మిత్రుడిలో బంధుత్వం మేళవించి ఉంటుంది.

యథార్థమిత్రునిలో విన్నో ఉత్తమ గుణాలు ఉంటాయి అన్నిగుణాలూ అందరిలోనూ ఉండక పోవచ్చును. కాని, ముఖ్యమైన లక్షణాలు ఆరు ప్రసిద్ధంగా ఉన్నవి ఆ లక్షణా లేవో ఈ శ్లోకం తెలియజేస్తూ ఉన్నది.

'దదాతి ప్రతిగృహ్ణాతి
గుహ్య మాఖ్యాతి పృచ్ఛతి,
భుంక్తే భోజయతేశ్చైవం
షడ్విధం మిత్రలక్షణమ్.'

యథార్థమైన మిత్రుడు అవసరమైన వస్తువునుగాని, ధనాన్నిగాని ఎట్టి సంకోచమూ లేకుండా యిస్తాడు. ఆ విధంగానే తనకు కావలసినప్పుడు మిత్రునివద్దనుండి మొగమాటమనేది లేకుండా వస్తువునుగాని, సొత్తునుగాని తీసుకుంటాడు.

అట్టి మిత్రుడు ఇతరులకు చెప్పకూడని రహస్యవిషయాలను తనమిత్రునికి నిస్సంకోచంగా తెలియజేస్తాడు ఆవిధంగానే మిత్రుని రహస్యాలను అడిగి తెలుసుకొంటాడు. ఎందుకంటే— తన రహస్యాలు తెలిపితే వాటితో తన చిక్కులేమయినా ఉంటే వాటిని నివారించడానికి తగిన సలహా ఇవ్వవచ్చు. అట్లే మిత్రుని కష్టసుఖాల లోతుపాతులను తెలుసుకుని వాటి పరిష్కారమార్గం ఆలోచించి మనస్సుకు శాంతిని కలిగిస్తాడు. ఇది మిత్రునికి తప్ప మరొకనికి సాధ్యం కాదు.

నిజమైన మిత్రుడు భేదభుద్ధి లేకుండా వుంటాడు కాబట్టి, తనకు కావలసినప్పుడు అడిగి పెట్టించుకుని తింటాడు. ఆ విధంగానే బలవంతం చేసి అయినా మిత్రుడు తనయింట భుజించేటట్లు చేస్తాడు. ఎంతో అభిమానం ఉంటేనే గాని యిలా జరగదని అందరికీ తెలుసును.

మిత్రుడనేవాడిలో ఈ గుణాలు తప్పకుండా ఉంటాయి. ఇవి లేనప్పుడు — అట్టి మిత్రుడు సరియైన మిత్రుడు కాడనీ, అవసరాన్నిబట్టి మైత్రిని నటించేవాడు మాత్రమే అని గ్రహించవలసి యున్నది. ●

# వారఫలం

## 23-2-1973 శుక్రవారం మొదలు 1-3-1973 గురువారం వరకు

**మేషం** కొన్ని వ్యవహారాల్లో అనవసరమైన శ్రమ కలుగుతుంది మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు బాగుంటాయి ప్రయాణాలు ఫలిస్తాయి. మిత్రులకు సహాయం చేస్తారు

స్త్రీలకు — కుటుంబ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి సంతోషకరమైన వార్తలను వింటారు

**వృషభం** . వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. నూతన వ్యవహారాలు లాభిస్తాయి రావలసిన డబ్బు సమయానికి అందుతుంది వారం ఆఖరులో వ్యతిరేక పరిస్థితి యేర్పడుతుంది సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం రాగలదు

స్త్రీలకు — ఆరోగ్యం బాగుండదు వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

**మిధునం** : ఇతరుల నిమిత్తం మీరు శ్రమపొందవలసి వస్తుంది రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. వారం ఆఖరులో ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. నూతన వ్యవహారాలు లాభించగలవు.

స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి దైవకార్యాలు నెరవేరతాయి.

**కర్కాటకం** . వృత్తివ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. వారం ఆఖరులో మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు

స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. పోటి వారితో మాటపట్టింపులు రావచ్చును.

**సింహం** : సామాన్యమైన పనులకు కూడా మీరు యెంతో కృషి చేయవలసి వస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది వారం ఆఖరులో వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యా వైజ్ఞానికరంగాల్లో మీకృషి రాణిస్తుంది.

స్త్రీలకు — బంధుమిత్రులను కల్సుకొంటారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

**కన్య** వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి సజ్జనసాంగత్యం లభిస్తుంది రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి వారం ఆఖరులో ఆదాయం కంటే అడాపుడ అధికంగా ఉంటుంది మీ మంచితనమే కొన్ని వ్యవహారాల్లో మీకు యిబ్బంది కలిగిస్తుంది.

స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది అనుకూల వార్తలను వింటారు

**తుల** అన్ని వ్యవహారాల్లోను మీ శ్రమకు తగిన ఫలితం లభించగలదు ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి

స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి బంధుమిత్రులను కల్సుకొంటారు

**వృశ్చికం** వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగుంటాయి ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది నూతన వ్యవహారాలు లాభిస్తాయి సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. సాహిత్యకళారంగాల్లో ఖ్యాతి లభించగలదు.

స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది

**ధనుస్సు** . మీ కార్యక్రమాల్లో చికాకులు యేర్పడతాయి. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖరులో వృత్తివ్యాపారాలు బాగుంటాయి. పోటివారిలో గౌరవం లభిస్తుంది. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి

స్త్రీలకు — కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది పుణ్యకార్యాలు చేస్తారు.

**మకరం** . వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. మిత్రుల సహాయం లభించగలదు. వారం ఆఖరులో ప్రయాణమీద ప్రయోజనం మరొకరిది కాగలదు మీ తాలూకు వస్తువులు పోవచ్చును. అధిక వ్యయం జరుగుతుంది.

స్త్రీలకు — ఆరోగ్యం బాగుండదు. నూతన విషయాలను తెల్సుకొంటారు.

**కుంభం** : మీ కంటే పెద్దవారు కూడా కొన్ని వ్యవహారాల్లో మీ సహకారాన్ని కోరవలసి వస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది

స్త్రీలకు — దైవకార్యాలు నెరవేరతాయి. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

**మీనం** : వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి రావలసిన డబ్బు సమయానికి అందుతుంది మిత్రులకు సహాయం చేస్తారు అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. అన్ని వ్యవహారాల్లోను గౌరవం లభిస్తుంది

స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

—మహేష్




# రైతు సోదరులారా!

# అధిక పంట!

# అధిక లాభం!

## అత్యధికమైన పోషక పదార్థాలు తగు పాళ్లతో, ఆదా చేకూర్చేలా

## సరిక్రొత్త గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14

అన్ని పైరులకు అనువైనది. ఎరువు నిమిత్తం చేసే ప్రతి రూపాయి ఖర్చుకు అధికంగా పోషక పదార్థాలను అందించేది. చిన్న చిన్న గుళ్లగా వుండి పొలంలో చల్లటానికి బహు వీలుగా వుండేది. రవాణా, నిల్వల విషయంలో ఆదా చేకూర్చేది.

లాభసాటి గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14

భాస్వరామ్లం ఎక్కువగా అవసరమైన, వేరుశెనగ వంటి పైరులు, మిర్చి, పొగాకు బంగాళదుంప, కొన్ని దేశవాళీ వరి రకములు, ప్రత్తి మరియు చమురు గింజల పైరులకు సాటిలేని మేటి ఎరువు ఈ క్రొత్త గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14!

చేనుకు
చేవ,
రైతుకు
రొఖ్ఖం —
గ్రోమోర్

ఇతర వివరములకు
మీకు దగ్గరలోనున్న కోరమాండల్/
ప్యారీ ప్రతినిధులను సంప్రదించండి.

coromandel gromor
కోరమాండల్ ఫెర్టిలైజర్స్
లిమిటెడ్
126, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్-3

AIYARS-CF. 369 TL




తిరుపతి నుంచి ఎనిమిదిమంది ప్రయాణీకులతో బయల్దేరిన టూరిస్ట్ బస్‌లో డాక్టర్ చంద్రం, అతని అయిదేళ్ళ కొడుకు గోపీ కూడా వున్నారు. మధ్యాహ్నం మూడు అయింది. ఆకాశం మబ్బుపట్టి — ఎండ మసగ్గా [illegible] [illegible] లేనుగాని చల్లగా వుంది.

డాక్టర్ చంద్రం టూరు బస్సులో [illegible] [illegible] పరిస్థితుల్లో జరిగింది. మూడురోజుల క్రితం మద్రాసు నుంచి ట్రంక్‌కాల్ వచ్చింది — ఓ ఫిల్మ్ ప్రొడ్యూసర్ దగ్గర్నుంచి [illegible] [illegible] [illegible] గోపీ ఫోటో స్టూడియోలో డాక్టర్ చంద్రం బంధువులింట్లో [illegible] చూశాట్ట. వెంటనే ఆయన తీస్తున్న పిక్చర్‌లో మెయిన్‌రోల్‌కి వాణ్ణి బుక్ చేద్దామన్న సంకల్పం కలిగింది. సినిమాలో కూడా [illegible] ప్రాముఖ్యం వున్న పాత్ర, కథంతా వాడి చుట్టూ తిరుగుతుందని ప్రొడ్యూసర్ ఫోన్‌లో ఎంతో ఉత్సాహంగా చెప్పాడంట.

గోపీ ఫోటో తనకి బాగా నచ్చిందని, అసలు బుక్ చేసేసినట్లే అనీ, రెండు మూడురోజుల్లో బ్యాలెన్స్ [illegible] వుందనీ, అందులో కూడా నటించాలి కాబట్టి వెంటనే బయల్దేరి రమ్మని మరీ మరీ కోరుతూ చెప్పాడు. కాని వెళ్ళట మెలా? అయిదారు రోజుల్నుంచీ పెద్ద గాలివాన. ఇటీవలి కాలంలో కనీవినీ ఎరుగని గాలివాన. రైలు మార్గాలన్నీ ధ్వంసమైపోయాయి రోడ్లన్నీ దెబ్బతిన్నాయి — భారీ ఎత్తున. [illegible] మార్గం ఒకటో రెండో రైళ్ళు [illegible] మద్రాసుకి — [illegible] [illegible]. ప్రయాణాలన్నీ బందయిపోయాయి ఆ విషయమే చెప్పాడు డాక్టర్ చంద్రం. హైదరాబాదు [illegible] దాకానే వున్నట్లు తనకి తెలిసిందని, అక్కడి దాకా కారులో వచ్చి, అక్కడి నుంచి ప్లేన్‌లో మద్రాసు రమ్మని, ఎట్టి పరిస్థితుల్లోనైనా రావటం మానవద్దని మరీ మరీ నొక్కి బతిమాలాడు ప్రొడ్యూసర్. ఫోన్‌లో మాట్లాడటమే పోయింది, డాక్టర్ చంద్రం మీమాంసలో పడ్డాడు. గోపీని యీ వయస్సులో [illegible] చేర్పించాడు సినిమాల్లో చేర్పిస్తే చాలా రోజులు మద్రాసులో వుండాల్సి వస్తుంది. చదువో? చీటికి మాటికీ మద్రాస్ తిరగాల్సివస్తే యిక్కడి ప్రాక్టీసు కాని సినిమా ఛాన్సు సంగతి విని అతని భార్య కమల సరదా పడింది ఏమయినాసరే చేర్పించాలని పట్టుబట్టింది. అవసరమైతే తను గోపీతోపాటు తోడుగా మద్రాసులో వుంటా నంది. ఆమె ఉత్సాహం సంగతి అలా వుంచి డాక్టర్ చంద్రం కూడా సహజంగా కళాప్రియుడు. కాలేజి రోజుల్లో మంచి నటుడు. అతనికీ సరదాగానే వుంది. [illegible] [illegible] గోపీని తీసుకుని టాక్సీలో హైదరాబాద్ బయల్దేరాడు. ప్రొడ్యూసర్ [illegible] [illegible] ఖర్చుల నిమిత్తమయే డబ్బు గురించే ఏం ప్రస్తావించలేదు. ఫోన్‌లో అడగటానికి యితనూ మొహమాట పడ్డాడు. సరే అక్కడికి వెళ్ళాక చూద్దాంలే అనుకున్నాడు.

హైదరాబాద్ నుంచి ప్లేన్‌లో అక్క

# టూరిస్ట్ బస్

డికి వెళ్ళాక—వాతావరణం ఊహించినట్లుగా గాక మరో రకంగా వుంది. డాక్టర్ చంద్రం బంధువులింట్లోంచి ప్రొడ్యూసర్‌కి ఫోన్ చెయ్యగానే బాగానే మాట్లాడి మరునాడు పొద్దుటే కారు పంపిస్తా నన్నాడు. ఎక్కడ దిగారో ఎడ్రెస్ తెలుసు కుని. మరునాడు ఉదయ మన్నది మధ్యాహ్నం దాకా రాలేదు. కారు మధ్యాహ్నం రెండుగంటలకు వచ్చింది. అప్పటికి గోపీ కునికిపాట్లు పడుతున్నాడు. తండ్రీ కొడుకుల్ని ఎక్కించుకుని బయల్దేరిన కారు తిన్నగా ప్రొడ్యూసర్‌గారి దగ్గరకు పోకుండా మధ్యలో రెండు యిళ్ళ దగ్గర ఆగి అక్కడ కూడా తండ్రుల్నీ పిల్లల్నీ ఎక్కించుకుంది. ఈ ధోరణి డాక్టర్ చంద్రానికేమీ నచ్చలేదు. కారులో అంతా క్రిక్కిరిసి కూర్చోవల్సి వచ్చింది. తర్వాత తిన్నగా స్టూడియోలోనే వెళ్ళి ఆగింది.

ప్రొడ్యూసర్‌గారు లోపల షూటింగులో బిజీగా వున్నాడు. అరగంటదాకా ఆయన దర్శనమే కాలేదు. కుర్రాడికి ప్రమేయం లేని భాగం షూటింగు జరిగిపోతోంది. గోపీ భుజం మీద చెయ్యివేసి ఓ ప్రక్కన నిలబడి డాక్టర్ చంద్రం కూడా షూటింగు చూడసాగాడు—ఏం చెయ్యాలో తెలియక. ఆ సన్నివేశం పదిసార్లు రీటేక్సు కట్‌లు పడి, పదకొండోసారి రసవత్తరంగా వచ్చిందను కునేటంతలో గోపీ గట్టిగా దగ్గటంతో కట్ కట్ అరుపులతో మళ్ళీ బ్రేకు పడింది.

'ఎవరూ దగ్గింది?' అని ప్రొడ్యూసర్‌గారు కుర్చీలోంచి లేచి నవ్వు మొహం తోనే యివతలకి వచ్చారు. అప్పుడు డాక్టర్ చంద్రం తానే పరిచయం చేసుకున్నారు. 'అరెరె మీరు వచ్చేశారా?' అని అప్పుడు కుర్చీలు తెప్పించి వేశాడు.

కాని ఆయన ధోరణి ఎలావున్నదంటే—యీ తండ్రీకొడుకులే పనిగట్టుకుని సినిమా మోజుతో వచ్చినట్లు మాట్లాడుతున్నాడు. డాక్టర్ చంద్రానికి చిన్నతనమనిపించింది. ఫోటో చూసే బుక్‌చేసేశానన్నాడు. స్టిల్సు తియ్యాలన్నాడు. మేకప్ చేస్తున్నారు. రెండు రోజులు త్రిప్పాడు. చివరికి పెదవి చప్పరించి 'కుర్రాడు బాగానే వున్నాడుగాని కళ్ళుకొంచెం చిన్నవైనాయి. నవ్వినప్పుడు పళ్ళు సరిగ్గా కనబడటం లేదు. ఇతను పనికి రాడను కుంటాను' అని కాసేపు నసిగి 'అబ్బే! పనికిరాడండీ' అని తేల్చి చెప్పేశాడు. డాక్టర్ చంద్రానికి సర్రున కోపమొచ్చింది. ఒళ్ళంతా వేడెక్కింది. ప్రొడ్యూసర్ని నాలుగూ దులిపెయ్యాలనుకున్నాడు. సభ్యత అడ్డొచ్చింది. డబ్బు విషయం మొహమాటమడ్డొచ్చింది.

బంధువులింట్లో అప్పుడే గోపీ సినిమాల్లో యాక్ట్ చేసేస్తున్నాడని, అంతా సెటిల్ అయిపోయిందనీ అనుకోవటం, ఆ వార్త యిరుగుపొరుగుకి కూడా చెప్పటం జరిగింది. వాళ్ళకి అసలు విషయం ఎలా చెప్పాలో తెలియక సిగ్గుపడిపోయాడు డాక్టర్ చంద్రం. చివరికి మెల్లిగా చెప్పేశాడు.

'నన్ను సెలక్ట్ చేసుకోలేదా నాన్నా?' అడిగాడు గోపి.

డాక్టర్ చంద్రానికి జవాబు చెప్పటం కష్టమయింది. అతను గుండె బరువుగా అయిపోయినట్లు తోచింది.

'ఎందుకని నాన్నా? నాకళ్ళు చిన్నవా?'

డాక్టర్ చంద్రానికి మనసంతా అదోలా అయిపోయింది. గోపీని దగ్గరకు తీసుకుని బుజ్జగించి, మాటమార్చి, తర్వాత బజారు తీసుకెళ్ళి బొమ్మలు కొనిపెట్టారు.

మద్రాస్‌లో ఒక్కక్షణం వుండాలనిపించ లేదు. మళ్ళీ ప్లేన్‌లో హైదరాబాద్‌కి వెళ్ళి పోదామనుకున్నాడు కాని పిడుగులాంటి వార్త, ఎయిరోడ్రోమ్ వర్కర్సంతా స్ట్రైక్‌లో వున్నారట అయిదారురోజులదాకా విమానాలు

## జాగృతి

ఉ. శ్రీ విజయంబనోయ మము చింతలు చీకులు లేని యాంధ్రకీ
ప్రాణము లొడ్డు పుత్రులకు భాగ్యము లీ విధి బండె? నా మహా
త్ములను సుస్మృతుల్విడసి మానిత సామ్యము తెల్లవో తెలం
గాణపు ముల్కి నెత్తినయ కారుమొయిల్పొలె గ్రమ్మె నక్కటా!

చ. తుకల కలాడ తుమ్మెదగ దోంపు మీసలు గల్గు నాంధ్రులీ
నకనకలాడు నిందిరకు నాయము సెప్పక నూరకుందురే
యొకటియు లేదు ధర్మమిటు, మున్నదె యూడెకి ధర్మసూక్తులే
న్నికలకె దెమ్ముకొంటి మిటు వేస్తము వేరములయ్యె నక్కటా!

సీ. స్వారాజ్యసమరంబు సలిపిన బాగ్యంబు, అంతరించెనటోయి యాంధ్రులార!
ముస్వములు ముల్కీల ముప్పతిప్పలు పెట్ట నాదరించితి మోరుని యాంధ్రులారా!
అరవ దాయాదుల న్యాయంబులను నేయ, ననువు లొడ్డితి మప్పు డాంధ్రులార!
ముల్కి పుత్రులు నేడు ముప్పతిప్పలు వెట్ట, ననుభవించుచునుంటి మాంధ్రులార!
ఆ. వె. విష్ణుమూర్తి నాడు విషమాంధకుల కిచ్చి
ప్రియుల కమృతమును బెట్టినట్లు
లుండ నాయమింకబండదె పాపంబు,
నోర్వలేము ముల్కి నోర్వలేము.
ఆ. వె. సమరమిట్లు మనము శాంతంబుతో జేయ
నచ్చలేదు కాళి మెచ్చలేదు
ఒక్క బిడ్డ వరము నొక్క బిడ్డకు ముప్పు
పక్షపాతబిడ్డ బ్రతుకునెట్లు.

ఉ. అక్కట దెయాంధ్రమాత! గనుడల్లదె యాంధ్ర మహారథంబె
చల్లగ బోవు నా నడపు చక్రముల్పగు రెడ్డి లచ్చనన్
మెల్లగబంధిఁ జేసెను మేల్కొనరే మన జాతి నాయకుల్
కొల్లలు బట్టి తేర్పడిన గౌమ్ములు బట్టిరె నేల తీసుచున్.

—మన్నె నాగేశ్వరరావు

ఎగిరే అవకాశంలేదు.

రైళ్ళులేవు, బస్సులులేవు.

తిరుపతినుంచి విజయవాడ బస్సులు పోవటం మొదలయిందని ఎవరో అన్నారు. అక్కడికి వెళ్ళి ప్రయత్నిద్దామనుకున్నాడు. కాని తిరుపతికి మద్రాస్‌నుంచి బస్సులు మూడురోజుల దాకా రిజర్వు అయిపోయి వున్నాయి. సీట్లులేవు. అతనికి చాలా చిరాకనిపించింది. మద్రాస్‌నుంచి బొంబాయి వైపు రైళ్ళుపోతున్నాయి. అదికూడా ఒకటి రెండురోజులక్రితంనుంచే మొదలయింది. మరునాడు ఉదయం బొంబే ఎక్స్‌ప్రెస్‌లో బయల్దేరి రేణిగుంటలో దిగాడు. అక్కడ్నుంచి బస్సులో తిరుపతి చేరాడు.

తీరా అక్కడికి వెళ్ళాక తాను విన్న వార్త నిరాధారమని తేలింది. విజయవాడ రోడ్డుమీది రాకపోకలింకా మొదలు కాలేదు. రోడ్డెలావుందో ఎవరికీ వర్తమానంరాలేదు. ధైర్యంచేసి ఆరోజు ఉదయం ఒక ప్రయివేటు బస్సు వెళ్ళింది, అది నిరాటంకంగా వెడుతూవున్నదో, మధ్యలో ఆగిపోయిందో ఎవరికీ తెలియదు. అటువైపునుంచి బస్సులు గానీ, కార్లుగాని ఏమీ రావటంలేదు ఆర్. టి. సి. బస్సులు యింకో అయిదారురోజుల దాకా బయల్దేరవంటున్నారు.

బస్‌స్టాండులో ఓ టూరిస్ట్‌బస్ నిలచి వుంది. అందులో యిరవైమందివరకూ ఓ గ్రూప్‌గా విజయవాడనుంచి వారం రోజులక్రితంవచ్చారుట. వాళ్ళిక్కడికి రాగానే గాలివాన మొదలయింది. దేముణ్ణయితే చూశారుగాని, అక్కడ్నుంచి కదల్లేనిస్థితిలో వుండిపోయారు. అందులో వాళ్ళు పెళ్ళివాళ్ళు. పెళ్ళి కొండమీద చేశారు. పెళ్ళికొడుకూ, పెళ్ళికూతురూ గాక యింకా ఆడవాళ్ళూ, మొగవాళ్ళూ, వయసు మళ్ళినవాళ్ళూ, పిల్లలూ—అంతా వున్నారు. అనుకోనిపరిస్థితిలో యిక్కడ యిరుక్కుపోయారేమో—బాగా దిగులు పడిపోయారు. ముఖాలు పీక్కుపోయివున్నాయి. మొగాళ్ళకి గడ్డాలు పెరిగాయి.

'ఒక బస్సు వెళ్ళిందికదా. ఏమయినా సరే. యివాళ యిక్కడ్నుంచి కదలాల్సిందే' అని వాళ్ళు పట్టుబడుతున్నారు. డ్రైవరు కూడా యువకుడు. ఉత్సాహం, తెగింపు కలబోసివున్నవాడిలా కనిపిస్తున్నాడు. అతనికికూడా ఇంటి ముఖం చూసి వారం రోజులయిందేమో సాహసించేద్దామన్న ఉద్దేశమున్నట్లు కనిపిస్తోంది. 'పెళ్ళయి యింకా నెలకూడా దాటలేదు. గురూ కొత్తపెళ్ళాం. వారంరోజులంటే మాటలా?' అంటున్నాడు ప్రక్కనున్న ఎవరితోనో. అతనిచుట్టూ చాలామంది జనం మూగి 'బస్సు బయల్దేరుతుందా? ఖాళీవుందా?' అని ఆదుర్దాగా అడుగుతున్నారు. వాళ్ళంతా వెళ్ళటానికి దారిలేక యిక్కడ చిక్కడిపోయినవాళ్ళే.

అయిదేళ్ళ గోపీ యీ ప్రయాణంలో యిప్పటికే అలిసిపోయివున్నాడు. వాడికి యింటిరంధి పట్టింది. సినిమాలో సెలక్టు కాలేదన్న నిజం ఆ పసిమనసుమీద గాఢమైన ముద్రవేసినట్లుంది. ముఖంలో దిగులు కొట్టొచ్చినట్టు కనబడుతోంది.

డాక్టర్ చంద్రంకూడా ఆ జనాన్ని త్రోసుకుంటూ డ్రైవరుదగ్గరికి వెళ్ళి 'ఏమండీ! యివేళ బస్సు బయల్దేరటానికి అవకాశముందా?' అనడిగాడు మర్యాదగా.

డ్రైవరు సిగరెట్టు కాలుస్తూన్నవాడల్లా డాక్టర్ చంద్రం ముఖం వంకవో నిముషం నిదానంగా చూసి, 'అదే నేనూ ఆలోచిస్తున్నాను సార్. బయల్దేరితే వెళ్ళగలమా అని' అని సిగరెట్టు గిరవాటేసి 'మీరెక్కండి సార్ వెళ్ళిపోదాం' అన్నాడు.


మనసులో అతనికి కృతజ్ఞతలు చెప్పుకుని అలక్ష్యంచేస్తే ఆ అవకాశంకూడా దాటిపోతుందని డాక్టర్ చంద్రం గోపీతో సహా బస్సులో ఎక్కి కూర్చున్నాడు. సూట్‌కేసు కాళ్ళదగ్గర పెట్టుకున్నాడు.

ఈవార్త తెలియగానే ఆ యిరవైమంది పెళ్ళివారితోబాటు మిగతా జనంకూడా బిలబిల మనిలోపలకు జొరబడిపోయారు. ఇంకా బోలెడుమంది బయటవుండిపోయారు. ఆరునూరయినా ఓవర్‌లోడ్‌చెయ్యనని చెప్పి డ్రైవరు బలవంతంగా ఎక్కువవున్న వాళ్ళందర్నీ దింపేశాడు. చివరికి ఎలాగయితేనేం బస్సు బయల్దేరింది.

ఇరవైమంది పెళ్ళివాళ్ళు మినహా, మిగతా వాళ్ళంతా ఒకరికొకరు సంబంధించనివాళ్ళు. అందులో ఎక్కువ గుళ్ళు. బస్సు బయల్దేరగానే పీక్కుపోయిన వాళ్ళ ముఖాల్లో సంతోషం కనిపించింది. 'ఏడుకొండలవాడా! వెంకటరమణా! గోవిందా! గోవింద' అంటూ గట్టిగా ఏకకంఠంతో అరిచేశారు.

ఆయిలుకొట్టించుకోవటమయినాక బస్సు ట్రంక్‌రోడ్డుమీదకివచ్చి మెల్లగా పోసాగింది. అక్కడ రోడ్డు బాగానేవుంది.

డాక్టర్ చంద్రానికి యీ ప్రయాణం చిత్రంగా వుంది. విజయవాడనుంచి టాక్సీలో



# టూరిస్టు బస్

హైదరాబాద్ వెడుతున్నప్పుడు టాక్సీ చెడిపోయింది. ఫలితంగా అటుకేసి పోతూన్న ఓ లారీవాడిని బతిమాలి లారీలో హైదరాబాద్ చేరాల్సి వచ్చింది. ప్లేన్‌లో ప్రయాణం బాగానే సాగింది. తనకూ, గోపీకికూడా ప్లేన్ ఎక్కటం అదే మొదటిసారి. పైకి లేచేటప్పుడు తలకొంచెం తిరిగినట్లనిపించినా తర్వాత సరదాగావుంది. చీకటి అవటంవల్ల క్రింద ఏమీ కనిపించటంలేదు ఎప్పుడో దీపాలువచ్చినప్పుడు తప్ప. ఎయిర్ హోస్టెస్ గోపీని లోపలకు తీసుకెళ్ళి వాడికి చాకెలెట్లూ అవీ పెట్టి కాసేపు ఆడుకుంది. ప్లేన్‌దిగాక ఎయిర్‌లైన్స్ బస్సులో మౌంట్ రోడ్ ఆఫీసుకి వచ్చాక అక్కడ టాక్సీ దొరకటం కష్టమయింది. చివరకు రిక్షాలో బంధువులింటికి చేరాల్సి వచ్చింది. హైదరాబాద్‌నుంచి మద్రాస్ చేరటానికి ఎంతసేపు పట్టిందో మౌంట్‌రోడ్డునుంచి బంధువులింటికి చేరటానికి అంతసేపు పట్టింది.

'మీరూ తిరుపతికివచ్చి వారం రోజులు దాటిందా?' అతని ప్రక్కనున్నతను అడిగాడు.

డాక్టర్ చంద్రం ముఖం ప్రక్కకి త్రిప్పి చూశాడు. పంచా, లాల్చీ వేసుకునున్నాడు. ముప్ఫయి అయిదేళ్ళుంటాయి, గడ్డం పెరిగి, కళ్ళు లోతుకుపోయివున్నాయి.

'లేదు మద్రాస్‌నుంచి వస్తున్నాను'

'అరే. నేనూ మెడ్రాస్‌నుంచేనే' అన్నాడతను. 'మెడ్రాస్ పనిమీద వచ్చాను. మా అబ్బాయికి సీరియస్ గావుందని ఫోన్‌వచ్చింది. తిరిగి వెళ్లటానికి ఏ దారిలేదు. మొన్ననగా యిక్కడికి వచ్చాను. ఇక్కడ యిరుక్కుపోయాను. ప్రొద్దుట ఓ బస్సు వెళ్ళింది గాని అందులో సీటు దొరకలేదు. కండక్టరుని బతిమాలుకున్నా ఎక్కించుకోలేదు. మా అబ్బాయికి ఎలావుందో ఏమిటో...' అతని ముఖమంతా విచారం అలుముకుని వుంది.

'మీరేం చేస్తూంటారు?' అని అడిగాడతనే కొంచెమాగి.

డాక్టర్ చంద్రం చెప్పాడు.

అతను పేరడిగి తెలుసుకుని 'మీపేరు విన్నానండీ పరిచయం మాత్రం లేదు' అన్నాడు. అతని పేరు సుబ్బారావుట.

డాక్టర్ చంద్రం బస్సులో వాళ్ళందర్నీ కలయజూశాడు. పెళ్లివాళ్ళ గ్రూపంతా సరదాగానే వుంది. బస్సు యింటెవారి పట్టగానే వాళ్ళ ముఖాల్లో విచారం, నీరసం మాయమైనట్లుగా వున్నాయి. అంతా కబుర్లలో పడ్డారు. పెళ్ళికూతురూ, పెళ్ళికొడుకూ ఒకరి మీద ఒకరు వాలిపోతూ ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ కబుర్లు చెప్పేసుకుంటున్నారు. కొత్తగా పెళ్లయిన ప్రతీ ఆడదీ తన మగడొక హీరో అనుకుంటుంది. ప్రతి మొగవాడు తన పెళ్ళాంలో తెలియని ఆకర్షణ వుందనుకుంటాడు. వాళ్ళు మాట్లాడే ప్రతిమాటకూ నవ్వేసుకుంటూ వుంటారు. ఇతరుల కన్న గొప్పవాళ్ళమనే గర్వం వాళ్ళ ముఖాల్లో కనబడుతూ వుంటుంది.

కండక్టరు వచ్చి తిరుపతిలో ఎక్కిన వాళ్ళదగ్గర డబ్బులు వసూలు చేస్తున్నాడు.

బయట మసక ఎక్కువవుతోంది. మళ్ళీ వర్షం వచ్చే సూచనలు కనబడుతున్నాయి. ముందు ముందు రోడ్డెలా వుందో తెలియదు. వర్షం వస్తే గొడవే.

గోపీ తండ్రి బుజం మీద తల ఆన్చి కునికిపాట్లు పడుతున్నాడు.

కొంత సేపటికి కాళహస్తి వచ్చింది. పెళ్లివారంతా బిల బిలమని దిగిపోయి గుడివైపు వెళ్లిపోయారు. మిగతా వారిలో కూడా కొందరు గుడివైపు వెళ్లారు.

డాక్టర్ చంద్రానికి చాలా అసహనంగా వుంది. 'వాళ్లందరూ యిప్పుడు వెళ్లారేమిటి?' అనడిగాడు కండక్టర్ని.

'అవునంతేసార్. మా ప్రోగ్రాం ప్రకారం తిరిగి వచ్చేటప్పుడు కాళహస్తిలో ఆగాల్సి వుంటుంది. కాదనటానికి వీల్లేదు' అని బయటకు దిగి సిగిరెట్ అంటించుకున్నాడు. డ్రైవరు కూడా క్రిందకు దిగిపోయి టీకో ఎక్కడికో వెళ్లాడు.

గోపీ కళ్లు తెరిచి దాహం వేస్తుందన్నాడు. డాక్టర్ చంద్ర కొడుకుని తీసుకుని దిగి కొంతదూరం నడిచి కూల్‌డ్రింక్ యిప్పించి తిరిగి వచ్చేసరికి దాదాపు పావుగంట పట్టింది.

సుబ్బారావు చాలా చికాగ్గా, అసహనంగా కనిపించాడు. 'డాక్టరుగారూ! వీళ్లింత సేపటికి వస్తారంటారు?' అనడిగాడు.

డాక్టర్ చంద్రం నవ్వి 'మరి పూజాలూ అవీ కావాలి గదా' అన్నాడు.

'ఏం పూజలోనండీ, ఇలా అడుగడుక్కీ అంతరాయాలు వుంటాయంటారా?'

'నేనూ మీలాగే ఆలోచిస్తున్నాను'.

అతను ముఖం అటువైపు త్రిప్పుకుని గొణుక్కుంటున్నాడు.

అరగంట కూడా గడిచింది. వెళ్లిన వాళ్లలో మిగతావారు వచ్చేశారు పెళ్లివారింకా రాలేదు.

'వాళ్ళేరీ?' అనడిగాడు సుబ్బారావు.

'లోపల చాలా జనం వున్నారండీ. వాళ్ళు పెద్ద పెద్ద పూజలేవో చేయిస్తున్నారు' అన్నాడు అందులో ఒకడు.

సుబ్బారావు నిస్పృహగా 'సరే!' అన్నాడు.

గోపీ కూడా 'తోచటం లేదు నాన్నా' అంటున్నాడు మధ్య మధ్య.

ప్రయాణం చేస్తున్న వాళ్ళలో స్టూడెంట్సులా కనిపిస్తూన్న యిద్దరు స్నేహితులు కూడా వున్నారు. వాళ్ళు గుళ్ళోకి వెళ్లకుండా బస్సులోనే కబుర్లు చెప్పుకుంటూ కూర్చున్నారు. ఇంత సేపూ పట్టించుకోలేదుగాని, అరగంట దాటేసరికి వాళ్ళకి కోపం వచ్చింది. 'బస్సంతా వాళ్ళ తాతగారి సొత్తనుకున్నారా?' అవతలింకా చాలా మంది వెయిట్ చేస్తున్నారన్న యింగిత జ్ఞానం వుండద్దూ?' అంటూ తిట్టటం ప్రారంభించారు.

మరో పావుగంటకి కూడా వాళ్ళు రాకపోయేసరికి కండక్టర్ చూసి వస్తానని వెళ్లాడు. చూసి వస్తానని వెళ్లినవాడు అరగంట దాకా పత్తాలేదు.

బస్సులో వాళ్లు విసుక్కోవటం, తిట్టుకోవటం ఎక్కువయింది.

చివరకు కండక్టర్ వచ్చాడు. 'వచ్చేస్తున్నారు లెండి' అన్నాడు తన మీదకు ప్రశ్నల వర్షం కురవకుండానే.

అతను వచ్చేస్తున్నారని చెప్పిన పావుగంటకి పెళ్లివారు తాపీగా ఒకరొక్కరే రాసాగారు.

స్టూడెంట్లు వాళ్లమీద విరుచుకు పడ్డారు.

'అలా విసుక్కుంటే ఎలాగండీ మేము వచ్చిన పని కావద్దూ?' అన్నాడు అందులో ఓ పెద్దాయన.

'బస్సంతా మీరే రిజర్వ్ చేసుకుంటే మీ

(42వ పే. చూడండి)

# సెకెండ్ హాండ్ జీవితం



దాక్షాయణి

ఆకాశం ఎఱ్ఱరంగు చీర సింగారించుకుని తన కొంగుమాటున సూర్యుణ్ణి సాగనంపుతూ, మరోవైపు చంద్రుణ్ణి ఆహ్వానిస్తోంది. గూడువదలిన పక్షులు కడుపులు నింపుకుని చంద్రుని రాక పూర్వమే యిల్లు చేరుకోవాలన్న హడావిడిలో గుంపులు గుంపులుగా ఎగురుతూ ఆకాశాన్నంతా ఆక్రమించుకుని, నిశ్శబ్దాన్ని భగ్నపరుస్తూ, తమ అరుపులతో అటు యిటు రదీగా తిరుగుతున్నాయి.

ఆరుబయట కుర్చీలో కూర్చునివుంది సుజాత శూన్యంలోకి చూస్తూ. చిట్టి తన చిన్నారి మాటలతో సుజాత కన్నీళ్లు తుడవ ప్రయత్నిస్తోంది. ఊయలలో బాబు ప్రశాంతంగా నిద్రపోతున్నాడు.

'నువ్వు వెళ్లి ఆడుకో చిట్టి'

'మరి పూలు కట్టివ్వు'

'కట్టి పిలుస్తాగా, నువ్వెళ్లు'

'మరేం కనకాంబరాలు నీకు, మల్లెలు నాకు. అమ్మఫోటోకి కనకాంబరాలు, మల్లెలు రెండూ...సరేనా' అంటుంటే కన్నీళ్లు బలవంతంగా ఆపుకుంది సుజాత మౌనంగా పూలల్లుతూ.

సంధ్యారుణకాంతి అలుముకున్న గగనంలోకి చూస్తూ పూలు కట్టడం ముగించిన సుజాత అక్కడే కూర్చుండిపోయింది. ఆలోచనలమధ్య దుఃఖం ముంచుకువస్తుంటే స్వహస్తాలతో కన్నీరు తుడుకుంటోంది మాటిమాటికి.

లేత నీలిరంగు ఫుల్‌వాయిల్ చీర అదే రంగు జాకెట్ మెడలో ఒంటిపేట గొలుసు. నుదుట ఎఱ్ఱని తిలకం కంటికి చక్కని నల్లని కాటుక ఆమె అంత దుఃఖంలోనూ సంధ్యా కన్యలా ప్రకాశిస్తోంది. పరధ్యానంగా వున్న సుజాత తనని అలుకున్న బాహువుల స్పర్శతో ఉలిక్కిపడింది.

'నేను వచ్చాను రాజా' అంటున్న రఘు మాటలకు, వెనక్కి తిరగబోయిన సుజాత ఆగిపోయింది, అయోమయంగా.

'హటాత్తుగా ఊడిపడ్డానని ఆశ్చర్య పోతున్నావా' అంటూ తనవైపు త్రిప్పకో పొయి టక్కున ఆగిపోయాడు రఘు.

రఘుని ఉలికిపాటుతో వదిలేస్తూ సుజాత చేతుల్లో ముఖం దాచుకొంది. కంగారెత్తి పోయాడు రఘు.

'సారి సుజాత, నేను రాజా అనుకున్నాను ప్లీజ్ మర్చిపో.'

'లోపలికి రండి బావా'

'యింట్లో ఎవ్వరు లేరా?'

'లేరు'

హాల్లోకి అడుగుపెడుతూనే ఊయల దగ్గిరకి వెళ్లాడు రఘు.

అచ్చు రజని (రాజు) లాగ వున్నాడనుకొని ప్రేమగా బాబు తలనిమురుతూ ఉండి పోయాడు.

'కాఫీ తీసుకోండి బావా' అన్న సుజాత మాటకి తలత్రిప్పి యాంత్రికంగా కప్పు అందుకొన్నాడు అతనికి రజనిని చూడాలని చాల ఉబలాటంగా ఉంది ఎక్కడికి వెళ్లిందని సుజాతని అడగటానికి మొహమాట పడ్డాడు కాఫీ సిప్ చేస్తూ తలఎత్తిన అతనికి ఎదురుగా రజని ఫోటో సగం వడలిన పూలమాలతో కన్పించింది అతని చేతిలోంచి, జారి క్రిందపడి తునకలైంది కప్పు కుప్పలా కూర్చుని కుమిలి కుమిలి ఏడ్చాడు. అంతవరకు నిగ్రహించుకున్న సుజాత తనని తాను సంబాళించుకోలేక పోయింది. ఏ ఒక్కరు మరొకర్ని ఓదార్చ ప్రయత్నించలేదు. యిద్దరు కరువుతీర ఏడుస్తున్నారు.

పూలు పెట్టించుకుందామని ఆటమధ్యలో వచ్చిన చిట్టి తండ్రినిచూసి ఆగిపోయింది.

'డాడీ' అంటూ పరుగున వచ్చి అతన్ని చుట్టేసుకుంది చిట్టిని చూడగానే తన దుఃఖం ఉధృతమయింది.

'ఎందుకు దాడి ఏడుస్తున్నావు?'

'మనకి అదే మిగిలిందమ్మా'

'ఏం మిగిలావన్నీ దొంగలెత్తుకు పోయారా' అమాయకంగా అడిగింది చిట్టి.

'కాదమ్మా మన సంతోషాన్ని చూడలేని దేవుడెత్తుకు పోయాడు' అంటూ ఆ పసి పిల్లని గుండెలకు అదుముకుంటూ బావురు మన్నాడు రఘు ఏడుస్తుంటే తనకి దుఃఖం ఆగక, తనూ ఏడుస్తూ కూర్చుంది చిట్టి.

కూతురు ఏడవటం గమనించి తన

# సెకెండ్ హాండ్ జీవితం

దుఃఖాన్ని తాను దిగమింగుకుంటూ ఆమెను ఓదార్చ ప్రయత్నించాడు.

'ఎందుకు ఏడుస్తున్నావు చిట్టి'

'మరి నువ్వేడుస్తున్నావుగా'

'ఛ...లేదు నేనేడవటం లేదు'

'మరి కళ్ళలోంచి నీళ్లెలా పడ్డాయి'

'అవా...కంట్లో ఏంటో పడింది'

'పిన్నికి కూడానా'

'సరేకాని నీ ఫ్రెండ్ ఏది?'

'ఆడుతోంది'

'నువ్వు వెళ్లి ఆడుకోరాదమ్మా'

'మరి పిన్ని ఏడుస్తోందిగా'

దుఃఖాన్ని ఆపుకోటానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నాడు రఘు.

'పిన్నికి తలనొప్పిగా వుందిట'

'మందు వేసుకోలేదా'

'ఉహుఁ...'

'అది కాదు నాన్నా నేను చెప్పనా పిన్ని ఎందుకేడుస్తోందో?'

'మంచిది చెప్పు'

'మరేం అమ్మని దేవుడెత్తుకుపోయాడే అందుకని. అప్పట్నుంచి ఏడుస్తునే వుంది.'

'చిట్టీ...!!!' అంటూ హృదయానికి అదుముకుని హృదయవిదారకంగా ఏడ్చాడు రఘు.

'అమ్మ మళ్లీ రాదని ఏడుస్తున్నావా నాన్న, అమ్మని దేవుడు బాగానే చూసుకుంటాడులే అమ్మ ఆకాశంలోంచి మననెప్పుడు చూస్తుంటుందిగా. మనల్ని మర్చిపోదు. మనకి కావల్సినవన్ని దేవుడికి చెప్పి యిప్పిస్తుందిలే డాడి' అంటూ తన చిన్నారి చేతులతో తండ్రి కన్నీటిని తుడుస్తూ తనని తాత ఓదార్చినటు తండ్రిని ఓదార్చింది చిట్టి. పాపం ఆ పాపకు ఒకరు చెప్పందే తనకా ఆలోచనలన్నీ ఎక్కడివి మరి?

తల్లిని మరిపించే పిన్ని, కథలు చెప్పే తాతయ్య, మిఠాయి పెట్టే అమ్మమ్మ ఏడుపుతో పలకరించే చిన్నారి తమ్ముడు వాళ్ల మధ్య తల్లిలేని లోటు, అందరు తల్లికోసం విలపించటం ఆ పిల్లకి వింతగా బోధపడనట్లుగా వుంది.

రఘు పరిస్థితి మరీ అధ్వానంగా వుంది. అతను ఎన్ని ఆశలతో వచ్చాడో, అన్నీ నేల కూలాయి. అడగలేక అడిగాడు.

'నాకెందుకు తెలియచేయలేదు సుజాతా.'

'క్షమించండి బావా, మీరా సమయంలో జాన్‌డిస్‌తో బాధపడుతున్నారు, దాని తరువాత వెనువెంటనే వచ్చిన ట్రాన్స్‌ఫర్ మీకు తెలియజేయడంమాకు యిష్టంలేకపోయింది.

అంతకన్నా ఎక్కువ అతను అడగలేదు. ఓ వారంలో రజనికి పురుడు వస్తుందనగా రఘు వచ్చి చూసి వెళ్లాడు. ఆ వెళ్లినవాడు పచ్చకామెర్లు వచ్చి మంచాన పడ్డాడు. బాబును కని ఈ లోకాన్ని వదిలిన రజని సంగతి అతనికి తెలియదు. నెలరోజులు హాస్పటల్లో ఉండి బయటపడేసరికి ట్రాన్స్‌ఫర్ ఆర్డర్స్ రెడిగా వున్నాయి. ఎక్కువ శ్రమ పడవద్దని స్ట్రిక్ట్‌గా డయట్ మేన్‌టేన్ చేయమని చెప్పడంవల్ల తిరిగి హైదరాబాదు. రాకుండ విజయవాడనుండి కేరళకి వెళ్లిపోయాడు. ఎలాగో తంటాలు పడి ట్రాన్స్‌పర్ కాన్సిల్ చేసుకుని స్థిరపడేసరికి మూడునెలలు గడిచిపోయాయి. తను వచ్చేసరికి రజని బాబుతో ఎదురవుతుందని బారసాల చేసుకుని విజయవాడ తీసుకొచ్చేయాలని అనుకున్నాడతను.

రజని ఫోటో వంకే చూస్తున్న అతనికి సుజాత పూలదండ అందించింది. మౌనంగా రజని ఫోటోకి పూలమాల వేసి క్షణకాలం అలాగే నిల్చున్నాడు శిలా ప్రతిమలా.

* * *

పెళ్లి దగ్గర పడుతున్న కొద్ది సుజాతలో, ఏదో సంఘర్షణ. మాటిమాటికి కళ్లలో నీళ్లు తిరిగేవి. ప్రయత్నాన్ని ఆపివేసేది. ఏది చూచినా ఆమెలో రగిలే దావాగ్ని ఆమె మనసును దహించివేస్తుంటే. చిట్టి అమాయకపు చూపులు మాటలు మనసును వశపరుచుకుంటాయి. బాబు రోదన హృదయాన్ని స్పందింప చేస్తుంటే, తన బాధని కన్నీటికి అర్పితం చేసి ముందు జీవితాన్ని ఎలా ఆహ్వానించాలో అర్థంకాక సతమతమవుతు నిమిషాలు యుగాలుగా మారాలి అని వేడుకొంది భగవంతుని.

కాని అన్నిటికన్న తన పని తను చూసుకునే కాలం ఎవరికోసం ఆగలేదు. సుజాత, రఘు ధర్మపత్ని అయ్యింది.

'సెకెండ్‌హాండ్ పిల్లలు, సెకెండ్‌హాండ్


చారిత్రిక
సౌందర్యం
మైసూర్ బ్యూటీ
పుష్పాంజలి
దావణగెరె
బట్టలు

# సెకెండ్ హేండ్ జీవితం

భర్త సెకెండ్‌హేండ్ జీవితం' తన బ్రతుకే సెకెండ్‌హేండ్ అన్నీ. అక్కతరువాత తనకి వారసత్వంలా సెకెండ్‌హేండ్‌లో రావల్సిందే. అది కనీసం పెళ్ళి విషయంలోను తప్పలేదు తను చిన్నప్పటినుండీ సెకెండ్‌హేండ్ జీవితం గడిపింది. అక్క తొడుక్కున్న గౌను, చిన్న దయితే తను వేసుకుంది. అక్కవాడిన పుస్తకాలు తిరిగి తను చదివింది. అవి ఎంత జీర్ణదశలోవున్నా అక్క ఏది కొన్నా అది పూర్తిగా పాడయ్యేలోపల' జీర్ణావస్థలోనే తన చేతుల్లో అంతం కావల్సిందే అది మామూలు విషయమే. తనని ఏడ్పించిందెవరు? స్నేహితురాండ్రు తనని వెక్కిరిస్తే వస్తుందేగాని వెనక దాగివున్న సత్యం, ఆమె మనసును దహించి వేసింది.

తను ఏదయినా 'భలే బావుందే అది నేను కొంటా' అంటె చాలు ఏమనేవారు తన నేస్తాలు 'ఎందుకు సుజా శుద్ధ దండగ, మీ అక్క చేతుల్లోంచి నీ చేతుల్లోకి వచ్చేటప్పటికి ఫాషన్ కూడ పోతుం' దని. తను బాధపడినా, అలవాటవ్వటంవలన ఓ నవ్వు నవ్వేది.

ఆ రోజు... తనకి బాగా గుర్తు బాంబే నుండి తెచ్చిన జోళ్ళు అక్క రెండుసార్లు వేసుకుందో లేదో, జోళ్ళు కొనుక్కోవాలంటే, అవి తనకిచ్చి తానే క్రొత్తవి కొనుకుంది. తన ఫ్రెండ్స్ తననిచూసి అప్పుడు జాలి ప్రకటిస్తే అందులో ఏం తప్పని వాదించేది. ఇంట్లోవాళ్ళు సద్దుకోకపోతే ఎలా? అని ఉపన్యసించేది. కాని యిప్పుడు తలచుకొన్నకొద్దీ గుండెలు బ్రద్దలై దుఃఖం ముంచుకొస్తోంది.

'నువ్వో నీ సెకెండ్‌హేండ్ జీవితం' అని బాధపడే తన ఫ్రెండ్ రమ గుర్తుకొస్తోంది. ఆ బాధ తనకప్పట్లో అర్థం అవలేదు.

ఇప్పుడు తను అక్కచేసి వదలిన భర్తతో తను కాపురం చేయాలి. ఆమె కన్న పిల్లల్ని తను తల్లి అయి సాకాలి ఆమె తిరగాడిన యింట్లో తాను తిరుగాడాలి. ఆమె ధరించిన నగలు, కట్టిన చీరెలు, తను ధరించాలి, కట్టాలి, ఆమె చేసినవన్నీ తనూ చెయ్యాలి. ఆమె ఆ యింటిని నడిపిన విధంగా తాను వడపోలి ఆమె నడుచుకొన్నట్లు నడుచుకోవాలి ప్రతిదీ ఆమె ననుసరించాలి.

'భగవాన్ ఈ సెకెండ్‌హేండ్ జీవితం ఎందుకు ప్రసాదించావు నీవు?' అంటూ దీనంగా భగవంతుని తలచుకుంది, ప్రక్కన కూర్చున్న సెకెండ్‌హేండ్ పెళ్ళికొడుకు అయిన బావగారి ప్రక్కన కూర్చుని

నాకు ఈ పెళ్ళివద్దని అరవాలనిపించింది. కాని .. 'పిన్నీ' అని ఆప్యాయంగా పిలిచే చిట్టి, బోసినవ్వులబాబు, ఆమె నోరు నొక్కేసారు. సవితతల్లిపోరు వాళ్ళకి తప్పాలని రఘుకి భార్యకావాలని ఒప్పుకుంది అతని యిష్టా యిష్టాల గురించి ఆమె ఆలోచించలేదు అతనిని ఆమె యెప్పుడు ద్వేషించలేదు గౌరవించేది. ఇప్పుడు ఆరాధించవలసిందే. గొంతులోనే ఆగిపోయిన పిలుపు మెళ్ళో మాంగల్యం పడడంతో అధఃపాతాళానికి అణిగిపోయింది.

అమ్మ నాన్న ఈ పెళ్ళి నీకుయిష్టమా అడిగినప్పుడు సిగ్గుపడింది బాధ ప్రకటించడానికి బాధపడి, చెప్పాలనుకున్నది చెప్పలేక. శిలాప్రతిమలా అయిన ఆమె, దీక్షగా అగ్నిహోత్రుని చూస్తూ వుండింది. అక్షింతలు పడడంతో ఉలిక్కిపడి తేరుకుంది.

తనలో మిగిలిన బాధకు కారణం ఏమిటో ఇన్నాళ్ళు అర్థంకాని ఆమెకు ఈ క్షణంలో తనిప్పుడు రఘు భార్యనన్న విషయంతో అర్థమైంది. అంతవరకు తలవంచుకుని కూర్చున్న సుజాత పురోహితుడు ఏదో చెప్పడంతో అది చేయడంలో నిమగ్నమైంది. స్నేహితురాలి అమాయకత్వానికి, రమ మనస్సు వికలమైంది. పెళ్ళి అని ముందే తెలిస్తే ఆమెకి ఎంత నచ్చచెప్ప ప్రయత్నించేదో కాని రెండురోజుల్లో పెళ్ళనగా అందింది తనకి శుభలేఖ. దొరికిన శెలవుని ఉపయోగించుకుని, ఆమె బయలుదేరి వచ్చే సరికి పెళ్ళికూతుర్ని చేస్తున్నారు ఒంటరిగా కలిసి నాలుగు దులిపింది సుజాతని, రమ.

'నీకు లేదు మీ అమ్మవాళ్ళకైనా వుండక్కర్లే బుద్ధి' కోపంగా అంది

'వాళ్ళ తప్పు కాదు రమా, నేనే ఒప్పుకున్నాను' బాగా ఆలోచించే ఈ నిర్ణయానికొచ్చాను, అని సుజాత చెప్పినప్పుడు రమ కళ్ళల్లో నీళ్ళు సుళ్ళు తిరిగాయి.

బావని చేసుకోవడం తప్పు కాకపోవచ్చు. కాని ఆత్మవంచన చేసుకుంది సుజాత. ఏదో భ్రమలో ఆవేశంలో పెళ్ళికి ఒప్పుకుంది. తీరా పెళ్ళయినాక ప్రతిదానికి గుర్తుకు వచ్చి పిచ్చిపిచ్చి ఆలోచనలతో మనస్సు పూర్తిగా పాడుచేసుకుంది. అదే రమ బాధ. నిజంగా మనస్ఫూర్తిగా సుజాత పెళ్ళికి ఒప్పుకుని వుండుంటే, ఆమె నిజంగా, ఆమె త్యాగానికి ప్రశంసించేదే, కాని ఆమెకు తెలుసు సుజాత తొందరపాటు. ఏదేమయితేనేమి? సుజాత అత్తగారింటికి (అక్కగారింటికి) తరలివెళ్ళింది కుడికాలు ముందు వేసి నడిచి యింట్లోకి అడుగుపెడుతున్న ఆమె ఎదురుగా రజని ఫోటో చూసి ఆగిపోయింది. ప్రతి చిన్నదానిలో అక్క అభిరుచి, అక్క నేర్పరితనము ప్రకటిమవుతుంటే చూచి భరించలేకపోయింది గారాలుపోయి, అల్లరిచేసి మొండిపట్టుపట్టి తమవెంట బయలుదేరిన చిట్టిని దగ్గరకు తీసుకుని స్వయంగా అన్నంపెట్టి, తాతయ్యబదులు తాను కథలుచెప్పి చిచ్చికొడ్తూ నిద్రపోయింతరవాత తాను నిద్రపోయేది. ఒక ప్రక్క బాబు మరోవక్క చిట్టి.

నీళ్ళకోసం వచ్చిన రఘు ఆ దృశ్యం చూసి క్షణకాలం నిశ్చలంగా నిల్చుండిపోయాడు. చాల బాధపడ్డాడు. సుజాతమీద అతని గుండె జాలితో నిండిపోయింది. అతను నీళ్ళ సంగతికూడ మర్చిపోయి బాధతో వెనుతిరిగి వెళ్ళిపోయాడు.

మనస్సు ఎన్నివిధాల వెక్కిరిస్తున్నా పైకి కనబడకుండా తనపని తను చేసుకుంటూ వెళ్తోంది సుజాత. చిట్టి మాటలు, అల్లరి ఆమె మనస్సును ఆకట్టుకున్న ప్రతిదానిలోను అక్కరూపం కనబడి తన సెకెండ్ హేండ్ జీవితానికి బాధపడడం మాత్రం ఆమె మానలేదు సాఫీగా వారంరోజులు గడిచిపోయాయి. ఈ వారంరోజులలో భర్తకి కావల్సిన వివ్వడమే తప్ప ఆమె అతనితో మాట్లాడలేదు తన బ్రతుకు అక్క పిల్లలతోనే గడుస్తే చాలనుకుంది, సుజాత. భర్త దగ్గరనుంచి ఏమి ఆశించలేదు ఎలాగయిన తన జీవితం గడుస్తేచాలని ఆమె కోరిక. ఆనాడు చిట్టిని కూర్చోపెట్టి కథలుచెప్పి నిద్రపుచ్చ ప్రయత్నిస్తోంది సుజాత గంట పదిఅవుతోంది రఘు ఇంకా యింటికి రాలేదు చిట్టి నిద్రపోయింది. పదకొండగంటలకి తూలుతూ వచ్చాడు రఘు. హడలిపోయింది సుజాత, భయంవేసింది కూడ. గజగజ వణికిపోయింది. సర్గానరి

# ఇప్పుడు
# ఎంత చక్కటి నునుపు!
# విలియమ్స్
# స్టెయిన్‌లెస్ స్టీలు బ్లేడుతో!

మీకుబాధకలిగించి, మీచర్మాన్నికోసి, మీఅహాన్ని దెబ్బతీసే బ్లేడులకు ఇకస్వస్తి చెప్పండి. ఇంతవరకూగడ్డం చేసుకోడం రోజూఒక పెద్దచెరదే.
ఇప్పుడు, క్రొత్తవిలియమ్స్ స్టెయిన్‌లెస్ స్టీలు బ్లేడుతో అలాకాదు. ఇక మీగడ్డం ఎప్పుడూనల్లగా వుండదు. గరుకుదనం, నాట్లు పడటం, బాధకలగటం ఇక జరగవు.
అవును, మళ్ళీ అతి చక్కటి నునుపు! విలియమ్స్ స్టెయిన్‌లెస్ స్టీలు బ్లేడుతో!




Creative Unit-544-Tel

బెడ్‌రూంలోకి వెళ్ళి తలుపులు మూసుకొన్నాడు రఘు. హృదయం బ్రద్దలయ్యేలా యేడ్చింది. ఎప్పుడు పడుకుందో మరి తెల్లవారేసరికి లేచింది. రఘు మామూలుగ లేచి తనపని తను చేసుకుని సుజాత వడ్డించింది తిని ఆఫీసుకు వెళ్ళిపోయాడు. సుజాత ఆ పూటకూడ అన్నం తినలేదు అక్క మరణానికి బావ దిగజారి పోవలసివస్తే, మరి తనని ఎందుకు పెళ్ళిచేసుకున్నట్టు? పిల్లల కోసమా?. యింక ఆలోచించలేకపోయింది

ఆరోజు సాయంత్రం పెందరాడే వచ్చేసాడు రఘు. అతనిచేతిలో ఒక నగలపెట్టె తెచ్చాడు. ప్రప్రధమంగా, సుజాతని ఆరోజు పలకరించాడు.

'సుజా!' బాబుని ఊయలలో ఊపుతున్న సుజాత 'ఏమి?'అన్నట్లు చూపింది.

'యిలా వస్తావా ఓసారి' అతని ప్రక్కగా వెళ్ళి నిల్చుంది

'ఈ నెక్‌లేస్ బాగుందా?' అట్టపెట్టె తెరిచి చూపాడు.

'బాగానే వుంది' ఆ నగపై ఆసక్తి లేనట్టుగా నిస్పృహగా యిచ్చింది జవాబు.

'పోని ఏ డిజైనైతే బాగుంటుందో చెప్పు' కుతూహలంగా అడిగాడు.

'నా కంత బాగా తెలియదు.'

'కాటలాగ్ తెప్పించనా'

'అసలిప్పుడు నాకు నగలెందుకు?'

'మరీ బావుంది ఎందుకేమిటి? పెట్టుకోడానికి.'

'అక్కవున్నాయిగా' వస్తున్న దుఃఖాన్ని ఆపుకొంటూ అంది.

'నీకంటూ ఏమీ అక్కరలేదా?'

'ఊహుఁ.. వద్దు... చిట్టికి కావలంటే ఏమయినా చేయించండి.'

'చిట్టికి చేయిస్తాన్లే ఈసారికి నువ్వు తీసుకో' ఆప్యాయంగా అన్నాడు.

'అయినా రజని అయితే నలుగురమ్మలక్కల నడిగి మంచి డిజైన్ సెలెక్ట్ చేయించుకుని యిప్పుడు వద్దన్నా అది తప్పక చేయించుకునేది నువ్వేమీ అసలు వద్దంటున్నావు.'

'......... ..'

'సరే నేనే ఏదో ఒకటి తెస్తాలే రేపు మావాళ్ళు ఎవరైనా తెస్తారు తీసుకో' అంటూ వెళ్ళిపోయాడు.

సుజాతకి ఒక్కక్షణం సంతోషం కలి

# సెకెండ్ హాండ్ జీవితం

గింది, తన ఫస్ట్ హాండ్‌లో ఒక నగ కొనుక్కోపోతున్నందుకు కాని ఆసంతోషం ఎంతోసేపుండలేదు. రాత్రి జరిగిన సంఘటన జ్ఞప్తికి వచ్చింది

మర్నాడు రఘు అన్నట్టుగానే ఒకతను వచ్చి అట్టపెట్టెనిచ్చి 'అయ్యగారు యింటిదగ్గిర యిచ్చి రమ్మన్నారు మీ సెలక్షన్ బాగుంది' అంటూ అందించాడు యాంత్రికంగా అందుకుంటూ అతనిని పరిశీలించింది గొప్పవాడిలానే ఉన్నాడు నగలషాపు గుమాస్తానేమో అనుకుంది. అతను వెళ్ళిపోతూ అన్నాడు, 'చూడండమ్మా అయ్యగారికి చెప్పి నా పని తొందరగా అయ్యేట్లు చూడండి. యింకో ఆఫీసరు యింట్లో యిప్పుడే యిచ్చి వచ్చాను యిదేమాదిరి నెక్‌లేస్, వస్తానమ్మా నమస్కారం' అంటూ నమస్కరిస్తూ వెళ్ళిపోయాడు. అచేతనంగా నిలబడిపోయింది సుజాత. ఏమిటిది ఆయన చేస్తున్నది? ఇది పుచ్చుకున్నది లంచమా? ఆలోచించలేక వెక్కెక్కి ఏడ్చింది.

చిట్టి స్కూలునుండి వచ్చింది సుజాత తనతో సరిగా మాట్లాడలేదు ఆమెలో మండుతున్న దావాగ్ని ఆ పసిపిల్ల వెంటబడి తిరుగుతున్నా పలకరించినా చల్లారలేదు పాలు త్రాగనని మారాం చేస్తున్న పాపని కోపం చల్లార్చుకోలేక కొట్టింది చిట్టి తట్టుకోలేక రాగాలు తీసింది తండ్రికి ఫిర్యాదు చేస్తానని బెదిరించింది. ప్రక్కింటి లక్ష్మి వచ్చింది.

'చిట్టి ఆడుకుందాం రావా.'

'ఊ...హుఁ...' ఏడుస్తూ జవాబిచ్చింది.

'మీ అమ్మ నిన్నెప్పుడు కొట్టలేదు కదూ, మీ పిన్ని చెడ్డది'

వినలేకపోయింది సుజాత. దిండులో తల దూర్చి విలపించింది. రఘు వచ్చిన సంగతి ఆమెకి తెలియదు సుజాత దుఃఖం అతని గుండెల్ని పిండేసింది.

'సుజా ఛ ఏమిటిది. ఏం జరిగింది? ఏమయ్యిందో నాకు సరిగ్గా చెప్పు' అంటూ తనవైపు తిప్పుకొన్నాడు.

'నిజంగా చెప్పాలా.'

'చెప్పు సుజా, నువ్వేమి చెప్పినా నాకు కోపం రాదు, చెప్పు.'

'మీరెందుకు? నిన్నరాత్రి త్రాగారు. యివాళ నగ పంపించారు ఎందుకు?'

'సుజా నీకు తెలీదా! అప్పుడప్పుడు పార్టీలకు వెళ్ళినప్పుడు త్రాగుతానని'

'ఊఁ.. హుఁ .'

'లంచం తీసుకుంటానని కూడ తెలీదా.'

తెలియదన్నట్లు తలాడించింది

'నీకు మీ అక్క ఎప్పుడు చెప్పలేదా.'

'చెప్పలేదం'ది సుజాత.

'సుజా! నీకు నిజం చెప్తున్నా నమ్ము నమ్మకపో నాకు ముందు దురలవాట్లు లేవు మీ అక్కకి నగలపిచ్చి నాగరికత పిచ్చి ఫ్యాషన్ ప్రాణం గొప్పతనం అవసరం నాతోటి ఆఫీసర్తో నేను చేయి కలపలేదని ఆయన నన్ను మార్చ ప్రయత్నించారు. ఆయన భార్యామణి ఆయనికి తగ్గదే. ఎక్కడలేని నగలు, గొప్ప నగలు తమదగ్గరున్నాయని చూపి మీ అక్కని రెచ్చగొట్టింది. నన్ను సాధించడం మొదలెట్టింది మీ అక్క. ఆలోచిస్తే కాలంతో అది ఎంత కామనో నా కర్మమైంది. ఆఖరికి ప్యూనుకి క్లర్కుకికూడ ఏదోవిధ గా అందుతునే వుంటుంది. నేనూ అలవాటు పడ్డాను. ఎన్నో పార్టీలకి డిన్నర్లకి వెళ్ళేవాళ్లము అందరూ డ్రింక్స్ పుచ్చుకుంటుంటే నేను మర్యాదగా పుచ్చుకొనేవాడ్ని అది మీ అక్కకు నామోషిగా అన్పించింది. తన భర్త అందరితో, తాగాలి లంచం పుచ్చుకోవాలి, అందరికన్నా ఎక్కువ నగలతో మంచి చీరలతో తన గొప్పతనాన్ని ప్రకటించుకోవాలి. ఇవి మీ అక్క ఆశయాలు కావచ్చు. నేనూ అలవాటుపడ్డాను కాని యింకొకటి. తనన్నది నేను చేయలేదు. నాకనిపించింది నేను చేసాను. నీకీ విషయాలు తెలుసునేమో అనే నేను అనుకున్నాను. ఎంతైనా ఆడవాళ్ళనోట్లో మాటలు నిలవవుగదా? అటువంటిది మీ అక్కదగ్గర నిర్బంధంటే ఆశ్చర్యంగా వుంది. సుజా! నన్ను క్షమించు ప్లీజ్ నీకీ విషయాలన్నీ తెల్సని నేనేమి చెప్ప ప్రయత్నించలేదు.

దుఃఖం తగ్గలేదు సరిగద ఉన్నతమయింది సుజాతకి.

తన బాధనంతా వెళ్ళగ్రక్కేసుకుంది. ఆఖరికి తన భర్తలోని అభిరుచులు అలవాట్లుకూడ సృష్టించిందే. ఇప్పుడు దానికన్నా అలవాటుపడాలి. ప్రతి కదలికలో

అక్కా, ప్రతివిషయంలో అక్క 'భగవాన్ నన్నెందుకు అక్కకి చెల్లెల్ని చేసావు?' విలపించి నీరసించిపోయింది సుజాత.

'లే సుజా! ఏడవకు నీ మనసుని నొప్పించిన పనులు సాధ్యమైనంతవరకు నేను చేయనులే. క్రమంగా మార ప్రయత్నిస్తాను. నువ్వు నా పిల్లలకోసంచేసిన మంచిలో, నా మంచికోసం కూడ నేను మారడం ఒక లెక్కకాదు. లేలే చిట్టికి ఏవో కొనాలన్నావు పద, ముఖం కడుక్కో' అన్నాడు రఘు.

రేపు చిట్టి పుట్టినరోజు మరి నిజంగా మారుతారా అన్నట్టు చూసింది.

'నమ్మ సుజా! నేను మరీ అంత చెడ్డవాడ్ని కాదులే, అసలు నిన్ను చేసుకోవాల్సిందిపోయి పొరపాటున మీ అక్కను చేసుకున్నాను అయినా నాకు తన అభిరుచులు తెలియలేదుగా. ఇదుగో ప్రామిస్‌చేస్తున్నా మార ప్రయత్నిస్తాను చాలా!' అన్నాడు ఆమె చేతిలో చేయి వేసి ఆప్యాయంగా, మెల్లిగా నొక్కుతూ సుజాత దుఃఖం తక్షణం ఎగిరిపోయింది. లేచి తొందరగా ముస్తాబైంది. రఘుపట్ల సుజాతకు ఆరాధన క్షణక్షణానికి నిండి పోతుంది.

'ఇక వెళ్దామా!' అంటూ వచ్చిన సుజా తని చూచి తృప్తిగా నవ్వుకొంటూ ఆమె వంక చూసాడు తెల్లని కాశ్మీర్ సిల్కుచీర తెల్లటి జాకెట్, మెళ్ళో ముత్యాలు, జడలో స్వచ్ఛమైన మల్లెపూలు. నిజంగా స్వచ్ఛమైన మల్లెలాగానేవుంది తను కూడ. ఆమె రూపు చూపు రఘుని మత్తెక్కించాయి అతను, సుజాత పెదాలని పవిత్రం చేసాడు. ఆమె మనస్సు మయూర నాట్యం చేసింది. కాని మరుక్షణమే ఆమె తలలోని పూలుకూడ సెకెండ్‌హాండ్ అని గుర్తొచ్చి తన ఉత్సాహాన్ని చప్పగా చల్లార్చింది. రజనికి తెచ్చిపెట్టిన ఆ పూలు రఘు తనకి పెట్టుకొమ్మని యిచ్చాడు

రఘు ఉత్సాహంగా చిట్టికి అన్ని కొన్నాడు.

చిన్న ముత్యపు ఉంగరం కొని సుజాత వేలికి తొడిగాడు.

'సుజా! భయపడకు యిది నా స్వార్జితం లోనిదే!' అంటూ చిన్నగా నవ్వాడు

రాత్రి నిద్రలో సుజాత కలవరించింది.

'అక్కా నాది సెకెండ్‌హాండ్ బ్రతుకు కదూ! నాకు సెకెండ్‌హాండ్ భర్త కదూ! నాకు సెకెండ్‌హాండ్ పిల్లలు కదూ! అయినా ఫరవాలేదక్కా. వాళ్ళని నేను బాగ చూసుకుంటాను. నాకు వాళ్ళే కావాలి.

బావ మంచివారు ... నీవెందుకక్కా ... ఆయనని అలా మార్చావు. నేను మళ్ళీ బావని ఫస్టుహాండుగా మారుస్తానుండు. ఇంకమీదట నాకు సెకెండ్ వద్దు. అన్ని మారుస్తా. క్రొత్తగచేస్తా సెకెండ్‌హాండ్ లేదక్కా. అన్ని మార్చేస్తా నా బావని కూడ' అంటూ పిచ్చిగా ఏదో మాట్లాడుతూనే వుంది. రఘుకి కళ్ళలో నీళ్ళు తిరిగాయి. ఆమె బాధ అర్ధమైందతనికి. అతనికి ఆమెమీద బాధతోపాటు ప్రేమకూడ పెరిగింది. తలని నిమురుతూ,

'నేను నీకు అండనే సుజా అన్నీ మార్చేయి, సెకెండ్‌హాండ్ వద్దు సెకెండ్‌హాండ్‌వద్దు' మెత్తగా ఆమె నుదుటిమీద ముద్దుపెట్టుకుంటూ గొణిగాడు రఘు. ●





'ప్రేమ పతులు'లో జయకుమారి, కృష్ణంరాజు.



'బంగారుబాబు'లో వాణిశ్రీ

# సినిమా

## కోడెనాగు

కౌముదీ అధినేత, 'ఊరికి వుపకారి' చిత్రాన్ని సమర్పించిన నిర్మాత ఎం ఎస్ రెడ్డి ఫిబ్రవరిలో కొత్త చిత్రాన్ని ప్రారంభించ బోతున్నారు ఈ చిత్రానికి 'కోడెనాగు' అని పేరుపెట్టారు

ఈ కథను కొనడానికి తెలుగు నిర్మాత లనేకులు తహతహ లాడారు చివరకు ఎం ఎస్ రెడ్డికి యీ కథ దొరికింది

*హీరో కావాలి*

'కోడెనాగు' చిత్రాన్ని కె ఎస్ ప్రకాశ రావు డైరెక్ట్ చేస్తారు

ఈ చిత్రంలోని హీరో పాత్రకు కొత్త యువకుణ్ణి పెట్టడం సమంజసం అన్న నిర్ణయానికి వచ్చారు, నిర్మాత ఎం ఎస్. రెడ్డి, దర్శకుడు కె ఎస్, ప్రకాశ్రావు

అందగాడు, నాటకానుభవం వున్నవాడు, సినిమాల్లో నటించాలన్న అభిలాషగొన్నవాడు తన్ను స్వయంగా వచ్చి నెం 10, డాక్టరు నాయరు రోడ్డులోని ఆఫీసులో కలవవచ్చు అనే పిలుపును, అందిస్తున్నారు, నిర్మాత ఎం ఎస్ రెడ్డి

## స్నేహానికి విలువనిచ్చే నాయకుడు

'మా చిత్ర కథానాయకుడు, శోభన్ బాబు' అన్నారు 'కాలం మారింది' నిర్మాత వాశిరాజు ప్రకాశం

'మా యిద్దరిదీ ఏడు సంవత్సరాల స్నేహం ఎప్పటికీ చెరగని అనుభంధం. నాకు పరిచయం ఏర్పడిన నాడు ఎలా వున్నాడో, మేటినాయకుడైన తర్వాతకూడా నాతో అలాగే వున్నాడు నా మొదటి చిత్రానికి అతగాడు ఎంతో సహాయం చేశాడు అది నేను మరువగలనా ?' అంటాడు ఒక ప్రయోజనాత్మక చిత్రాన్ని అందించిన ప్రకాశం

'మేము ఎన్ని చిత్రాలు నిర్మించినా, అన్నిటా శోభన్ తప్ప మరొకరికి ఛాన్సు



*కళ్ల మిరిమిట్లు గొల్పుతున్న ఈ అమ్మాయి తారకాదు, మోడల్ సుందరి ఫెలిసిటీ డెవాన్ షైర్*

వుండదు. మా రెండవ చిత్రంలో నటించడానికి ఆయన అంగీకరించడం, నా అదృష్టం. ఇంత బిజీగా వుండికూడా, నాకు కాల్‌షీట్లు యిస్తాను అన్నారు అంటే, నాపైన ఆయనకున్న మంచి అభిప్రాయం అని చెప్పక తప్పదు. అలాగే నాయిక పాత్రధారిణి శారద, దర్శకత్వం నిర్వహించే విశ్వనాథ్ గార్లు నాకు దొరకడం పెద్ద యస్సెట్ అని భావిస్తున్నాను,' అన్నారు వాశిరాజు.

'నాకు ఎప్పటికప్పుడు ప్రోత్సాహాన్ని యిస్తూ, నాలో నూతన వుత్సాహాన్ని కలిగిస్తూ, నేనుండ జంకు ఏల? అని ధైర్యం యిస్తూవున్న లక్ష్మీ ఫిలింస్ శివరామకృష్ణయ్యగారికి ఎంతో ఋణపడి యున్నాను. దానిని ఎలా తీర్చగలను?' అంటాడు పత్రికా రచయిత ప్రకాశం.

## మమతకు తమిళ డిమాండ్

జోతీ శేఖర్‌బాబు కథవ్రాసి, కృష్ణ కిశోర్ ప్రొడక్షన్స్ పేరిట నిర్మిస్తున్న 'మమత' చిత్రం షూటింగు దాదాపు

# సినిమా

పూర్తిగావచ్చింది. కృష్ణ, జమున, కృష్ణంరాజు, సత్యనారాయణ ముఖ్యపాత్రలను పోషిస్తున్న యీ చిత్రానికి సి. చంద్రశేఖరరెడ్డి దర్శకుడు.

'మమత' రషస్‌ని తిలకించిన ఒక ప్రముఖనటి, ఆ కథను తమిళంలో నిర్మించే హక్కులను తనకు యివ్వవలసినదిగా, జోతీ శేఖర్‌బాబును కోరింది. ఆ నటి ఎవరో మీ వూహకు అందుతుంది అనుకుంటా. ఆమె కొన్ని తెలుగు సినిమాల్లో నాయిక వేషం ధరించియుంది.

## 9 రీళ్లు అయిన డి. వి. ఎస్. చిత్రం

జనవరిలో జరిపిన షెడ్యూలులో డి.వి.ఎస్. ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న చిత్రం 9 రీళ్లు వచ్చింది అని నిర్మాత డి. వి. ఎస్. రాజు ద్వారా తెలుసుకున్నాను. ఈ చిత్రానికి సి. ఎస్. రావ్ దర్శకుడు.



'తాతా—మనవడు'లో సత్యనారాయణ, రాజసులోచన.

రామారావు పాత్ర

ఈ చిత్రంలో 'నటరత్న' రామారావు వకీలు పాత్రను పోషిస్తున్నారు. ఇదొక వుదాత్తమైన పాత్ర. ఈ పాత్రను ప్రతిభావంతంగా పోషిస్తున్నారు, రామారావు. ఆయనకు భార్యగా నటించే జమున పాత్ర కూడా ప్రేక్షకుల సానుభూతిని పొందే పాత్రగా వుంది. నాయకీ, నాయకులు పోటాపోటీగా నటిస్తున్నారు.

అప్పుడే ఎలా తెలిసింది? అని మీరు అడగొచ్చు. సెట్లో వాళ్లిద్దరూ పాత్ర పట్ల తీసుకుంటున్న శ్రద్ధ, శ్రమనుచూచి వ్రాయగలుగుతున్నాను.

**ఉత్తమ అభిరుచి:**

ఉత్తమ అభిరుచివున్న నిర్మాతల్లో డి. వి. ఎస్. రాజు ఒకరు. ఆయన సినిమాలను పరికిస్తే, నేను చెప్పినమాటకు ఓటు తప్పక లభిస్తుంది. మంచి కథకోసం ఆరాటపడే వ్యక్తిగాబట్టే, ఆయన చిత్రాలకు ప్రజాదరణ లభిస్తూవుంది.

## ప్రేమపక్షులు అయిపోయింది!

ఉషశ్రీ ప్రొడక్షన్స్ నిర్మించే నాలుగవ చిత్రం యిది. షూటింగు అయిపోయింది.

కథ, సినిమా అనువరణ, దర్శకత్వం— ఈ మూడు బాధ్యతలను నిర్మాత చిన్నపరెడ్డి నిర్వహించాడు.

తను డైరెక్ట్ చేసిన మొదటి చిత్రంలోనే కథానాయకుడి పాత్రను, ఒక కొత్త హీరోచేత వేయించాడు. మొదట్లోనే మొండి ధైర్యం అయననది?


'హీరో పై మీ అభిప్రాయం ఏమిటి?' అని చిన్నపరెడ్డిని అడిగాను. 'మొదటి చిత్రంలో యీ పాత్రం చేసివుంటాడనుకుంటాను యిప్పటి కథానాయకుడు' అన్నారు.

'నాకు 'ప్రేమపక్షులు' నిరాశను కలిగించదు. హీరోకి పెద్ద పేరు రాదు', అని తన నిశ్చితాభిప్రాయంగా చెప్పుకొచ్చాడు, రెడ్డి.


'ప్రేమపక్షులు' చిత్రానికి మోదుకూరి జాన్సన్ మాటలను, అశ్వద్ధామ సంగీతాన్ని

# రామనాథన్ క్రిష్ణన్ కి ప్రియమైన కాఫీ :

# నెస్‌కాఫే !



"ఉత్తేజ కల్పనకు
దక్షిణాది కాఫీ
గింజలతో
తయారయిన
కాఫీకి దీటులేదు.
నా కాఫీ మోస్తరు...
నెస్‌కాఫే."



అతనికి తెలుసు కాఫీకి అలవడినవారికి తెలిసినట్టు. ఇతర ఇన్‌స్టంట్ కాఫీలన్నిటికన్న నెస్‌కాఫే విశిష్టమని. దానిని ప్రత్యేకం తనవంటి కాఫీ కాముకులకోసం తయారు చేశారని అత్యుత్తమమయి 100% పరిశుద్ధమయిన దక్షిణాది కాఫీ గింజలతో.




## నెస్‌కాఫే

నెస్‌కాఫే మిక్కిలి ప్రియమైనవారికి అత్యంత ప్రియమైనది

ACIL-90(2) 233 TEL

సమకూర్చారు. మహదేవ్ ఛాయను నిర్వహించారు. ముఖ్యపాత్రలను చంద్రకళ, కృష్ణకుమారి, జయకుమారి, కృష్ణంరాజు, సత్యనారాయణ, రేలంగి పోషించారు. అనిల్ ప్రభాస్ విడుదల.

*నాలుగు చిత్రాల దర్శకుడు!*

'ప్రేమపక్షులు' చిత్రం యొక్క రష్‌ని పరిశ్రమలో కొంతమంది చూశారు. వారందరూ అన్నమాట ఒక్కటే. 'చిన్నపరెడ్డి యింత గొప్పవాడా,' అన్నారు. వారి ప్రశంస వృధాపోలేదు. నాలుగు చిత్రాలకు దర్శకత్వం నెరపే అవకాశం చిన్నపరెడ్డికి లభించింది.

## పుష్పాంజలి పిక్చర్స్!

మద్రాసులో వెలసిన మరొక నూతన నిర్మాణ సంస్థయిది. దీనికి ఇన్నారెడ్డి అధినేత. ఈయన ఫిబ్రవరి 28 న ఒక చిత్రాన్ని ప్రారంభించదలిచారు, చిన్నపరెడ్డి దర్శకత్వంలో.

*ప్రకాష్-చంద్రకళ!*

ఈ చిత్రంలో కూడా ప్రకాష్, చంద్రకళ జంటగా నటిస్తారు. కథను ఉషశ్రీ వ్రాయ, సంగీతాన్ని అశ్వద్ధామ సమకూర్చ, ఛాయను కన్నప్ప, కళను సూరన్న నిర్వహిస్తారు. ఈ చిత్రంలో సత్యనారాయణ, రాజసులోచన, రాజబాబు ముఖ్యపాత్రలను పోషిస్తారు.

# సినిమా

## సాంధ్యశ్రీ ప్రొడక్షన్స్!

ఉషశ్రీ అధినేత చిన్నపరెడ్డికి దర్శకత్వ బాధ్యతను అప్పగించిన మరొక వ్యక్తి స్థాపించిన సంస్థ యిది. అతగాడి పేరు త్రినాథరావు.

ఈ మనిషి గత అయిదేండ్ల నుండి నిర్మాణ నిర్వాహకుడిగా పెద్ద సంస్థలందు పనిచేసి, నిర్మాణంలోని మంచి, చెడులను జీర్ణించుకుని యున్నారు. ఎంతో కాలంగా సినిమా తీయాలన్న అతడి తలంపు, యిప్పుడు యీడేరింది.

*హీరోగా ప్రకాష్!*

ఈ చిత్రంలో కూడా హీరోగా ప్రకాష్ నటిస్తారు. ఆయనతో చంద్రకళ, విజయలలిత, రాజబాబు, సత్యనారాయణ వుండగలరని, నిర్మాత త్రినాధరావు చెప్పారు. కథ, మాటలను మోదుకూరి జాన్సన్ వ్రాస్తారట.

ఇన్నారెడ్డి షూటింగు అయిన వెంటనే, సాంధ్యశ్రీ పని ప్రారంభం అవుతుంది, అన్నారు దర్శకుడు చిన్నపరెడ్డి.

మరి రెండు చిత్రాలు ఎవరెవరివి? చెప్పగలరా? అన్నాను. ఒకటి ఉషశ్రీది, మరొకటి 'భక్తపోతన' విశ్వేశ్వరరావుది, అని చెప్పారు, 'ప్రేమపక్షులు' డైరెక్టర్.



'శారద'లో శారద, శోభన్ బాబు.

## రామారావు ఇంట రోజుకొక నిర్మాత

'బడిపంతులు', 'డబ్బుకు లోకం దాసోహం', చిత్రాల్లో నటరత్న నటనకు ప్రజలు ప్రశంసా వర్షం కురిపించారు. రెండూ వెరైటీ పాత్రలు ఆయనవి. రెండింటినీ వైవిధ్యమైన నటనా వైదుష్యంతో పోషించారు.

ఇప్పుడు నందమూరి వారియింట రోజాకొక నిర్మాత కనిపిస్తున్నారు. మున్ముందు ఎన్టీరామారావు అంగీకరించే ప్రతి చిత్రంలో ఆయన పాత్రలో ప్రత్యేకత వుంటుంది. కథను ఒకటికి పదిసార్లు విని, ప్రత్యేకత వుంటేనే ఒప్పుకుంటున్నారు, రామారావు.

1973 లో నటరత్న చిత్రాలు కనీసం తొమ్మిదయినా విడుదలవుతాయి. ఈ తొమ్మిదీ విజయాన్ని సాధించి తీరుతాయి. కథలో దమ్ము వుండడంవల్ల, ఆయన పాత్రలో స్పెషాలిటి వుండడంవల్ల, నేను యింత ధైర్యంగా చెప్పగలుగుతున్నాను.

*భానుమతి చిత్రంలో రామారావు!*

అసాధారణ ప్రజ్ఞావంతురాలు, అసమాన నటనా ధురీణురాలు అయిన భానుమతి త్వరలో నిర్మించబోయే చిత్రంలో ఎన్టీరామారావు నాయకపాత్రను పోషిస్తారట.

'వివాహబంధం' తర్వాత వీరిద్దరూ కలిసి నటించే చిత్రం యిదే గావచ్చు.

*మరో రెండు...*

ఎన్టీఆర్— భానుమతి కాంబినేషన్‌లో మరో రెండు చిత్రాలు వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఆ రెండూ కూడా పెద్ద సంస్థలే. వచ్చేవారం మిగతా వివరాలను తెలుపుతాను.

## బంగారు మనిషి

'బడిపంతులు' చిత్రంలో బంగారం లాంటి నటనతో ఆ చిత్రవిజయానికి కారకుడైన 'నటరత్న' రామారావుతో త్రివేణీ ప్రొడక్షన్స్ తలపెట్టిన ద్వితీయ చిత్రమే 'బంగారు మనిషి.'

'బడిపంతులు' చిత్రం నాలుగురీళ్ళు అయినదాది, అది తప్పక విజయం చేకూరు

స్తుంది అన్న నమ్మకం వుండేది, నిర్మాత పేర్రాజుకు. ఆత్మవిశ్వాసం కన్నా మించిన అభిప్రాయం మరొకటి దొరకదు. ఆయన అనుకున్నట్టే చిత్రం ఆర్థిక విజయంతో బాటు, బ్యానర్ వేల్యూని తెచ్చిపెట్టింది.

'బంగారు మనిషి' చిత్రానికి మోదుకూరి జాన్సన్ రచయిత. పి. చంద్రశేఖరరెడ్డి దర్శకుడు.

కృషివేసిన మేలు,

కృషిసలిపిన ప్రతివ్యక్తి, దాని ఫలితాన్ని అనుభవించకపోడు. అలా కష్టించి, స్వయం ప్రతిభను చూపించి పైకి వచ్చినవాడే, దర్శకుడు చంద్రశేఖరరెడ్డి.

ఇప్పుడాయన మమత, స్నేహబంధం, తల్లీ–కొడుకులు చిత్రాలకు దర్శకత్వం వహిస్తున్నారు.

త్రివేణి, నందినీ, పద్మాలయా నిర్మించ బోయే చిత్రాలకు ఈయనే దర్శకుడు.

వీరి గురువు లెవరనుకున్నారు? ఆదుర్తి సుబ్బారావు, వీరమాచనేని మధుసూదన రావుగార్లు. వారి శిష్యరికం రెడ్డిని ఎంత వాడ్ని చేసింది ?

# సినిమా

## మేమూ మనుష్యులమే!

నటి వాసంతి, నిర్మిస్తున్న రెండవ చిత్రానికి ఈ పేరు పెట్టడం జరిగింది 'మనదంతా ఒకే కులం మనందరికీ ఒకే న్యాయం' అన్నదే ఈ కథలోని ముఖ్య అంశం

ఈ కథను తమిళంలో కె ఎస్ గోపాల క్రిష్ణన్ నిర్మించారు, ' కురత్తిమగన్' పేరిట తమిళనాట విజయవంతంగా ప్రదర్శింపబడింది. ఆ కథ యొక్క తెలుగురూపమే 'మేమూ మనుష్యులమే' చిత్రం ఈ చిత్రానికి కె బాపయ్య దర్శకుడు

బాపయ్య మీకు తెలుసు ? 'ద్రోహి' చిత్రంలో దర్శకుడిగా మంచిపేరును బడసిన వ్యక్తి ఆయన దర్శకత్వం వహిస్తున్న రెండవ చిత్రం యిది ఈ చిత్రానికి పిని శెట్టి మాటలను, విశ్వనాథన్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు!

*జగ్గయ్యా - జమున*

'మేమూ—మనుష్యులమే' చిత్రంలో జమున, జగ్గయ్య, కృష్ణంరాజు, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, చంద్రమోహన్, ప్రమీల, పుష్పలత ముఖ్యపాత్రధారులు చిత్రం పదిరోజుల్లో వచ్చింది

## పసి హృదయాలు

నవచిత్ర ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న సాంఘిక చిత్రానికి 'పసి హృదయాలు' అన్న పేరును స్థిరపరిచారు, దర్శకుడు ఎం మల్లికార్జునరావు

విభిన్న మనస్తత్వాలు కలిగిన స్త్రీ, పురుషుల మధ్య ఏర్పడిన విచిత్ర మమతానుబంధాల రూపకల్పనయే యీ చిత్ర కథ కథను తమిళ రచయిత గుహనాథన్ వ్రాయ మాటలను రాజశ్రీ రచించారు ఈ చిత్రానికి ప్రకాష్ ఛాయను ప్రకాశం కూర్పును, కళాకార్ కళను, జి కె వెంకటేష్ సంగీతాన్ని నిర్వహిస్తున్నారు

*నవయుగ విడుదల!*

'పసి హృదయాలు' చిత్రానికి అనిల్ ప్రభాస్ ఎంటర్ ప్రైసెస్ వారు సోల్ డిస్ట్రిబ్యూటర్స్ ఈ చిత్రంలో కృష్ణ, జమున, రామకృష్ణ, చంద్రకళ, అల్లు రామలింగయ్య, నిర్మల, కె వి చలం, సునందిని, మాష్టర్ రాము, బేబీ సుమతి ముఖ్య పాత్రధారులు ఇప్పటికే ఆరు పాటలు రికార్డు చెయ్యబడ్డాయి అయిదింటిని చిత్రీకరించడం జరిగింది

కృష్ణది మామూలు పాత్రకాదు యాక్టింగ్‌కి ఎంతో స్కోపు వున్న పాత్ర యిది ఎంతో బాగా చేస్తున్నారు ఆయన, అన్నారు ఎం మల్లికార్జునరావు

## సినిమా నటి కన్నీటి విన్నపం

వాణి ఓ పెద్ద సినిమానటి ఎప్పుడూ బిజీగావుండే వాణి ఆనాడు తీరికచేసుకొని షాపింగుకు వెళ్తుంది మావయ్య జగన్నాథంతో ఆవిడ రాకను గమనించిన కొందరు లోపలున్న వాణి బయటికి రావాలి రావాలి అంటూ అరుస్తూ, రాకపోయేసరికి రాళ్ళు విసరడం మొదలెట్టారు అందులో ఒక రాయి వాణి నుదుటికి తగిలింది వాణి ఇక ఆగలేక జగన్నాథం వద్దని వారిస్తున్నా జనం ఎదుటికొచ్చి నిలబడి 'ఏం ఆపేశారు ? కొట్టండి' అంది రుద్ధకంఠంతో

'ఏయ్ వాణీ నన్ను పెళ్ళిచేసుకో నేను సుఖపెడతా అని ఒక ప్రబుద్ధుడంటే, 'దానికి సినిమాలో రోజుకొక పెళ్లిరా నిన్నెందుకు చేసుకుంటుంది?'అని మరొకడు, 'అసలు చేసుకునేవాడు దొరకొద్దూ' అని ఎవడిష్టం వచ్చినట్టు వాడు వాణి మనస్సు కష్టపడే విధంగా పరిహసించసాగారు

అసలే సినిమాకు స్వస్తిచెప్పి స్వేచ్ఛగా జీవించాలని భావిస్తున్న వాణికి వారన్న మాటలు శూలాల్లా గుచ్చుకొన్నాయి బరువైన హృదయంతో బాధగా ఇలా అంది 'మీరు చూపించిన అభిమానానికి ఆనందిస్తున్నాను నాలాగే మీ అక్కకో, చెల్లెలుకో పెళ్ళి కాకపోతే, పదిమంది ఇలాగే కాకుల్లా పొడుస్తుంటే మీరెంత బాధ పడతారో ఒక్కసారి ఆలోచించండి '

సినిమా తారల జీవితం పూల పాన్పు కాదు ఎన్నో అవమానాలకు, అభియోగాలకు గురికావాలి, అభిమానాన్ని చంపుకొని కొన్ని సమయాల్లో అపహాస్యం పాలు కావాలి అన్న సత్యాన్ని వాణికి సంభవించిన పై సంఘటన గట్టి పరుస్తుంది ఇలాంటి సన్నివేశాన్ని తన చిత్రం 'బంగారు బాబు' లో సృష్టించి సహేతుకంగా నిరూపించిన దర్శకులు రాజేంద్రప్రసాద్ అభినంద



'మల్లమ్మకథ'లో శారద, కృష్ణ.

సీయులు.

తినబోతూ రుచి అడుగనేల? మీరే చూస్తారుగా వాణిగా వాణిశ్రీ ఎంత హుందాగా, భావగర్భితంగా నటించిందన్న నిజాన్ని.

జగన్నాథంగా నాగభూషణం నటించిన ఈ చిత్రం జగపతి ఆర్టు పిక్చర్సు వారి కొత్త చిత్రం 'బంగారు బాబు.' అన్నపూర్ణా ఫిలింస్ విడుదలచేసే ఈ చిత్రానికి నిర్మాత, దర్శకుడు వి బి. రాజేంద్రప్రసాద్. రమణీయంగా నిర్మింపబడిన ఈ రంగుల చిత్రానికి మహదేవన్ సంగీతాన్ని, సెంకటరత్నం ఛాయాగ్రహణాన్ని, ఆత్రేయ మాటలను, కళను కృష్ణారావు, కూర్పును సంజీవి నిర్వహించారు.

వాణిశ్రీకి జంటగా అక్కినేని, జగ్గయ్యకు జంటగా జయంతి, రాజబాబుకు జంటగా రమాప్రభ నటించారు.

## తాతా—మనవడులో
## రంగారావు

ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్ నిర్మించిన సందేశాత్మక చిత్రమే 'తాతా—మనవడు'. కథ, మాటలు, సినిమా అనుకరణతోబాటు దర్శకత్వం కూడా చేపట్టారు, దాసరి నారాయణరావు.

'మీ చిత్రంలో రంగారావు ధరించిన పాత్రను గూర్చి చెప్పగలరా?' అని అడిగాను.

'తాతా – మనవడు' చిత్రానికి ఆయన పాత్ర మూలస్తంభం లాంటిది. తన కొడుకు చదివి, డాక్టర్‌పట్టం పుచ్చుకొని, తన గ్రామ ప్రజలకు వైద్యసేవ చేసి, వృద్ధ రిస్తాడన్న నమ్మకంతో రాత్రనక, పగలనక కష్టించి, అప్పుచేసి, డబ్బును పంపిస్తే, కుమారుడు తల్లి, దండ్రులు కట్టుకున్న ఆశల్లో దుమ్ముపోసి, వాళ్ళను వంచిస్తాడు. వంచించబడిన తండ్రిగా రంగారావు ఆ పాత్రలో జీవించారు,' అన్నారు దర్శకుడు నారాయణరావు

'కథను విన్న నిర్మాత రాఘవ నువ్వే డైరెక్టరివి అన్నప్పుడు; కాస్త భయం, జాస్తి ఆనందం ఏర్పడ్డాయి. నాపై పెట్టిన బాధ్యతను సక్రమంగా నెరవేర్చాను అని నేను నమ్ముతున్నాను. అది నిజమా కాదా అని చెప్పవలసింది ప్రేక్షకులు,' అంటారు కథకుడు దాసరి.

ఈ చిత్రం తారకరామా ద్వారా విడుదల అవుతుంది.

—శ్రీనివాస్ ●

# ఒక వారం విపరీతం ఫాలాక్షుడు

## మాతృహంతకి

ఓసూరుకు చెందిన ఎచ్చం పట్టి గ్రామవాసి 50 ఏళ్ల చిన్నతాయి కూతురు 25 ఏళ్ల పాప్పాతి అనే ఆమె తన భర్తతో పోట్లాడి, వేరుపడి, శాశ్వతంగా పుట్టింటికి వచ్చేసి, తల్లితో వుంటూ, అంతతో ఆగక, సేన నూరుకు చెందిన మునుసామి అనే అతనితో రహస్య ప్రేమాయణాన్ని పెంచుకుని, ఆనక దాన్ని హాయిగా బహిరంగ పరచుకుందట మునుసామి నేరుగా ఆమె యింటికి రావడాన్ని చూసిన ఆమెతల్లి చిన్నతాయి కూతురును అభ్యంతరం పెట్టిందట దాంతో పాప్పాతికికోపం వచ్చి, తన తల్లి సిగ తరగ బుచ్చుకుని, శక్తికొద్దీ గోడకేసి బాదిందట ఆ దెబ్బకు చిన్న తాయి తల పగిలి చని పోయిందట. ఈ మాతృ హంతకిని పోలీసులు అరెస్టు చేశారట. చట్టం ఏ శిక్షవిధించగలదు!




## హాస్టల్ రూములో ఆత్మహత్య

చిదంబరం అణ్ణామలై విశ్వవిద్యాలయంలో ఎమ్మెస్సీ చదువుతూ, హాస్టల్లో వుంటున్న హరిశ్చంద్రన్ అనే యువ కుడు విషం తాగి, ఆ బాధ భరించ లేక, రూములోనే కేకలు వేస్తుంటే, తోటి విద్యార్థులు ఆ రూము తలుపు పగలేసి, చూశారట వైద్య సహాయం అందేలోగానే హరిశ్చంద్రన్ చనిపోయాడట ఆతని జేబులో దొరికిన వుత్తరంలో ''పాపానికి మరణమే సరియైన మందు'' అని వుందట పోలీసులు విచారణ జరిపి, హరిశ్చంద్రన్ తలిదండ్రులాతన్ని యిష్టం లేని పెళ్ళికి ఒప్పుకోమని బలవంతం చేశారని, అకారణంగా, ఆత్మహత్య చేసుకున్నాడనీ తేల్చారట

## అక్రమసంబంధం-ఆత్మహత్య

కృష్ణగిరికి చెందిన పరసూరులో నందీగౌడరు కూతురు 22 ఏళ్ళ కమల తనభర్తతో పోట్లాడి ఆంధ్రప్రదేశ్ కుప్పం నుంచి పుట్టింటికి వచ్చి తన తండ్రితోనే వుంటూ, ఆ వూళ్లోనే కూలీపని చేస్తుకుంటున్న చెన్నయ్యనాయుడు అనే అతనితో ప్రేమను పెంచుకుని, సంబంధం పెట్టుకుందట ఈ విషయం వూరి పెద్దలకు తెలిసి, వారు ఆ యిద్దర్నీ మందలించేసరికి, మనస్సు విరిగి, పొలానికి వెళ్ళి అక్కడ విషం తాగి, ఒకర్నొకరు గట్టిగా కౌగలించుకుని అదే పోజులో ప్రాణాలొదిలేశారట తెల్లారి ఆ రెండు శవాలనూ వూరు చూసిందట.

* * *

మధురకు చెందిన రత్నపురంలో శివకుమారుకూ జూలానగరుకు చెందిన రాజామణి అనే ఆమెకూ రహస్య అక్రమసంబంధం వుందట ఈ సంబంధం వివాహానికి దారితీయనందువల్ల, ఒకరినొకరు వదలి జీవించలేనందువల్ల, యిద్దరూ కలిసి, విషం తాగి ఆత్మహత్య చేసుకున్నారట — నాచురల్!




## పేరంటంలో పోట్లాట

తమిళనాడు తిరుప్పువనంకు చెందిన వేలాంగుడి గ్రామవాసి నాగుపండితుడు అనే ఆతని భార్య పుష్పం తన చిన్నత్త గారింటికి పండుగనాడు వెళ్ళిందట అక్కడి పేరంటంలో ఏదో పోట్లాట వచ్చేసరికి పుష్పం తన చిన్నత్త భాగ్యాన్ని అవమానపరచి, దిగ్గున లేచి వెళ్ళిపోయిందట దాంతో భాగ్యానికి కోపం వచ్చి తన ముగ్గురు కొడుకులు కరుపయ్య, నాగలింగం, వారణన్‌లను తీసుకుని ఆమెను వెంబడించి నడి రోడ్డుమీద పొడిచి పారిపోయిందట. పుష్పం ప్రమాద స్థితిలో ఆసుపత్రిలో వున్నదట

* * *


మనం సిగరెట్టు కాల్చకపోయినా, మన ప్రక్కన కాల్చేవారుంటే, ఆ పొగ మనం పీల్చడం వల్ల మనకు కూడా కొన్ని వ్యాధులు వస్తాయట. సిగరెట్టు పొగని పీల్చేవారికి కూడా, కాల్చేవారితో పాటు రోగాలు వస్తా



యని, తస్మాత్‌జాగ్రత్తనీ అమెరికా వైద్యశాఖకు చెందిన డాక్టర్ డోనాల్డ్‌డ్యూక్ వో అమెరికన్ మెడికల్ ఎసోసియేషను జర్నలులో రాశారట — చదువరీ! నీవు సిగరెట్టు కాల్చినచో, నీ ధర్మపత్నికికూడా ఆ జబ్బు వచ్చునట —దట్సు వై ఏ వైఫ్ జే నర్ధాంగి!

## శరీరంలోని ఉష్ణం

మానవ దేహం నుంచి చాలా నికార్సయిన వుష్ణం పుడుతుందనీ, అలా వెలువడిన వుష్ణాన్ని సద్వినియోగ పరుచవచ్చునీ, వోఅమెరికన్ కాలేజీ వుద్యాటించడమేగాక, నిరూపించిందట కూడా ఆ కళాశాలలోని విద్యార్థి విద్యార్థినుల, ఉపాధ్యాయుల శరీరాల నుంచి వెలువడే వుష్ణాన్ని వో ప్రక్రియ ద్వారా సేకరించి, దానితోనే ఆ కళాశాలలోని కొన్ని గదులు వేడిగా వుండేలా ఎంచక్కా చేస్తున్నారట — వోంశాంతి శ్శాంతి శ్శాం.......


కార్య సాధకులకు
సంతృప్తి
SCISSORS
అమోఘమైన రుచితో
సిజర్స్ ఎల్లప్పుడూ సంతృప్తినిస్తుంది
75
10

ప్రాకారం గుళ్ళూ గోపురాలూ తిర గొచ్చు. పైవాళ్ళ కూడా వున్నారన్న ఆలోచన వుండాలికదా' అన్నాడు స్టూడెంట్సులో ఒకడు.

'అంత ఆలోచన మాకు లేకపోలేదు గాని, ఆగుళ్ళోవాళ్ళకి వుండొద్దు టండీ? ఇదేమన్నా మన యిల్లా యిష్టప్రకారం జరగటానికి?'

'జరక్కపోతే మానుకుని వచ్చెయ్యాలి.'

'ఇంత కష్టపడి ప్రోగ్రాం ఏర్పాటు చేసుకుని మానుకోవటానికి మాకేం పట్టిం దండీ?'

ఇలా వాగ్వివాదం పెరిగేలావుంది.

కండక్టర్ వాళ్ళకి సర్ది చెప్పి 'కాస్త ఎడ్జస్ట్ చేసుకోండి సార్. ఎడ్జస్ట్ చేసుకోండి ...ఏమండీ అంతా ఎక్కారా?' అన్నాడు.

'ఇంకాలేదు' అన్నారెవరో.

దూరంగా వో కూల్ డ్రింక్ షాపుదగ్గర పెళ్ళికూతురూ, పెళ్ళికొడుకూ వయ్యారంగా నిలబడి డ్రింక్స్ త్రాగుతూ కనిపించారు. వాళ్ళ ధోరణి చూస్తే వాళ్ళు ఒక ప్రయాణం చేస్తున్నట్లుగానీ, వాళ్ళకోసం చాలామంది నిరీక్షిస్తున్న విషయం పట్టించుకున్నట్లుగాని కనబడటంలేదు. ఈ భూమ్మీద మనం మనగురించే పుట్టాం అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారు.

వాళ్ళని చూసి సుబ్బారావుకు వళ్ళు మండిపోయి పళ్ళు కొరుక్కుంటున్నాడు.

చివ్వరికి వాళ్ళు డ్రింకులు త్రాగటం ముగించి, నవ్వుతూ కబుర్లు చెప్పుకుంటూ బస్సుదగ్గరకువచ్చారు. స్టూడెంట్లు వాళ్ళ వంక కొరకొరా చూశారు. పరిస్థితులు చూస్తే వాళ్ళు కయ్యానికి కాలు దువ్వుతారేమో అనిపించింది. కాని ఏమనుకున్నారో ఏమిటో తమాయించుకుని ఊరుకున్నారు... బస్సు కదిలింది.

అక్కడినుంచి రోడ్డు అధ్వాన్నంగావుంది. గాలివాన తాలూకు భీభత్సం అడుగడుగునా కొట్టొచ్చినట్లు కనబడుతోంది. రోడ్డు గతుకులమయం. చిన్నచిన్న గతుకులు కాదు. పెద్ద పెద్ద గోతులతో రోడ్డంతా నిండిపోయివుంది. అటూయిటూ ఊబిలా పేరుకుపోయింది. పొరపాటున బస్సు రోడ్డుప్రక్కకి వెళ్ళినట్లయితే పల్లంగావున్న ఆ ఊబిలో దిగబడిపోతుంది. తర్వాత బస్సులోనివారంతా దిగి తోసినా. ఆఖరికి క్రేన్నుపట్టి లాగినా

# టూరిస్ట్ బస్

(24 వ పేజీ తరువాయి)

ఆ బస్సును అక్కడినుంచి కదిలించటం కష్టం. రోడ్డుకు యిరువైపులా వున్న పొలాలు పూర్తిగా జలమయమైపోయి అంచు కనిపించని సముద్రంలా గోచరిస్తున్నాయి. ఎవరో, ఎటుపోతున్నారో అర్థం గాకుండా మధ్యమధ్య రోడ్డుమీద తారసిల్లే మనుషులు, వీరుడిలా దూసుకుపోతున్న యీ వొంటరి బస్సువంక చిత్రంగా చూస్తున్నారు. బస్సు డ్రైవరు తెలివిగా, నెమ్మదిగా, చాకచక్యంగా బస్సుని నడిపిస్తున్నాడు. ఎంత జాగత్తగాపోతున్నా రోడ్డుమీద గతుకులకు బస్సు వువ్వెట్లుండి ఎత్తిపడేస్తోంది. ఆ కుదుపులకు లోపలజనం ఒకరిమీద ఒకరు పడిపోతున్నారు.

క్రమంగా సాయంత్రం గడిచి చీకటి ముసురుకుంటోంది.

బస్సులోనివారంతా లోకాభిరామాయణంలో వున్నారు. పెళ్ళికూతురూ, పెళ్ళికొడుకూ యీ లోకాన్ని యిప్పుడిప్పుడే గమనించే స్థితిలో లేరు. స్టూడెంట్లిద్దరూ గట్టిగా మాట్లాడుకుంటున్నారు — మధ్య మధ్య అసభ్యమైన మాటల్ని ప్రయోగిస్తూ. కొంతమంది నిద్రకాపుకోలేక జోగుతూ, మధ్యమధ్య ప్రక్కవాళ్ళమీద పడుతూ, మళ్ళీ సర్దుకు కూర్చుంటున్నారు.

సుబ్బారావుకు విసుగుదల ఎక్కువైపోతోంది. వాళ్ళ అబ్బాయి అల్లరిగురించీ, తెలివితేటలగురించీ, చురుకుతనం గురించీ, డాక్టర్ చంద్రానికి అదేపనిగా చెబుతున్నాడు. మధ్యమధ్య—'సరిగ్గా మీ అబ్బాయి వయస్సే వుంటుందండీ' అంటాడు.

ఒకచోట రోడ్డు మరీ ధ్వంసమైపోయివుంది. అడ్డంగా రోడ్డువున్నంతమేరా భూకంపంవస్తే చీలిపోయినట్లు వో గొయ్యి వ్యాపించి వుంది. చీకట్లో చూసుకోకుండా ముందు వెళ్ళిపోయినట్లయితే పెద్ద ప్రమాదం జరిగి బస్సు తల్లక్రిందులయిపోయివుండేదే. లైట్లవెలుగులో సరిగ్గా కనిపించకపోయినా డ్రైవరు జాగ్రత్తగా పసిగట్టి బస్సాపేశాడు. డ్రైవరు క్రిందకి దిగగానే అతనితోపాటూ అందరూ దిగారు. చాలా పెద్దగొయ్యి. అది చూసి అంతా హతాశులైపోయారు. అందరూ డ్రైవరు ముఖంకేసి ఆత్రుతగా చూస్తున్నారు.

'ఎలా? బస్సుపోదా?' అంటున్నాడు సుబ్బారావు, ముఖం వాడిపోగా.

'లాభంలేదు' అన్నట్లు డ్రైవరు తలాడించాడు.

'ముందు వెళ్ళిన బస్సు ఎలా వెళ్ళి వుంటుంది?' అని ఒకాయన ప్రశ్నవేశాడు.

అదే డ్రైవరుకూ అర్థంకాలేదు. ఆ డ్రైవరు ఏం మాయచేసి వుంటాడు? బస్సు లైట్లు వెలిగించి, ఆ వెలుగులో నేలంతా పరీక్షచేసి చూశాడు. రోడ్డుపై గోతి మీదుగా ఏదో నడచినట్లు ఆనవాలు కనిపించింది.

'ఆ బస్సులో బలమైన చెక్కలేమైనా వుండివుంటాయి. లేకపోతే దగ్గర వూరినుంచి తీసుకొచ్చాయినావుంటాడు. అవసరం గడవగానే ముందు ముందు పనికివస్తాయని బస్సులోనే వేసుకు పోయివుంటాడు' అన్నాడు ఆలోచించి—

'దగ్గర్లో ఏదయినా ఊరుందా?' అని అడిగారెవరో.

'నాలుగైదు ఫర్లాంగుల దూరంలో వుండవచ్చు. కాని ఈ చీకట్లో దారెలా తెలుస్తుంది? ఎటుచూసినా బురద, ఊబి. సాహసించి వెళ్ళినా ఎక్కడో అక్కడ దిగబడిపోవటం తథ్యం.'

అందరికీ గుండెలు విసిపోయాయి.

'మరెలా?'


'వెనక్కి వెళ్ళిపోవటమే.'

'ఏదో ఆలోచన వచ్చి డాక్టర్ చంద్రం అన్నాడు. 'ఈ గోతిని మట్టితో పూడ్చ గలమా?'

ఈసారి కండక్టరు కలగచేసుకున్నాడు. 'అవకాశం లేకపోలేదు. కాని ఒకళ్ళవల్లో యిద్దరివల్లో కాదు. అంతా తలో చెయ్యి వేస్తే...?'

అందరికీ ఉత్సాహం వచ్చింది. పట్టుదలకూడా పెరిగింది. అందరూ సైఅంటె సై అన్నారు ఆడవాళ్ళనకా, పిల్లలనకా బస్సులో కూర్చోబెట్టారు. చీకట్లో ఏమీ తెలీదని బయటిలైట్లు ఆర్పేసి బస్సులోని లైట్లు వెలిగించి వుంచారు. డాక్టర్ చంద్రం ప్యాంటు మోకాలిదాకా పైకి మడిచాడు.

పెళ్ళికొడుకు ఈ లోకంలోకి వచ్చి



# టూరిస్ట్ బస్

జనంలో కలవటానికి ముందు తటపటాయించాడు. కాని, అవకాశం కోసం ఎదురు చూస్తూన్న స్టూడెంట్లు ఒకపట్టు పట్టేటట్లు కనిపించారు. పెళ్ళికూతుర్ని విడవలేక విడవలేక క్రిందకి దిగాడు. దిగుతూ ఆమె కళ్ళలోకి చూశాడు. తర్వాత ముందుకు నడిచి ప్యాంటు పైకి మడుచుకోబోయాడు. అది టైట్ ప్యాంటుమో నసే మిరా కదలనంది. అలాగే వుంచేసి విసుక్కుంటూ జనంలో కలిశాడు

రోడ్డు ప్రక్కనున్న తడిమట్టిని తీసుకొచ్చి గోతిని పూడ్చేస్తున్నారు. గట్టిగా వుండేందుకు మధ్యమధ్య కాళ్ళతో మర్దిస్తున్నారు. అందరి బట్టలూ, శరీరాలూ మట్టిమయమైపోయాయి. చేతులతో గబగబా పోసేస్తున్నారు అందరికీ చెమటలు పడుతున్నాయి. ...బస్సు కిటికీలోంచి గోపి చీకట్లో మసగ్గా కనిపిస్తూన్న ఈ దృశ్యాలను ఆసక్తిగా చూస్తున్నాడు,

గొయ్యి పూడటానికి గంటన్నరపైగా పట్టింది. తెలియకుండానే కాలం గడిచిపోయింది. అందరి శరీరాలూ అలిసిపోయాయి. డ్రైవరూ, కండక్టరూ కూడా బాగా కష్టపడ్డారు.

'ఇహ చాలు ఆపండి. ఒక్కసారి బస్సులోంచి మిగతావారు కూడా దిగండి. బరువెక్కువయితే గోతిలో చక్రాలు కూరుకుపోతాయి' అని హెచ్చరించాడు డ్రైవరు.

బస్సులోంచి మిగతా ప్రయాణీకులు కూడా దిగిపోయారు. గోపీవచ్చి తండ్రి ప్రక్కన నిల్చున్నాడు.

డ్రైవరు బస్సులో ఎక్కి స్టార్టు చేశాడు. వెనకనున్నవాళ్ళని అడ్డులెమ్మని అరిచి రివర్సులో యిరవైగజాలు పోనిచ్చి, గేరు మార్చుకుని మళ్ళీ ముందుకు వేగంగా పోనిచ్చాడు. బస్సు గోతిమీదుగా సర్రున సాగింది.

అయినా ప్రయోజనం లేకపోయింది ముందుభాగం బాగానే వెళ్ళిపోయిందిగాని వెనుక చక్రాలు తడిమట్టిలో కూరుకుపోయి, చక్రాలు గిర్రున తిరిగిపోతున్నాయి గాని బస్సు ముందుకు పోవటంలేదు. పైగా డ్రైవరు యాక్సిలరేటర్ గట్టిగా నొక్కిన కొద్దీ తిన్నగా వున్నది కాస్తా ప్రక్కకి తిరిగిపోతోంది. ఇంకా కొంచెం అలానే తిరిగిందంటే రోడ్డుకు పూర్తిగా అడ్డంపడిపోయి, ఊబిలోకి వెళ్ళిపోవచ్చుకూడా.

డ్రైవరుకు ముచ్చెమటలు పోశాయి. యాక్సిలరేటర్‌మీద కాలుతీసి. 'అందరూ సాయంపట్టి తోసెయ్యండి గట్టిగా తొయ్యాలి' అని అరిచాడు తల బయట పెట్టి.

అందరూ బస్సువైపు కదిలారు కొందరు వెనకా, కొందరు యిరుప్రక్కలా చేరారు డ్రైవరు లోడ్‌గేరులో వేసుకుని యాక్సిలరేటర్ గట్టిగా నొక్కాడు అందరూ కలిసి అదే సమయానికి శక్తినంతా ఉపయోగించి ముందుకు తోశారు. అదృష్టం బాగుంది, బస్సు గోతినిదాటి ముందుకు వెళ్ళిపోయింది.

గోపి తండ్రి చెయ్యిపట్టుకున్నాడు అంతా ఉత్సాహంతో గొయ్యిదాటి వెళ్ళిపోయి బస్సెక్కి ఎవరిస్థానాల్లో వాళ్ళు కూర్చున్నారు కొందరు 'గోవిందా గోవింద' అని బిగ్గరగా అరిచారు.

బస్సు కదిలింది

తర్వాత నెల్లూరుదాకా కుదుపులతో, ఎగిరెగిరి పడటంలో హైరాన తప్ప ఆటంకమేమీ కలగలేదు నెల్లూరు చేరేసరికి పది దాటిపోయింది ఆ ప్రయాణీకులంతా ఆకలితో ఆవురావురు మంటున్నారు డ్రైవరు ఒక హోటలుముందు బస్సాపాడు 'అంతా వెళ్ళి భోజనాలు చేసిరండి' అని చెప్పాడు

గబగబా ప్రతివారూ లోపల దూరారు— స్టూడెంట్సెవ్వరూ తప్ప 'మేము మెయిన్ రోడ్డుకెళ్ళిపోయి భోంచేసి వస్తాం. అక్కడ మంచి హోటళ్ళున్నాయి' అన్నాడు వాళ్ళలో ఒకడు


కండక్టర్ తలూపి 'అలాగే తొరగా వచ్చెయ్యండి' అన్నాడు.

స్టూడెంట్లు మెయిన్‌రోడ్డువైపు సాగిపోయారు

మిగతా ప్రయాణీకులతోబాటు డాక్టర్ చంద్రం డమ్ములోని నీళ్ళతో మట్టిచేతుల్ని శుభ్రంగా కడుక్కుని లోపలకు వెళ్ళి గోపీతో ఒకచోట కూర్చున్నాడు సుబ్బారావు విస్తరి ముందు కూర్చున్నాడుగాని అన్నం కెలికి పారేస్తూ ఒకటే గొణుక్కుంటున్నాడు. ఒక్కొక్క గంట గడిచిన కొద్దీ మనిషిలో పిచ్చివాలకమెక్కుతోంది పెళ్ళికూతురూ, పెళ్ళికొడుకూ ఫ్యామిలీరూంలో దూరారు. స్పెషల్‌గా స్వీట్లేదో ఆర్డరిచ్చినట్లున్నారు. సర్వర్ రెండు ప్లేట్లలో, లోపలకు పట్టుకెడుతున్నాడు లోపల్నుంచి మధ్య మధ్య నవ్వులు వినిపిస్తున్నాయి

హోటల్లోని మిగతావారు బస్సులో వచ్చిన ప్రయాణీకుల్ని దారిలోని అనుభవాల్నిగురించి వింతగా అడుతూంటే వాళ్ళు భోజనాలు చేస్తూ విపులీకరిస్తున్నారు.

ఇరవైనిమిషాలలో మళ్ళీ అందరూ బస్సులో వున్నారు. కండక్టరు 'అంతా ఎక్కారా?' అని గట్టిగా అరిచాడు. ప్రతి



వాడూ పక్కకి తిరిగి చూసుకున్నాడు. చివరకు స్టూడెంట్లెవ్వరూ లేరని తేలింది.

'అరె! వీళ్ళింకా రానట్లు గావుందే' అన్నాడు కండక్టర్,

సుబ్బారావు గొణుగుడు తీవ్రంగా మారింది.

అరగంటయింది. ముప్పావుగంటయింది. స్టూడెంట్లు పత్తా లేరు,

బస్సులో వ్యాఖ్యానాలు ఎక్కువయాయి. 'ఒకరిద్దరికోసం బస్సాపటమేమిటి?' 'ఇది వాళ్ళ సొత్తనుకున్నారా?' 'ఇందాక వాళ్ళు ఆలశ్యంచేశారని వాళ్ళు కావాలని మిస్చిఫ్ చేస్తున్నారండీ' 'కండక్టరుగారు ఏమయితే ఏమయింది. మీరు పోనిచ్చేయండీ' యిలా అంటున్నారు.

కండక్టరు ఒకటేమాటమీద నిలబడ్డాడు 'తిరుపతిలో ఎక్కిన ప్రతి ప్యాసెంజరూ బస్సులోలేనిదే బస్సు కదలటానికి వీల్లేదు' అని.

పెళ్ళివారుమాత్రం 'కానివ్వండి. అయిన ఆలశ్యం ఎలానూ అయింది. వాళ్ళ పనులు చూసుకునే రానివ్వండి' అంటున్నారు స్పోర్టివ్‌గా తీసుకున్నట్లు.

మరో అరగంట గడిచాక స్టూడెంట్లు—ఖుషీగా కిళ్ళీలు నములూ, జల్సాగా కబుర్లు చెప్పుకుంటూ సాక్షాత్కరించారు.

'ఏమిటిసార్! యింత ఆలస్యం చేస్తే ఎలా?' అన్నాడు కండక్టర్.

'ఏం చెయ్యమండి? వెడుతూంటే దార్లో వో గుడి కనిపించింది. మావాడు దైవభక్తుడు. గుళ్ళోదూరి పూజలూ, పునస్కారాలు చేయందే నిలవలేకపోయాడు. తర్వాత హోటలుకు వెళ్ళాక ఆకలి మీద వున్నామేమో చికెన్ తినాలనిపించింది. మా వాడు జింజర్ చికెన్ కావాలన్నాడు. మరి అది తయారుచేసి తీసుకు రావాలా, మేము తినాలా?' అన్నాడు అందులో ఒకడు.

సుబ్బారావు ఉగ్రరూపం ధరించి దెబ్బలాటకు సిద్ధం కాబోతున్నాడు. డాక్టర్ చంద్రం అతన్ని చెయ్యిపట్టుకు ఆపి, వారించాడు.

మిగతా వాళ్ళుకూడా ఉద్రేకాలను అణచుకుని, మౌనంగా ఊరుకున్నారు.

డ్రైవరు సిగరెట్ అవతలపారేసి సీటులోకి వచ్చాడు బస్సు కదిలింది.

రోడ్డు మరీ గోతులమయంగా వుంది, ఉన్నట్లుండి ఎత్తివేస్తోంది. ఒకళ్ళమీద ఒకళ్ళుపడిపోయి, మళ్ళీ సర్దుకు కూర్చోటం బ్రహ్మప్రళయమైపోతోంది.

వో అరగంట గడిచివుంటుంది. బస్సు ఒక పెద్ద గోతిలోపడి, పెద్ద కుదుపుతో లేచింది. వెంటనే 'అమ్మో!' అన్న కేక వినబడింది.

ఆ కేక వెనక సీట్లోంచివచ్చింది. బస్సు ఎత్తి వదేయగానే ఆ సీటుమీద కూర్చున్న వో స్త్రీ అమాంతం పైకి ఎగిరిపడటం, తిరుపతిలో చేయించుకున్న ఆమె గుండుకు పైన వున్న సామాన్లలోంచి క్రిందకి పొడుచుకొచ్చిన వో యినప గరిటె బలంగా గుచ్చుకోవటం, ఆమె 'అమ్మో' అని కేకేయటం, ఫెయింటయి క్రిందపడటం అన్నీ గబగబ జరిగిపోయాయి.

'ఆపండి, బస్సాపండి' అని ఆమె భర్త ఆవేశంగా అరుస్తున్నాడు. అతను అయిదారు కేకలు పెడితేగాని, అది డ్రైవరుకు చేరటం, ఆపటం జరగలేదు. ఏం జరిగిందో అని అంతా ముందుకు వొంగిచూస్తున్నారు. ఏం జరిగిందో అర్థమయింది.

బస్సులో డాక్టరున్నాడని కొంతమందికి యిదివరకే తెలిసింది. 'డాక్టరుగారూ కొంచెం యిలా వచ్చి చూడండి. ప్లీజ్' అని ఎవరో పిలిచారు.

డాక్టర్ చంద్రం లేచి ఆ యిరుకులోంచి జనం కాళ్ళని దాటుకుంటూ లోపలికి వెళ్ళాడు. ప్రక్క సీట్లోని వాళ్ళంతా పడిపోయిన ఆమెచుట్టూ మూగి చోద్యం చూస్తోంటే 'ఆమెకి గాలి రానివ్వండి, ప్రక్కకి తొలగండి' అన్నాడు. వాళ్ళు

# టూరిస్ట్ బస్

ప్రక్కకి తప్పుకుని డాక్టరుకి దారిచ్చారు.

అతడు ఆమె చెయ్యిపట్టుకుని పల్సు చూస్తున్నాడు. ఆమె భర్త ఉద్రేకంగా 'రోడ్డు బాగుండకపోతే అంత స్పీడ్‌గా ఎందుకు పోనివ్వాలి? అంత పొగరుగా ఎందుకు పోనివ్వాలి...? రండి డాక్టరుగారూ రండి. మా ఆవిడ్ని బ్రతికించండి. యింజక్షన్లివ్వండి. ఏం కావాలో అన్నీ చేసెయ్యండి' అంటున్నాడు.

డాక్టరయినంత మాత్రాన అన్నివేళలా, అన్ని సందర్భాలలోనూ అస్త్రశస్త్రాలతో సిద్ధంగా వుంటాడా? అనుకుంటున్నాడు డాక్టర్ చంద్రం.

అతని దృష్టి ఆమె గాయం వైపు మళ్ళింది. నున్నని ఆమె గుండెకు బలమైన దెబ్బ తగిలిందేమో, అప్పటికప్పుడు పెద్ద బొప్పి కట్టేసింది.

గోపీ నిద్రలేచి తండ్రివెనక ఈ దృశ్యం చూడటానికి ఎప్పుడు వచ్చాడో ఏమో. 'గుండుమీద గుండు. బలే' అన్నాడు.

బస్సులో వున్నవాళ్ళంతా ఈ మాటకు నవ్వకూండా వుండలేకపోయారు.

'మా ఆవిడ దెబ్బతగిలి పడిపోయివుంటే మీరంతా నవ్వుతారా? ఆవిడకి తెలివిరావన్దే బస్సు కదలటానికి వీల్లేదు. ఆc' అని భర్త అరిచాడు కోపంగా.

అది కేవలం ఫెయింటవటమేనని, ప్రమాదమేమీ లేదని అతనికి నచ్చచెప్పి నీళ్ళకోసం వుడిగి, నిపరో మరిచెంబుతో నీళ్ళందిస్తే ముఖంమీద జల్లాడు. పడిపోయినావిడ ఒకసారి అటూ యిటూ కదిలి, తర్వాత మూలిగి కళ్ళు విప్పింది. 'ఏమమ్మా ఎలా వున్నదని అడిగితే తలనొప్పిగా వున్నట్లు సూచించింది. ఫర్వాలేదనిచెప్పి ఆవిడ్ని కాసేపు పడుకుని వుండటానికే చోటు చెయ్యమనిచెప్పి డాక్టర్ చంద్రం యువతలకు వచ్చేశాడు.

బస్సు మళ్ళీ కదిలింది.

ఈసారి మరింత మెల్లిగా, జాగ్రత్తగా పోతోంది. అయినా రోడ్డేమీ బాగాలేదు. ఎక్కడికక్కడ అవరోధాల్ని తప్పించుకుంటూ పోతున్నట్లు, పోవల్సి వస్తోంది.

మరో రెండుగంటలు ఏ ఒడుదుడుకూ లేకుండా ప్రయాణం సాగింది.

ఇంతలో వర్షం కురవటం మొదలు పెట్టింది. పెద్ద వర్షమే. నీళ్ళు లోపలకు పడుతున్నాయి. కిటికీలదగ్గరున్న తెరలన్నీ క్రిందికి దింపేసి తాళ్ళతో గట్టిగా కట్టేశారు.

ఇంచుమించు ప్రతివారికీ నిద్రముంచుకొస్తోంది. టైము రెండు కావస్తోంది. వెనక్కి ఆనుకుని కొందరూ, ప్రక్కకి వొరిగి కొందరూ కునికిపాట్లు పడుతున్నారు.

మరో ముప్పావుగంట గడిచింది.

ఉన్నట్లుండి బస్సాగిపోయింది.

వెంటనే చాలామందికి మెలకువ వచ్చేసింది. ఏం జరిగిందోనని? ఆలోచిస్తున్నారు. 'ఏమయింది గురూ?' అనడిగాడు కండక్టరు డ్రైవర్ని.

'ఏరొచ్చేసింది గురూ. చాలా పెద్దదిలా కనిపిస్తోంది.'

అందరూ ఉలికిపడ్డారు. డ్రైవరు, కండక్టరుతోబాటు వానలో తడుస్తూనే చాలామంది క్రిందికి దిగారు.

డ్రైవరు హెడ్‌లైట్లు వెలిగించి వుంచాడు. ఒంగోలు సమీపప్రాంతం. బహుశా యిక్కడ చాలాసేపట్నుంచి వర్షం పడుతూ వుండాలి. మొదటి బస్సు వెళ్ళిపోయేటప్పటికి వానలేకపోబట్టి ఏరు వచ్చి వుండదు. ఒక అరఫర్లాంగు పొడవున ఏరు ప్రవహిస్తూ కనిపించింది. నీళ్ళ చప్పుడు వింతగా వినిపిస్తోంది. ప్రవాహవేగం ఎక్కువగా లేదుగాని, లోతెంతవుందో తెలియదు.

'ఇప్పుడేం చేద్దాం' అన్నాడు సుబ్బారావు బలహీనమైన గొంతుతో.

'ఎంత లోతుందో. వర్షం తగ్గుమొహం పట్టిందనుకోండి. అయినా ఏరుదిగి పోవాలంటే అయిదారుగంటలు పడుతుంది' అన్నాడు డ్రైవరు.

ప్రయాణీకులందరికీ ఎక్కడలేని నిస్పృహ వచ్చేసింది. అందరూ నీరసపడిపోయారు.

డ్రైవరుకూడా ఈ వర్షాన్ని తిట్టుకుంటున్నాడు. ముందుకు నడిచి నీళ్ళల్లో దిగి కొంతదూరంపోయాడు. మోకాళ్ళు మునిగాయి. ముందు ముందు యింకా లోతువున్నట్లు పొడగట్టింది.

'ఏంచేద్దా మేంచేద్దామన్న తర్జన భర్జనలతో మరో అరగంట గడిచిపోయింది.

చివరకు డ్రైవరు తేల్చి చెప్పాడు. 'ఏరు తగ్గాలంటే తెల్లవారేదాకా యిక్కడే కాపలా కాస్తూ వుండాల్సిందే. రిస్కు తీసుకుని పోవాలంటే పోవచ్చు కాని రిస్కు రిస్కే. ఇంజను లోపలకు నీళ్ళుపోతే బస్సు మధ్యలో ఆగిపోవచ్చు. అప్పుడంతా దిగి తోయాల్సి వుంటుంది. ఇంజను తడిస్తే, ఆ తడంతా ఆరి బయల్దేరటానికి అయిదారుగంటలు పడుతుంది. అలాగాకుండా లోపలి డెలోకోలకు తడవకుండా గుడ్డచుట్టేసి, యింజను స్టార్టుచెయ్యకుండా మొదట్నుంచి త్రోసుకుంటూపోతే యింజన్ పాడవదు. అదీ సంగతి.

ప్రయాణీకులంతా ఓ పదినిమిషాలు చర్చించుకున్నారు. ప్రతివారిలోనూ త్వరగా యిల్లు చేరాలన్న తహతహ. ఇక్కడవుండే ప్రతిక్షణంకూడా నరకంగా వుంది. అందరూ అసహనంగా వున్నారు. ఎలాగైనా సరే వెళ్ళిపోవాలని పట్టుదల. సమాలోచించుకొనటం అయ్యాక 'అలాగే తోస్తాం. యింజన్ స్టార్టు చెయ్యకండి' అన్నారు.

ప్రయాణీకుల్లో ఎవరిదగ్గరో తిను బండారాలు తెచ్చుకున్న బొంతు ఆయిలు క్లాత్ దొరికింది. డ్రైవరు బాయ్‌నెట్ యెత్తి ఆయిల్‌క్లాత్ దేనికో బిగించి చుట్టాడు. ఆడవాళ్ళు, పిల్లలూ తప్ప అంతా దిగిపోయారు – పెళ్ళి కొడుకుతోసహా. 'రెడీ' అన్నారు డ్రైవరు లోపలలైట్లు, హెడ్‌లైట్లుకూడా వెలిగించి వుంచాడు— దారి తెలియటానికి. అందరూ బస్సుమీద చేతులు వేశారు. బలంగా తొయ్యసాగారు. బస్సు బరువుగా కదిలింది.

కొస్త కొస్త, కొస్త కొస్త చొప్పున బస్సు ముందుకు సాగుతోంది. మోకాళ్ళు మునిగిపోతున్నాయి. పట్టు దొరకటం కష్టంగా వుంది......మోకాళ్ళుదాటి నీళ్ళు పైకి వచ్చాయి. బస్సు బ్రిడ్జికి మధ్యగాపోకుండా, పొరపాటున ప్రక్కకి దిగిందా, వల్లంలో దిగిపోయి, యిహ బ్రహ్మవచ్చినా కదపటానికి వీల్లేదు. ఆ దిగటం, మరికొంచం ఎక్కువగా జరిగితే లోయలో పడిపోయి తలక్రిందులవటానికి కూడా అవకాశం వుంది.

అరగంట గడిచినా యింకా సగందూరమైనా రాలేదు. బలం సరిపోకపోవటంవల్ల మధ్య మధ్య ఆగిపోవల్సి వస్తోంది. మళ్ళీ శక్తి పుంజుకుని ఎక్కడలేని సత్తువా తెచ్చుకుని తొయ్యటం మొదలు పెడుతున్నారు.

మధ్యవరకూ వచ్చేసరికి లోతెక్కువగా వుంది.

పాదాలు నీళ్ళలో తడబడుతున్నాయి. ఒక్కోసారి జారిపోతున్నాయి.. సుబ్బారావు బలమంతా ఉపయోగించి తొయ్యబోయి పట్టుజారి నీళ్ళలో దబీమని పడ్డాడు. పక్కనేవున్న డాక్టర్ చంద్రం చప్పున అతన్ని లేవదీశాడు

'దెబ్బ తగిలిందా?' అనడిగాడు సాదరంగా

'లేదులెండి' అన్నాడు సుబ్బారావు మూలుగుతూనే.

'పోనీ మీరువెళ్ళి బస్సులో కూర్చోండి. ఓపిక లేకపోతే ఏం చేస్తారు?'

'పర్వాలేదులెండి. ఇంకెంత? వచ్చేశాంగా' అంటూ మళ్ళీ చెయ్యి సాయం పట్టాడు.

ఎలాగైతేనేం, అందర్నీ రక్తం పిండేంత పని చేశాక బస్సు అవతలి ఒడ్డు చేరింది. ప్రతి ఒక్కరికీ శక్తి ఉడిగిపోయినట్లయింది. తడిసి ముద్దయిపోయారు. అడుగుతీసి అడుగు వెయ్యలేని స్థితిలో పడిపోయారు. ప్రతివాళ్ళూ ప్రాణంలేనట్లు కనిపిస్తున్నారు

డ్రైవరు సీట్లోకియెక్కి యింజన్ స్టార్ట్ చేసి చూశాడు. స్టార్టయింది 'ఎక్కండి ఎక్కండి' అని కేకలేశాడు ఉత్సాహంగా.

అంతా బస్సెక్కి ఎవరి సీట్లో వాళ్ళు కవచ్చువాళ్ళూ కూర్చున్నారు. బస్సు కదిలింది.

మళ్ళీ ప్రయాణం, మళ్ళీ గోతులు, మిడువులు. చిన్నచిన్న ఏర్లు అడ్డువచ్చాయి కాని, బస్సు వాటిని తేలిగ్గా దాటేస్తూ పోయింది.

ముందు ముందు ఏరులు లేవన్నాడు కండక్టరు... 'అమ్మయ్య!' అనిపించింది.

ఓ అరగంట గడిచింది. అలిసిపోయివున్న శరీరాలకు మంచి నిద్ర పట్టేసింది. తమ ప్రాణాలను డ్రైవరు చేతిలో పెట్టేసి నిద్రలో పడిపోయారు.

ఉన్నట్లుండి పెద్ద బ్రేకుతో బస్సాగిపోయింది. పెద్ద కుదుపు. ముందుకు తూలిపడినట్లయి ప్రతివాళ్ళూ ఉలిక్కిపడి లేచారు. ఏదో జరిగినట్లు అందరికీ బోధపడింది. కాని ఏమిటది? 'ఏం జరిగింది?' 'ఏం జరిగింది?' అంతా వాళ్ళలో వాళ్ళు ప్రశ్నించుకుంటున్నారు.

గబగబ బస్సుదిగి ముందుకెళ్ళారు.

# టూరిస్ట్ బస్

అప్పటికే డ్రైవరూ, కండక్టరూ దిగి లైట్ల వెలుగులో నెత్తురులేని ముఖాలతో చూస్తున్నారు.

ఎవరో, ఆ రాత్రి సమయంలో, ఆ నిర్జనప్రదేశంలో ఎందుకు నడుస్తున్నాడో, ఎక్కడికి పోతున్నాడో, అతనే చూసుకోలేదో, డ్రైవరు ఏమరిపాటున మీదకి ఎక్కించాడో ముందు చక్రాలక్రింద పడి తుక్కుతుక్కయి వున్నాడు తల పగిలిపోయింది. శరీరం ముద్దయిపోయి వుంది. కొద్దిగా రక్తం నేలమీద కారుతోంది.

అందరికి గుండెలవిసిపోయాయి.

తర్వాత...

గుసగుసలు చర్చలు, తర్జనభర్జనలు, ప్రశ్నలు, సమాధానాలు...అందరికీ మతులు పోయాయి.

ఏం జరుగుతుంది? ఏం జరుగుతుంది?

చివరకు డ్రైవరూ, కండక్టరూ విడమర్చి చెప్పారు 'బస్సు యిక్కడ వుండిపోతుంది. తెల్లవారుతుంది. పోలీసులకి కబురు. వాళ్ళు రావటం, ఫోటోలు తియ్యటం, సాక్ష్యాలు, సంతకాలు.

సుబ్బారావు మతి చలించినట్లు కేకలేస్తున్నాడు.

అందరూ గబగబ సమాలోచించుకుంటున్నారు. 'వీల్లేదు.' 'యిహ యిక్కడ వుండలేం.' 'యిప్పటికే ప్రాణాలు పోతున్నాయి' 'అర్ధరాత్రివేళ జరిగిన యాక్సిడెంటు ఎవరు చూడొచ్చారు?' 'ఎంతచేస్తే మాత్రం పోయిన ప్రాణం తిరిగి వస్తుందా?' 'చివరికి వ్యవహారం కేసు కొట్టెయ్యటమేగా' 'వీల్లేదు యిక్కడ వుండటానికి వీల్లేదు.' 'ఆడవాళ్ళకి ప్రాణాలు కడగట్టుతున్నాయి.' 'మాట్లాడకుండా శవాన్ని అవతలికి లాగేసి గప్‌చుప్‌గా వెళ్ళిపోతే సరి' 'యిక్కడ వుండలేం. వుండలేం' 'క్షణమైనా వుండలేం.'

డ్రైవరూ, కండక్టరూ కూడా లొంగిపోయారు. 'మీరంతా సపోర్టు యిస్తామంటే చేసేదముంది? కాని తర్వాత ఏమాత్రమైనా, ఏ నోటినుంచయినా మాట పొక్కిందా మా పీకలమీదికొస్తుంది'

'ఎక్కడా పొక్కనీయం. ఇక్కడే మరచిపోతాం'

'అలా అంటే చాలదు. తిరుపతి వెంకటేశ్వరుడిమీద ప్రమాణం చెయ్యాలి'

'అలాగే' అని 'ఈ రాత్రివేళ జరిగిన యాక్సిడెంటు గురించి గాని, ఆ మరణం గురించి గాని ఎక్కడా చెప్పమనీ, ఆ రహస్యం పదిలంగా దాచుకుంటామని ఏకగ్రీవంగా ప్రమాణం చేశారు—తిరుపతి వెంకటేశ్వరుడిమీద, స్టూడెంట్లతోసహా, ఒక్క డాక్టర్ చంద్రం తప్ప.

'నో నో! యిది తప్పు. మానవత్వానికే కళంకం. మనం తెల్లవారేదాకా యిక్కడ వుందాం. ఈ విషయం పోలీసులకి తెలియచేదాం. అన్నాడు ధైర్యంగా.

మిగతావాళ్ళంతా అతన్ని తినేసేటట్లు చూశారు. అవసరమైతే అతన్ని చంపి పారెయ్యాలన్నంత కసి వచ్చింది వాళ్ళలో.

సుబ్బారావు గబుక్కున అతని చేతులు పట్టుకున్నాడు. 'ఇవి చేతులుకావు కాళ్ళు. అవతల ప్రమాదంలో వున్న నా బిడ్డ. ప్లీజ్. కోపరేట్ చెయ్యండి'.

డాక్టర్ చంద్రం యింకేదో అనబోతున్నాడు

'ప్లీజ్! కాదనకండి. ప్లీజ్! ప్లీజ్! ప్లీజ్!'

డాక్టర్ చంద్రం స్థబ్దుడైపోయాడు—అచేతనంగా నిలబడిపోయాడు.

'డాక్టరుగారి తరపున నేను ప్రమాణం చేస్తున్నాను. వెంకటేశ్వరుడి సాక్షిగా చెబుతున్నాను ఈ విషయం బయటికి పొక్కనీయం. నాదీ బాధ్యత'

అందరూ హర్షధ్వానాలు చేశారు

డ్రైవరు బస్సెక్కి కాస్త రివర్సు చేశాడు. శవం బయటపడింది. పలుగురు మనుషులు సాయంపట్టి, ఆ కళేబరాన్ని ఎత్తి రోడ్డుప్రక్క నీళ్ళలో పడేసి ఆ నీళ్ళలోనే చేతులు కడుక్కువచ్చారు.

గబగబ అందరూ బస్సెక్కేశారు—డాక్టరు చంద్రంతో సహా.

తెల్లవారటానికి యింకా వ్యవధి వుంది.

'ఏడుకొండలవాడా! వెంకటరమణా! గోవిందా! గోవింద' ఒక్కసారి అనేక వందల సమూహధ్వని బయటకు వెలువడి, గుండెల స్పష్టమైన చప్పుడును మింగేసింది.

ప్రయాణంలో చివరి అధ్యాయం ముగించుకునేందుకు — టూరిస్ట్ బస్సు కదిలింది.

# శుభ్రమైన బట్టలను ధరించే
# రెండు కోట్లకు పైగా ప్రజలు
# 501 సబ్బును మాత్రమే
# ఉపయోగిస్తున్నారు.

- వారికి తెలుసు. 501 సబ్బుతో ఉతికిన బట్టలు శుభ్రంగా, కాంతివంతంగా ఉంటాయని.
- 501 సబ్బుతో ఎక్కువ బట్టలు ఉతకవచ్చు మరియు వాటిని రాతిమీదవేసి కొట్టవలసిన పనిలేదు.
- 501 సబ్బు మిగతా సబ్బులకంటె ఎక్కువ రోజులు వస్తుంది.




కోట్లకొలది ప్రజలకు పసందైన
సబ్బును మీరూ వాడండి

BENSON-4646 TEL




**జరిగిన కథ**

రామ్మూర్తికి ఇద్దరు కొడుకులూ ఒక కూతురూ. భార్య కాంతమ్మ రోగిష్ఠి. కొడుకులిద్దరిపైనా ఎన్నో ఆశలు పెట్టుకుని — వాళ్లకి ఏ లోపం జరక్కుండా పెంచి పెద్ద చేశాడు. కాని, కొడుకుల ప్రవర్తన అతను ఆశించినట్టు లేదు. పెద్దకొడుకు ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. దాని ఫలితంగా రామ్మూర్తి ఉద్యోగమే పోయింది. రెండవ కొడుకు చిట్‌ఫండ్ కంపెనీకి సంబంధించిన డబ్బు పట్టుకు పోయాడు. దానివల్ల రామ్మూర్తి జైలుకు పోవలసి వచ్చింది. రామ్మూర్తి దయాదాక్షిణ్యాలతో పెరిగిన రజనీకుమార్ ఆ కుటుంబాన్ని ఆదుకున్నాడు. రజనీకుమార్ సరళని ఒక సన్మానానికి తీసుకు వెళ్లాడు. రజనీకుమార్ నిజరూపాన్ని తెలుసుకుని సరళ సంబరపడింది.

## 21

ఇలాగ కొన్నాళ్ళు జరిగిన తరువాత, ఒకనాటి సాయంత్రం కాశీ శ్వనాథం మామూలుగా యింటికి వచ్చాడు.

రాగానే అతను 'అమ్మాయి యేది?' అని భార్యను అడిగాడు.

'కాలేజీలో సాయంత్రం యేదో మీటింగు ఉందట. రావడం ఆలస్యం అవుతుందని వెళ్ళేటప్పుడు చెప్పింది' అన్నది అన్నపూర్ణమ్మ.

'అది సరేగాని కృష్ణమూర్తి మళ్ళా ఉత్తరం రాశాడు.'

'ఏమని రాశాడండీ?' అని అడుగుతూ అన్నపూర్ణమ్మ భర్తకు దగ్గరగా వచ్చి నిలబడింది.

'రెండు సంబంధాలు ఉన్నాయని యిది వరకు రాశాడు గదా! అందులో యిం యే. చదివిన అబ్బాయి తండ్రికి ఒంట్లో బాగా లేదట. నర్సింగ్‌హోంలో చేర్చారట. అతనికి కొంచెం కులాసాగా ఉన్న తరువాత వాళ్ళు మన అమ్మాయిని చూడ్డానికి వస్తారట. ఎలాగైనా ఒకటిరెండుమాసాలు పట్టవచ్చునని కృష్ణమూర్తి రాశాడు.'

'రెండవ సంబంధం గురించి యేమని రాశాడండీ?' అని ఆత్రంగా భర్తను అడిగింది అన్నపూర్ణమ్మ.

'వాళ్ళు ఈ అమావాస్యవెళ్ళిన తరువాత చూడ్డానికి వస్తారట. 'ఆ అబ్బాయి పెద తండ్రి యేదో పని మీద ఒకటిరెండు రోజుల్లో మద్రాసు వస్తాడు. అప్పుడు వీలు చూసుకొని అతను మీ యింటికివచ్చి అమ్మాయిని ముందుగా చూస్తాడు' అని రాశాడు.'

'తగిన సంబంధం కుదిరి, ఈ పెళ్ళి లక్షణంగా జరిగిపోతే, నీ కొండకు వస్తామని పొద్దున్నే వెంకటేశ్వరస్వామికి మొక్కుకున్నానండీ' అన్నది అన్నపూర్ణమ్మ.

'వెంకటేశ్వరస్వామికి మొక్కుకున్నావు కదా! మన అమ్మాయికి తగిన సంబంధం కుదిర్చే బాధ్యత యిక ఆ స్వామిదే'అన్నాడు కాశీవిశ్వనాథం.

అంతలో సరళ కాడుదిగి లోపలకు వచ్చింది: తల్లితండ్రులు యేదో మాట్లాడుకోవడం చూసి ఆమె తిన్నగా మేడమీదకు వెళ్ళిపోబోయింది.

'సరళా? యిలాగరా!' అని పిలిచింది అన్నపూర్ణమ్మ.

'ఏమమ్మా!' అంటూ దగ్గరకువచ్చింది సరళ.

'రెండురోజులపాటు నువ్వు మీటింగులకు, సినిమాలకు యెక్కడకూ వెళ్ళవద్దు! తిన్నగా కాలేజీకి వెళ్ళి, యింటికి వచ్చెయ్!' అని కూతురును శాసించింది అన్నపూర్ణమ్మ.

తనను యెక్కడకూ వెళ్ళవద్దని తల్లి యెందుకు అంటున్నదో సరళకు అర్థం కాలేదు.

'ఏం?' అని ఆమె తల్లిని ప్రశ్నించింది.

'నిన్ను చూడ్డానికి పెళ్ళివారు వస్తారు.'

'ఎక్కడనుంచో పెళ్ళివారువచ్చి, నన్ను చూడనక్కరలేదు' అంటూ సరళ అక్కడ నుంచి వెళ్ళిపోబోయింది.

'ఆగు!' అన్నది అన్నపూర్ణమ్మ గట్టిగా.

తల్లిమాట వినబడగానే, సరళ తటాలున ఆగి, మెల్లగా వెనకకు తిరిగి వచ్చింది.

'పెళ్ళివారు నిన్ను చూడనక్కరలేదంటున్నావు. పెళ్ళిచేసుకోవా?' అని తీవ్రంగా సరళను అడిగింది అన్నపూర్ణమ్మ.

తల్లికి సమాధానం చెప్పడానికి జంకి, సరళ ఊరుకుంది.

అంతలో కాశీ విశ్వనాథం జోక్యం చేసుకొని 'పూర్ణా! నీకు వయస్సు పెరుగుతున్న కొద్దీ, ఆలోచన తగ్గిపోతున్నది,

ఇంతకూ అమ్మాయి యేమిటి అన్నది? 'ఎక్కడనుంచో పెళ్ళివారువచ్చి తనను చూడనక్కరలేదు' అని. కాని 'తాను పెళ్ళి చేసుకోను' అని అన్నదా?' అని భార్యను ప్రశ్నించాడు.

భర్త మాటలు అన్నపూర్ణమ్మకు అర్థం కాలేదు. అందుచేత ఆమె 'ఏమిటండీ! మీరు అంటున్నది?' అని భర్తను కొంచెం తీవ్రంగానే ప్రశ్నించింది.

'ఎక్కడనుంచో పెళ్ళివారు రానక్కరలేదు. ఇక్కడే ఉన్న పెళ్ళివారు తనను చూస్తే చాలు' అని అమ్మాయి అంటున్నది' అన్నాడు కాశీ విశ్వనాథం తాపీగా.

అన్నపూర్ణమ్మ తెల్లబోయి భర్త ముఖం లోనికి చూసింది.

వెంటనే కాశీ విశ్వనాథం సరళవైపుకు తిరిగి 'ఏమమ్మా!' అంతేనా?' అని ప్రశ్నించాడు.

తండ్రి మాటలకు సిగ్గుపడి, సరళ 'పోండి' అని అంటూ అక్కడనుంచి పారిపోయింది.

'ఇక్కడే ఉన్న పెళ్ళివారేమిటండీ?' అని భర్తను అడిగింది అన్నపూర్ణమ్మ గుండె దడదడ కొట్టుకుంటుండగా.

'ఏముంది? ఇక్కడ ఉన్నవారిలోనే యెవరినో ప్రేమించి ఉంటుంది' అన్నాడు కాశీ విశ్వనాథం ప్రశాంతంగా.

అన్నపూర్ణమ్మ కంగారు పడుతుంటే, చూడడం కాశీ విశ్వనాథానికి సరదా. అందుచేత అతను యింకేమీ మాట్లాడలేదు.


'ఎవరినో ప్రేమించి ఉంటుంది' అని యెంత మెల్లగా అంటున్నారండీ? అమ్మాయిని నిలబెట్టి తన ఉద్దేశం యేమిటో తెల్సుకోకుండా' అన్నది అన్నపూర్ణమ్మ కంగారుగా.

'ఆ! యిందులో తెల్సుకోవడానికి యేముంది? ఆ రజనికుమారునే ప్రేమించి ఉంటుంది. ఈ మధ్యను వాళ్ళిద్దరూ కల్సి తిరుగుతున్నారుకదా!' అన్నాడు కాశీ విశ్వనాథం యేమీ తొణకకుండా.

'ఏమిటి? ఆ కులం. కుటుంబం యేమీ లేనివాడినా అమ్మాయి ప్రేమించింది?' అన్నది అన్నపూర్ణమ్మ నిర్ఘాంతపోయి.

'పూర్ణా! రజనికుమారుకు నీ కూతురును యిచ్చి, పెళ్ళిచేస్తే చెయ్! లేకపోతే మానెయ్! అంతేగాని అతన్ని కులం, కుటుంబం లేనివాడని మాత్రం నిందించకు' అంటూ కాశీవిశ్వనాథం చెప్పడం ప్రారంభించాడు.

'సంఘజీవనం సక్రమంగా జరగడానికి ఒకప్పుడు ఈ కులవ్యవస్థ యేర్పడింది. కాని దాని అవసరం చాలాకాలం క్రిందటే తీరిపోయింది. అందుచేతనే అది యిప్పుడు క్రమంగా నశించిపోతున్నది. రాజకీయ వాతు



# అనగనగా...

కులు తమ స్వార్థంకోసం కులం పేరును వాడుకోకుండా ఉన్నట్లయితే, కులవ్యవస్థ యిప్పటికే నశించిపోయి ఉండేది. కుల వ్యవస్థను రక్షించడానికి యెవరు యెంత ప్రయత్నం చేసినప్పటికీ, ఈ వ్యవస్థ కొద్ది కాలంలోనే నశించిపోతుంది. అందుచేత రజనీకుమారు కులం గురించి నువ్వు ఆలోచించనక్కరలేదు. కులం యేదైనప్పటికీ అతను కూడా హిందువుడే కదా! అది చాలు.

ఇక కుటుంబం గురించి ఆలోచిద్దాం. ఒకవ్యక్తి తాలూకు మంచిచెడ్డలు మనకు తెలియనప్పుడు, అతని కుటుంబం గురించి మనం తెలుసుకోవలసి ఉంది. కుటుంబం మంచిదయితే, ఆ వ్యక్తి కూడా మంచివాడై ఉంటాడనీ, కుటుంబం చెడ్డదైతే ఆవ్యక్తి కూడా చెడ్డవాడై ఉంటాడనీ మనం ఊహిస్తాం.

చెట్టునున్న పండు కొయ్యడానికి కొంకి కర్రలాగ ఒకవ్యక్తి మంచిచెడ్డలను గురించి తెల్సుకోవడానికి అతని కుటుంబం తాలూకు వివరాలు ఉపయోగపడతాయి. పండు చేతికి అందనప్పుడే కొంకికర్ర అవసరం ఉంది కాని పండే చేతికి అందుతున్నప్పుడు కొంకి కర్రతో అవసరం యేముంది?

ఒకవ్యక్తి తాలూకు మంచి చెడ్డలు మనకు పూర్తిగా తెలిసినప్పుడు, అతని కుటుంబ వివరాలను గురించి ఆలోచించడం యెందుకు?

అందుచేత కులం, కుటుంబం లేక పోవడం అనర్హత యేమీ కాదు.

రజనీకుమారు మంచిచెడ్డలు నీకు తెలుసును కాబట్టి అతనికి సరళను యిచ్చి పెళ్ళిచెయ్యడమో, మానడమో ఆలోచించు' అన్నాడు కాశీవిశ్వనాథం.

భర్త ఉపన్యాసాన్ని సావధానంగా విన్న అన్నపూర్ణమ్మ 'కూతురు ప్రేమించడమూ బాగానే ఉంది. తండ్రి దాన్ని సమర్థించడమూ బాగానే ఉంది' అని తనలో తాను అనుకొన్నట్లుగా బయటికి అంది.

దానికి కాశీవిశ్వనాథం యేమీ మాట్లాడ లేదు.

అన్నపూర్ణమ్మ వెంటనే రజనీకుమారు మంచిచెడ్డలను బేరీజువేయడం ప్రారం


సువర్ణ సుందరికి సుగంధ చందనం
గోకుల్ సాంటాల్ పౌడరును మీ శరీర మంతా వాడండి. మీరు ఇంతవరకు కానని సుగంధ చందన సువాసనను అనుభవించండి.
గోకుల్
సాంటాల్ టాయలెట్ పౌడరు
తయారీలు :
టి.యస్.ఆర్. &
కంపెని, మద్రాసు
మద్రాసు - 89
ADWAVE TSR 19 TEL

# అనగనగా...

భించింది.

'రజనీకుమార్ చదువుకున్నవాడు, బుద్ధిమంతుడు. మనిషికూడా బాగానే ఉంటాడు అంతవరకూ బాగానే ఉంది కాని అతను బొత్తిగా డబ్బులేనివాడు. దీన్నికూడా యెలాగో సరిపెట్టుకోవచ్చును.

సరళ తమకు ఒక్కగా నొక్కకూతురు. తమకు చాలా డబ్బు ఉంది. ఈ డబ్బంతా సరళకే చెందుతుంది. 'ప్రభుత్వం యేవో పరిమితులు పెడుతుంది. దానివలన తమ ఆస్తిలోనే కొంతభాగం పోవచ్చు'నని భర్త తనతో యిదివరకు రెండు మూడుసార్లు అనడంకూడా జరిగింది. అందుచేత రజనీకుమారుకు ఆస్తిలేదని తాము అంతగా ఆలోచించవలసిన అవసరంలేదు.

ఇక పోతే, రజనీకుమారును గురించి ముఖ్యంగా ఆలోచించవలసిన విషయం ప్రపంచంలో అతను యేకాకి. అనాథాశ్రమంలో పెరిగాడు. కుటుంబం యెవరూ లేరు. అతని కులం యేమిటో కూడా తెలియదు.

కులాన్ని గురించి పట్టించుకోనక్కరలేదని తన భర్త యిప్పుడు అనడమే కాదు. ఇదివరకూడా ఆయన కులవ్యవస్థను వ్యతిరేకిస్తూ మాట్లాడడం ఆమె చాలాసార్లు విన్నది. అందుచేత ఆమెకూడా కులాన్ని గురించి అంతగా ఆలోచించలేదు.

'నా' అనేవాళ్ళు యెవరూ లేని వ్యక్తిని తన కూతురు పెళ్ళిచేసుకొంటాననడం ఆమెకు యిష్టం లేకపోయింది.

రజనీకుమారుకు తల్లిదండ్రులూ, అన్నదమ్ములూ యెవరూ లేరు కాబట్టి అతను తమవద్దనే ఉండిపోవచ్చుననే విషయం స్ఫురించగానే ఆమెకు చాలా సంతోషం కలిగింది.

డబ్బు లేకపోయినా, రజనీకుమార్ చిన్నతనంలోనే పేరు సంపాదించాడన్న విషయం కూడా ఆమెకు సంతృప్తిని కలిగించింది.

రజనీకుమారులో యిటువంటి మంచి విషయాలు ఉన్నప్పటికీ, అతనికి యెవరూ లేకపోవడం లోటుగానే ఆమెకు కన్పించింది.

అన్ని సంగతులూ ఆలోచించినమీదట, సరళ రజనీకుమారును పెళ్ళిచేసుకొంటాననడాన్ని అన్నపూర్ణమ్మ అంగీకరించనూ లేకపోయింది; వ్యతిరేకించనూ లేకపోయింది.

ఇటువంటి సందిగ్ధావస్థలో ఉండగా ఆమెకు యింకో ఆలోచన వచ్చింది.

ఇంతకూ సరళ రజనీకుమారును పెళ్ళిచేసుకొంటానని అంటున్నదనే విషయం తన భర్త ఊహించి చెప్పినదే కాని సరళ స్వయంగా యేమీ చెప్పలేదు కదా! ఒకవేళ తన భర్త చేసిన ఊహ నిజం కాకపోయినట్లయితే, యిప్పుడు తాను యిదంతా ఆలోచించడం అనవసరమే కదా! అందుచేత తన భర్త అంటున్నమాట నిజమో, కాదో సరళనే అడిగి తేల్చాలి' అని ఒక నిర్ణయానికి వచ్చింది అన్నపూర్ణమ్మ.

ఆ రాత్రి కాశీ విశ్వనాథం, అన్నపూర్ణమ్మా, సరళా ఒకేసారి భోజనం చేశారు. భోజనాలు అయిపోయిన తరువాత సరళ తన గదిలోనికి వెళ్ళిపోవడానికి లేచింది.

'సరళా! మీ నాన్నగారు అంటున్నమాట నిజమేనా?' అని కూతురును ప్రశ్నించింది అన్నపూర్ణమ్మ.

తల్లి ఆకస్మికంగా వేసిన ప్రశ్న సరళకు అర్థంకాలేదు. అందుచేత ఆమె 'ఏంమాట?' అని తల్లిని తిరిగి అడిగింది.

'అదే, నువ్వు రజనీకుమారును పెళ్ళి కొంటానని అంటున్నావని.'

సరళ సిగ్గుపడి మాట్లాడలేదు.

'ఇంతవరకూవచ్చాక ఆలస్యం చేయడం యెందుకు? నీ యిష్టం యేమిటో స్పష్టంగా చెపితే, మీ నాన్నగారు అతన్ని పిలిపించి మాట్లాడతారు' అన్నది అన్నపూర్ణమ్మ, సరళ అభిప్రాయం యేమిటో వెంటనే తేల్చాలనే ఉద్దేశంతో.

రజనీకుమారుతో తన వివాహానికి తన తల్లి అంత సులువుగా అంగీకరిస్తుందని సరళ అనుకోలేదు. అందుచేత తల్లిమాటలు సరళకు చాలా సంతోషాన్ని కలిగించాయి.

సరళ సిగ్గుతో 'మీ యిష్టం' అనేసి అక్కడనుంచి వెళ్ళిపోయింది.

'నా అంచనాను నువ్వు నమ్మలేదన్న మాట' అన్నాడు కాశీవిశ్వనాథం.

'అంచనాలతోను నమ్మకాలతోను యిక నిమిత్తం యేముంది? తన యిష్టం యేమిటో అమ్మాయి స్పష్టంగానే చెప్పింది కదా!'

'అమ్మాయి యిష్టం మాట సరే కాని నీకుమాత్రం యిష్టం కాలేదన్నమాట!'

'అమ్మాయికి, మీకూ యిష్టం అయి నప్పుడు నాకుమాత్రం యిష్టం కాకపోతుందా?' అన్నది అన్నపూర్ణమ్మ తన అయిష్టాన్ని వెల్లడించకుండా

'రజనీకుమారుతో సరళ వివాహం తన భార్యకు అంతగా యిష్టంలే'దని కాశీవిశ్వనాధం గ్రహించి, ఊరుకున్నాడు

కొంచెంసేపు అయిన తరువాత అన్నపూర్ణమ్మ 'ఇక ఆలస్యం చెయ్యడం యెందుకు? రేపు రాత్రికి ఆ అబ్బాయిని పిలిపించి, మాట్లాడండి!' అన్నది.

'రేపు రాత్రికి నాకు వేరే పని ఉంది విల్లుండి శనివారం రాత్రి మాట్లాడదాం' అన్నాడు కాశీవిశ్వనాధం.

దానికి అన్నపూర్ణమ్మ యేమీ మాట్లాడలేదు

శనివారం నాటి రాత్రి రజనీకుమార్ కాశీవిశ్వనాధంతోపాటు భోజనం చేశాడు.

భోజనాలు అయిన తరువాత కాశీవిశ్వనాధం, అన్నపూర్ణమ్మా రజనీకుమారూ హాల్లో కూర్చున్నారు

అప్పుడు వారు మాట్లాడబోయే విషయం సరళకు తెలుసును కాబట్టి వారి సంభాషణ వినబడేటట్లుగా ఆమె గదిలో కిటికీ వద్ద నిలబడింది.

ఏవో మామూలు మాటలు అయిన తరువాత కాశీ విశ్వనాధం 'రజనీకుమార్! నీ పెళ్లి విషయం నువ్వు యేమిటి ఆలోచించావు?' అని ప్రశ్నించాడు

'ముందు బోసుగారి వద్ద యీ ట్రైనింగు పూర్తవ్వాలికదండీ!'

'ట్రైనింగుకేముంది? కొద్దిరోజుల్లో అదే పూర్తవుతుంది'

'ట్రైనింగు పూర్తయిన వెంటనే, నేను యేదో ఒక ఉద్యోగం చూసుకోవాలి'

'అది ఒక పెద్ద సమస్యేమీ కాదు నీకు కొంతపేరు ఉంది కాబట్టి నువ్వు స్వతంత్రంగా ఉండి, బొమ్మలు గీసినా యెవరో ఒకరు తీసుకొంటారు. లేదా, నీకు ఉద్యోగమే కావాలంటే, యేదో ఉద్యోగం నేనే చూస్తాను'

'థేంక్స్ సార్'

'అది సరేకాని, తరువాత నీ పెళ్ళిమాట యేమిటి?' అని మళ్ళీ అడిగాడు కాశీ విశ్వనాధం.

'మీ యిష్టం. మొన్నటిరోజున మీరే అన్నారుగా, యేదో ఒక పిల్లను చూసి, పెళ్ళి చేస్తానని' అని అన్నాడు రజనీకుమార్ చిరునవ్వుతో.

ఆ మాటలకు కాశీ విశ్వనాధానికూడా నవ్వు వచ్చింది కాని అతను దాన్ని ఆపుకొని మీరు యిద్దరూ తోడు దొంగలు 'మీ యిష్టం, మీ యిష్టం'. అని మాతో అంటూనే మీరు మీ యిష్టం వచ్చినట్లు చేస్తున్నారు' అన్నాడు.

రజనీకుమార్ ఆ మాటలు విని చిరునవ్వు నవ్వుతూ ఊరుకున్నాడు కాని యేమీ మాట్లాడలేదు

ఇంత ముఖ్యమైన సంభాషణ ఆ ధోరణిలో జరగడం అన్నపూర్ణమ్మకు యిష్టం లేదు. అందుచేత ఆమె 'స్పష్టంగా అడగండి' అని భర్తతో అంది.

వెంటనే కాశీ విశ్వనాధం 'రజనీకుమార్! నిన్ను నేనొక మాట అడుగుతాను: నువ్వు యేమీ సందేహించకుండా సమాధానం చెప్పు! సరళ గురించి నీ అభిప్రాయం యేమిటి? సరళ నీకు నచ్చిందా?' అని అడిగాడు

'విశ్వనాధంగారూ! 'నా పరిస్థితి యేమిటో మీకు పూర్తిగా తెలుసు. నా స్థితికి మీ స్థితికి చాలా తేడా ఉంది. నేను అనాధాశ్రమంలో పెరిగాను మీరు లక్ష్మీసంపన్నులు అందుచేత సరళ నాకు నచ్చడం కంటె మీకు, సరళకు నేను నచ్చడం ముఖ్యం' అన్నాడు రజనీకుమార్,

ఆ సమాధానం అన్నపూర్ణమ్మకు సంతృప్తిని కలిగించింది.

'మాకు నచ్చబట్టేకదా! నీతో యీ విషయం మాట్లాడుతున్నాం' అన్నాడు కాశీ విశ్వనాధం.

'సరళా, మీరూ పూర్తిగా యిష్టపడినట్లయితే, సరళను వివాహం చేసుకోడానికి నాకు అభ్యంతరం యేమీ లేదు' అన్నాడు రజనీకుమార్.

కాశీ విశ్వనాధం అన్నపూర్ణమ్మ వైపు చూశాడు. రజనీకుమారు సమాధానం ఆమెకు సంతోషాన్ని కలిగించినట్లు అతనికి కన్పించింది

'వచ్చే నెలాఖరుకు నా ట్రైనింగు పూర్తయి పోతుందనుకుంటాను' అన్నాడు



## అనగనగా...

కాశీ విశ్వనాథం.

"అవునండి"

'రెండు నెలల తరువాత మూఢం; శూన్యమాసం వస్తాయి. కొన్నాళ్ళపాటు ముహూర్తాలు ఉండవు' అన్నది అన్నపూర్ణమ్మ మధ్యలో జోక్యం చేసుకొని.

'అయితే, నీ ట్రైనింగు పూర్తయిన వెంటనే ముహూర్తాలు యేం ఉన్నాయో; చూడమంటాను' అన్నాడు కాశీ విశ్వనాథం రజనీకుమార్.తో.

'నేను వెంటనే వివాహం చేసుకొనడానికి వీల్లేదండి' అన్నాడు రజనీకుమార్.

ఆ మాట విని కాశీ విశ్వనాథం, అన్నపూర్ణమ్మా, సరళా కూడా ఆశ్చర్యపోయారు.

'ఏం?' అని ప్రశ్నించాడు కాశీ విశ్వనాథం.

'ఇదివరకు నేనొక వాగ్దానాన్ని చేశాను. నేను వివాహం చేసుకొనే ముందు ఆ వాగ్దానాన్ని నెరవేర్చాలి'

'ఏమిటా వాగ్దానం?' అని అడిగాడు కాశీ విశ్వనాథం ఆతృతగా.

రజనీకుమారు చేసిన వాగ్దానం యేమిటో తెల్సుకోవాలని అన్నపూర్ణమ్మా, సరళా కూడా ఆతృతగా ఉన్నారు.

అప్పుడు రజనీకుమార్ శాంత మరణ సమయంలో ఆమెకు తాను చేసిన వాగ్దానాన్ని గురించీ, తనకు తెలుసున్నంత వరకూ రామ్మూర్తిగారి కుటుంబ పరిస్థితిని గురించీ చెప్పాడు.

'వాగ్దానం చేసిన తరువాత నెరవేర్చవలసిందే' అన్నాడు కాశీ విశ్వనాథం.

'అందుకు డబ్బు కావాలి కదండీ! దాని కోసమే నేను వివాహానికి ముందు కొంత కాలం ఉద్యోగం చేద్దామనుకొంటున్నాను' అన్నాడు రజనీకుమార్.

'ఆ డబ్బుకోసం యిప్పుడు నువ్వు ఉద్యోగం చేయనక్కరలేదు మా అమ్మాయి పుట్టినప్పటినుంచీ, అల్లుడుకోసమని ప్రతి సంవత్సరం నేను కొంత డబ్బు బ్యాంకులో వేస్తున్నాను ఆ డబ్బు యిప్పుడు లక్ష రూపాయలపైన ఉంది. నువ్వు ఆ డబ్బు వాడుకోవచ్చును.'

'కట్నం తీసుకోవడం నాకు యిష్టం లేదండి! కష్టపడి నేను డబ్బు సంపాదిస్తాను!

'కష్టపడి డబ్బు సంపాదించగలనన్న ధైర్యం నీకు ఉందా?' అని అడిగాడు కాశీ విశ్వనాథం.

'పూర్తిగా ఉంది' అన్నాడు రజనీకుమార్ ఆత్మనిశ్చయంతో.

'అయితే యీ డబ్బు నువ్వు అప్పుగా తీసుకో! నువ్వు కష్టపడి సంపాదించిన తరవాత తీర్చివేయవచ్చును' అన్నాడు కాశీ విశ్వనాథం.

దానికి రజనీకుమార్ కొంచెంసేపు ఆలోచించి 'సరేలెండి' అన్నాడు

(ఇంకా ఉంది)

# చికాగో తెలుగు సమితి

ఉద్యోగికీ దూర భూమి లేదు అన్నారు.

ఆరోజుల్లో ఆఫ్రికా, మలయా, సింగపూరు, బర్మా, సిలోను మొదలగు దేశాలకువెళ్ళి చాలమట్టుకు వ్యాపారము చేసేవారు. ఆ తరువాత గత పాతిక సంవత్సరాలలో చాలామంది ఐరోపా, ఇంగ్లాండు వెళ్లేవారు. ఇప్పుడిప్పుడు చాలమంది అమెరికా వెడుతున్నారు. అయితే చాలామంది పెద్ద చదువులకి వెళ్ళుతున్నవారే! మొత్తానికి అమెరికాలో ఏ ప్రాంతానికివెళ్ళినా భారతీయులు కనిపిస్తారు.

మనదేశం అన్నిభాగాలనుంచి వచ్చిన వారున్నారు. చికాగో ప్రాంతంలోనే 7000 వరకు వున్నారంటారు. దాంట్లో 300 మంది కుటుంబాలు తెలుగు మాట్లాడే వారన్నారు.

దూరంగా వున్నప్పుడే ఎక్కువ ఆత్మీయత అనిపిస్తూ వుంటుంది. ఇక్కడ సంస్కృతి, వాతావరణం, జీవితవిధానాలు అన్నికూడ మనకన్నా వేరు కనుక చాల వరకు ఎవరి పన్లలో వాళ్ళుండిపోతారు. తెలుగు సమితి పేరులో పదిమంది కలుసుకోవటానికి వీలుంటుందని, పదిమంది వాళ్ళ అనుభవాలు, పదిమందికి ఉపయోగపడే అవకాశం చర్చించుకునే అవకాశం కలుగుతుందని, చికాగో వంటి పెద్ద పట్నంలో ఎవరుకూడ తెలవదు కాబట్టి ఈవిధంగానైనా అటువంటి అవకాశం వుంటుందని తెలుగుసమితి వివిధ కార్యక్రమాలు జరిపి వీలైనంతమంది తెలుగువారిని పరిచయం చెయ్యాలని నిర్ణయం. చాలవరకు దాంట్లో సఫలీకృతులమైనామనే చెప్పాలి.

రోజులు గడుస్తున్నకొద్దీ సమితి కార్యనిర్వాహకుల్లో మార్పులు వస్తున్నకొద్దీ కొత్తవాళ్ళు కొత్తకొత్త కార్యక్రమాలకు రూపురేఖలు దిద్ది తెలుగుసమితి సమావేశాలకు రావటానికి సభ్యుల్లో ఉత్సాహం కలిగించటానికి ప్రయత్నిస్తున్నారు.

ఈ దేశంలో వాతావరణం, ఆహారం అలవాట్లు, సంస్కృతి, అన్నీ మన అలవాట్లకు వ్యతిరేకం, వారంరోజుల్లో ఉద్యోగం, శని ఆదివారాల్లో ఇంట్లోపని. పనివాళ్ళు వుండవందువల్ల అంట్లు తోముకోవటం, బట్టలు వుతుక్కోవటం, బజారు పని యిటువంటి పన్లతోనే జీవితాలు గడచిపోతుంటాయి. అందువల్ల చికాగోలో ఇంతమంది తెలుగువారి కుటుంబాలున్నా ఒకరితో ఒకరికి పరిచయం వుండదు. అందువల్ల అసోసియేషన్ పేరుతో పదిమంది కలుసుకొనే అవకాశం వుంటుందని, ఎవరు ఎవరో తెలుసుకునే అవకాశం వుంటుందని కొన్ని కార్యక్రమాలు ఏర్పాటు చేసాము.

ఈ సంవత్సర కార్యక్రమాలలో రెండు నెలలకొక్కసారిచొప్పున 6 తెలుగు సినిమాలు, వేసవిలో ఒక పిక్‌నిక్ చేశాము. పిక్‌నిక్‌కు చాలమంది సభ్యులు వంటలు చేసుకు రావటం, ఒక వందమందిదాకా పాల్గొనటం, భోజనాలు తరవాత కొంచెపు సంగీత కార్యక్రమంతో ముగించాము. 1972 ఆఖరి వేడుకగా దీపావళి జరిపించాము. కాఫీ ఫలహారాలతో ప్రారంభం అయి సంగీతం, హాస్యంతో కూడుకున్న వినోదప్రదర్శన తర్వాత సమావేశం ముగించాము. శ్రీవిజయసారధి ఆనాటి కార్యక్రమానికి రూపకల్పనచేసి, రూపురేఖలుదిద్ది, సూత్రధారిగ బాధ్యత వహించారు. శ్రీ మహమద షుజాత్, కమలారాజు, లక్ష్మీసుబ్బయ్య లక్ష్మీసూర్యనారాయణ, ప్రొతుసి, రామన్ పాపయ్య, రామకృష్ణ మొదలగువారు వారి సంగీత వాద్యబృందంతో, దీపావళి విజయవంతం అవటానికి బాధ్యులుఅయి ప్రేక్షకుల మన్నలను అందుకున్నారు. ఇటువంటి కార్యక్రమాలే కాకుండ మనదేశంనుంచి ఎవరైనా కళాకారులువస్తే వారిని సభ్యులకు పరిచయం చేయాలని, వారికి ప్రోత్సాహం యివ్వాలని మా ఆశయం. 1971 లో శ్రీ ఘంటసాలగారు తమ వాద్యబృందంతో మమ్మందరిని సంతోషపరచిరి. ఇందువల్ల ఇటువంటి కళాకారు లెవరైనా ఇక్కడికి రావాలని మా అత్యంత ఆశ, ప్రయత్నం. ఈ సందర్భంలో అసోసియేషనుకు కాని, లేక శ్రీనివాసన్ లేక శ్రీ జయసారధివారికి గాని వ్రాసి వివరాలు చర్చించుకోవచ్చును.

1. Dr. T. Sreenivasan,
261, Brookhaven Dr,
Elk Grove Village,
Ill, 60007.

2. Sri K. Vijayasaradhi,
501, W. Belmont, 701,
Chicago,
Ill, 60657.

— ఒక విలేఖరి



చికాగోలో ఘంటసాల వాద్య బృందం.

థియోడోర్ రోస్‌బరీ

# సుఖవ్యాధుల చరిత్ర

## సిఫిలిస్, గొనోరియా వ్యాధుల లక్షణాలు

(గత సంచిక తరువాయి)

సుఖవ్యాధులంటే—ముఖ్యంగా సిఫిలిస్, గొనోరియాలు. ఇవి పూర్తిగా సెక్స్‌కు సంబంధించిన వ్యాధులు. కేవలం సంభోగం వల్ల విస్తృతమయ్యే వ్యాధులు. షాంక్రాయిడ్, ఎల్‌జివి, గ్రాన్యులోమా ఇన్‌గ్వినేల్ అనే వ్యాధులు కూడా ఈ రకమైనవే. కాని, అంత ప్రమాదకరమైనవి కాదు.

ఈ సూక్ష్మజీవులు తక్కిన అంటు వ్యాధులకి సంబంధించిన సూక్ష్మజీవులంతటి బలమైనవి కావు. సుఖవ్యాధులకి సంబంధించిన సూక్ష్మజీవులు ఎక్కువ సంఖ్యలో వృద్ధి అవడం సహజమే కాని వెంటనే చచ్చిపోతాయి. వీటి ఆయుర్దాయం చాలా తక్కువ. మానవ శరీరంలో తప్పితే ఇతర చోట్ల ఇవి బతికే అవకాశం లేదు. అందు చేత సంభోగ సమయంలో తప్పితే—తదితరంగా ఇవి మరొకరిలో ప్రవేశించడానికి వీలుకాదు. గాలి, నీరుద్వారా సోకే అంటు రోగం కాదిది.

అంగము చివర చర్మంలో చిన్న పొక్కు లేదా వాపుతో ఈ వ్యాధి ఆరంభమవుతుంది. (స్త్రీ పురుషులిద్దరికీ సమంగా వచ్చే వ్యాధి ఇది) మొటిమలాగా లేచిన దీని చుట్టుపక్కల కొంచెం గట్టిగా కూడా వుంటుంది.

ఈ పొక్కు ఒక్కటిగా మాత్రమే లేస్తుంది. బాధ వుండదు. ఇది రోజు రోజుగా ఎదుగుతుంది. కొన్నివారాల్లో గోళీకాయ అంత అవుతుంది. అప్పుడు పగిలి కురుపుగా తయారవుతుంది. చీము కారడం ఆరంభించినప్పుడు సిఫిలిస్ అని నిర్ధారణ చేసుకోవచ్చు.

సిఫిలిస్ వ్యాధికి ఈ వుందు ఒక నిర్ధారణ. ఇది రెండో రకంగా కూడా కనిపిస్తూ వుంటుంది. శరీరంమీద అంతటా గాని, కొన్నిచోట్లగాని ఈ వ్యాధి సూచనలు కనిపించవచ్చు. అరిచేతులు, అరికాళ్ళు, నోరు మర్మాయవాలు అంతటా ఈ వ్యాధి సోకిన సూచనలు కనిపిస్తాయి. కాని, ఇది రెండవ దశ. మొదటి దశ వుండు—తరవాత మార్పు ఇది. ఈ మార్పు జరగడానికి ఒకటినుంచి మూడు మాసాలు దాకా పడుతుంది.

చెమ్మగాను, తేమగాను వున్న శరీరం ఈ వ్యాధికి మంచి ఆహారం. అటువంటి చోట్ల ఇది విపరీతమైన ప్రభావం చూపిస్తూ వుంటుంది. ఈ వ్యాధి ఆరంభమైన మొదట్లో అంత బాధగా వుండదు.

ఈ వ్యాధి సోకిన ఆరంభంలో 'మాత్రమే' అంటురోగంగా వుంటుందని చాలమంది అంటారు. వ్యాధి ముదిరిన తర్వాత శరీరంలో చాలా పరిణామాలు వస్తాయి. అవి భయంకరంగానూ, ప్రమాదకరంగానూ ముదురుతాయి. వ్యాధి బాగా ముదిరిపోయిన తర్వాత—శరీరంలో సిఫిలిస్ సూక్ష్మజీవులు పూర్తిగా అలుముకుపోయినప్పటికీ— ఇది అంటురోగం కాదని ప్రముఖుల అభిప్రాయం.

బాగా ముదిరిపోయిన ఈ వ్యాధి రక్తకణాలనీ, గుండెనీ, కళ్ళనీ నాడీ కేంద్రాన్నీ దెబ్బ తీస్తుంది. ఒక్కొటొకటిగా గాని, అన్నీ ఒక్కసారిగా గాని ఈ వ్యాధికి బలి కావొచ్చు. ఒకసారి ఈ రకమైన తీవ్ర స్థితికి వచ్చాక మళ్లీ బాగుచేయడం ఎవరి వశమూ కాదు. రోగాన్ని ఉధృతం కాకుండా ఆపగలమేమో కాని, తగ్గించడం కష్టం.

### గనేరియా

సిఫిలిస్‌లాగే మరో దారుణమైన జబ్బు గనేరియా. సంభోగంతర్వాత కొద్దిరోజుల్లో గనేరియా లక్షణాలు కనిపిస్తాయి. పురుషాంగం లోపల, స్త్రీ మర్మావయవంలోనూ ఈ లక్షణాలు కనిపిస్తాయి. ఈ జబ్బు చాలా అకస్మాత్తుగా కూడా వస్తుంది.

మగవాళ్లల్లో అయితే — అస్తమానం మూత్రవిసర్జన చెయ్యాలనిపిస్తుంది. మహా మంటగా కూడా వుంటుంది. మూత్రంతో పాటు చీముకూడా బయల్వెడలుతుంది.



విటునికోసం ఎదురు చూసే ఒక వ్యభిచారిణి.

ఆడవాళ్లల్లో కూడా మగవాళ్లలోలాగే మంటా, చీమూ వుంటుంది. బాధ కూడా అదేవిధంగా వుంటుంది. చాలా కేసుల్లో 'ఆసనం' కూడా ఈ వ్యాధికి గురి అవుతుంది.

ఎంత ఆరోగ్యంగా వున్నప్పటికీ ఈ వ్యాధి అంటుకుంటుంది. మొదట్లో అంత ప్రమాదకరంగా కనిపించదు. ఈ రోగం సోకిన ఆరంభంలో (సిఫిలిస్‌లాగే) ఎక్కువ మందికి ప్రాకడానికి అవకాశం వుంది. అంతేకాకుండా ఈ జబ్బు వున్నంతకాలమూ అంటువ్యాధిగానే వుంటుంది. అంటే, ఇది సిఫిలిస్ కంటే ప్రమాదకరమైనట్టే!

గుండె, కీళ్లు మొదలైనవాటి జాయింట్లమీద ఈ వ్యాధి ప్రభావం

తీక్ష్ణంగా వుంటుంది. రక్తంలోని అనేక రకాలయిన జీవధాతువులు ఈ వ్యాధికి బలి అవుతాయి.

గనేరియా వున్న వారి బిడ్డలకి ఈ వ్యాధి తప్పకుండా సోకుతుంది. దీని ప్రభావం ఆ బిడ్డల కళ్లల్లో కనిపిస్తుంది. కళ్లు వాయడం, పుసులు కట్టడం, కొన్ని కొన్ని సందర్భాల్లో పూర్తిగా కళ్లుపోవడం కూడా వుంటుంది.

ఈ వ్యాధి వున్నవారికి పిల్లలుపుట్టడం అరుదు.

జననేంద్రియ ద్వారంనుంచి శిశువు బయటికి రావడంద్వారా ఈ వ్యాధి సోకుతుంది. పుట్టిన కొద్దిరోజుల్లో ఈ వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి.

సిల్వర్ నైట్రేట్ సొల్యూషన్, లేదా పెన్సిలిన్ డ్రాప్స్ కళ్లలో వెయ్యడంద్వారా శిశువుల్లో ఈ వ్యాధిని నివారించవచ్చు.

మరో మూడు రకాలయిన సుఖవ్యాధు లున్నాయి గాని, అవి చాలా హీనమైనవి. అరుదుగా కనిపిస్తూ వుంటాయి.


షాంక్రోయిడ్ అనే వ్యాధి అంగం వాయడంద్వారా ఆరంభమవుంది. విల్‌జివి (లిమ్ఫోగ్రాన్యులోమా వెనిరియమ్) కూడా ఇదేవిధంగా బయటపడవచ్చు. పొక్కులాగా కూడా లేవవచ్చు. ఇది అంతగా పట్టించు కునేట్లు వుండదు.

స్త్రీలలో అయితే ఈ వ్యాధి ముదిరిన తర్వాత వచ్చే చీముద్వారా తెలుస్తుంది. విల్. జి. వి. వ్యాధి ముదిరినప్పుడు దాని లక్షణాలు వేరుగా వుంటాయి. వచ్చిన పొక్కు ముదిరి పగలడంద్వారా ఆ చీము చాలా రంధ్రాలగుండా బయటికి వస్తుంది. అంటే, ఆ చుట్టూ తూట్లు తూట్లుగా పడుతుందన్నమాట. కోసినట్టుగా కూడా అవుతుంది. అపరిమితమైన బాధ పెడుతుంది.

గ్రాన్యులోమా ఇన్‌గ్వినేల్ నెమ్మది నెమ్మదిగా పాకుతుంది. చిన్న కురుపులాగా ఈ వ్యాధి బహిర్గతమవుతుంది. దీనినే 'డోనోవానోసిస్' అని కూడా అంటారు. డోనోవానోసిస్ అనే అతను ఈ వ్యాధిలో లక్షణాల్ని బయటపెట్టాడు గనక ఆ పేరు వచ్చింది. అంగంచుట్టూ వాయడం చిన్న చిన్న పొక్కులు లేవడంద్వారా ఈ వ్యాధిని కనిపెట్టవచ్చు.

షాన్‌క్రోయిడ్, విల్‌జివి, గ్రాన్యులోమా అన్నీ ఒకలాగే వుంటాయి గాని సూక్ష్మ క్రిములని కనిపెట్టడం ద్వారా ఈ వ్యాధుల వేర్వేరు స్వరూపాలని కనిపెట్టవచ్చు.

(ఇంకా ఉంది)



చేయబడినా?' అనేడు అనువాదక వ్యాసం చరిత్ర మరుగున దాగియున్న ఎన్నో అద్భుతమైన విషయా లను తెలుగుపాఠకుల కందించింది. అనువాదకులు శ్రీ అకుండి నారాయణమూర్తిగార్కి, మీకూ నా ధన్యవాదాలు. ఈ వ్యాసాన్ని నేను మొదట ఆంగ్ల ములో తరువాత 'ది ఇల్లస్ట్రేటెడ్ వీక్లీ' లోను చదివాను. అయినా ఈ అనువాదం చదివి విషయాలు స్పష్టంగా తెలుసుకున్నట్లు, తృప్తి పొందలేక పోయాను. సామాన్య యూదులను రక్షించుటకు కంకణం కట్టుకొని, తన సర్వస్వమును త్యాగము చేసిన మా న వ తా వా ది గా జీసస్ స్మరణీయుడు.

—పొనుగుపాటి విష్ణుమూర్తి, బి. యస్.సి., (యానాం)

## ప్రజా ప్రతినిధులా?

రాష్ట్రము కాని రాష్ట్రము మధ్యప్రదేశ్ లోని జబల్పూరునందు ప్రత్యేక ఆంధ్రరాష్ట్రవాదులకు మద్దతుగా నూరు మంది ఆంధ్రవిద్యార్థులు జరుపు ఊరేగింపునకు స్థానిక హిందీ విద్యార్థుల సహకారం లభిస్తూంటే, తమ స్వంత నియోజక వర్గములో అమాయకప్రజలు సి.ఆర్.పి. బుల్లెట్లకు ఆహుతి అగుచున్నను 3 నెలల నుంచి తిరిగి చూడకుండా, కనీసము సానుభూతియైనను తెలుపని ఆ ప్రజా ప్రతినిధులు — ప్రజాప్రతినిధులా?

ఒక పట్టణములో సి.ఆర్.పి. కాల్పులను తిలకించి రాజధానికి వెళ్లిన నాయకునికి, 'ఆంధ్రకిశోర్' బిరుదుని ప్రసాదించినవారు మన నాయకులా? కాదు ఆటవికులు.

ఆంధ్రరాష్ట్రాన్ని రెండవ బంగ్లాదేశ్ లా తయారు చేస్తున్న ఈ ప్రజా ప్రతినిధులను (అధికారులను)

# ఉత్తరాలు


## (4వ పేజీ తరువాయి)

చరిత్రగాని, ఆంధ్రప్రజానీకం క్షమించదు. ప్రత్యేక రాష్ట్రము కొరకు అసువులు బాసిన ఆంధ్రప్రజల ఉసురు ఈ కారణభూతులకు జన్మజన్మలకు వద లదు.

—ఎస్. సర్వేశ్వరరావు, ఎం.కాం (ఫైనల్) (జబల్పూరు)

## ఎవరు?

కేంద్రప్రభుత్వ ధోరణి చూస్తుంటే మీకు ఉత్తరము వ్రాయకుండ ఉండలేకపోయాను. ప్రధాని ఆమె అనుచరులు ఆంధ్రలో ఉద్యమము జరుపుతున్నది కొంతమంది స్వార్థపరులు, భూస్వా ములు అంటున్నారు. ఎవరు స్వార్థపరులు? డాక్టర్లా? న్యాయవాదులా? ఉపాధ్యాయులా? విద్యార్థులా? వీరందరూ భూస్వాములేనా? ప్రధాని పార్టీనుండి 85మంది ఎం.ఎల్.ఏ.లు 26 మంది ఎం.ఎల్.సి.లు 11 మంది జిల్లాపరిషత్ ఛైర్మన్లు కాంగ్రెసు పార్టీకే రాజీనామా ఇచ్చారే, వీరందరు స్వార్థపరు లేనా? భూస్వాములేనా? స్వంత రాజధానిలో పరాయి వాడిలా ఆ ముల్కీరూల్సుకు, ప్రధాని పంచసూత్ర పథకానికి ఒప్పుకోక ప్రత్యేక ఆంధ్రరాష్ట్రము కోర డము తప్పా? ప్రత్యేక ఆంధ్ర ఇస్తే భూసంస్కర ణలు అమలు జరుపుతామని బి.వి.గారు చెప్పారుగా. రాష్ట్రపతి ఎలక్షన్ లో స్వంత ఆంధ్రుడు సంజీవ రెడ్డిని కాదని ప్రధాన్ని బలపరచిన ఆంధ్రుల పైనా అవనిందలు! —మల్లురాజారెడ్డి (గాండ్లపల్లె)




## ఆగు నేస్తం

చూస్తున్నావా నేస్తం. ఆంధ్రలో నేడు జరుగు తున్న అత్యాచారం. దారుణ మారణ హోమం. ఎక్కడ చూచినా హాహా కారాలు. ఎక్కడ చూసినా ఆర్త నాదాలు.

ఎక్కడో దేశము సరిహద్దుల దగ్గర కాపలా కాస్తూ, కయ్యానికి కాలుదువ్వే శత్రువుల గుండె లలో దింప వలసిన తూటాలను అమాయకులయిన ప్రజలపై ఇంత అమానుషంగా ఇంత క్రూరంగా ఉపయోగించే విధంగా చేసి నటువంటి ఈ కాంగ్రెస్ పెద్దలని ఏమనాలి నేస్తం?

ఇంత మారణ హోమం జరుగుతున్నా ఇంత మంది తమ ప్రాణాలను తృణ ప్రాయంగా వదులు కుంటున్నా, రాష్ట్రంలో ఇంకా సైనిక పటాలాన్ని మదింపుతున్నారు అంటే వీళ్లని ఏమనాలి?

ఇన్ని జరుగుతున్నా ప్రభుత్వం ఈ చనిపోయిన అమర వీరులకు సానుభూతి చూపటం అనే కని సపు మర్యాదను గూడా మరచిపోయి, అక్కడెక్కడో కలకత్తాలోనో, ఇంకా ఏ ఇతర రాష్ట్రాలలోనో, బస్సులను, రైళ్లను తగుల బెట్టడటం న్యాయమేనా అని వాపోయింది.

ఎప్పుడూ, ఏ నాడూ బైటకురాని స్త్రీలు సైతం నడి వీధులలోనికి వచ్చి నినాదాలు ఇస్తుంటే... నీకు తెలియదు నేస్తం! మా హృదయాలలో ఉవ్వె త్తున ఉప్పొంగుతున్న శౌర్యాన్ని, ఉత్సాహానికి, ఆనకట్టలు వేయటానికి ఈ ప్రభుత్వానికి సాధ్యం కాదు నేస్తం! ఆ మాత్రం నడిబజారులో నిలువ గల కాంగ్రెసు పెద్ద మనిషి, (సమైక్యతా వాది.) ఎవరయినా ఉన్నారా! నేస్తం.!!

అదికాదు నేస్తం, అటు తెలంగాణా సోదరులు స్నేహంగా విడిపోదాం అంటున్నారు. అందుకు సుము ఖంగా మేముకూడా ఉన్నాం. అటువంటప్పుడు మీరంతా సమైక్యం, మనమంతా సమైక్యం, అనే ఈ సమైక్యతా నాటకం ఏమిటో అర్థం గాదు!

నేస్తం పి. వి. గారు దిగారు. వారితోపాటు వారు సృష్టించిన 8 మంది మంత్రులు పాపం క్రొత్తగా ఇంట్లో కాలయినా పెట్టకుండానే తిలోదకా లిచ్చారు.

సరే వారు దిగిపోయారు. రాష్ట్రపతి పాలన అన్నారు. శాంతి భద్రతలు కాపాడతాము అన్నారు. ఈ నాల్గు రోజుల రాష్ట్రపతి పాలనలో 15 సార్లు కాల్పులు.

ఇందిరమ్మా! నీవు ఆడదానివి అని, మా ఆడ వాళ్లు అందరూ వోటు ఇచ్చారు. నీది ఆవు—దూడ గుర్తని పరమ సాధు జంతువని నమ్మి మేము వోటిచ్చాం. ఫలితంగా ఇంత మంది ప్రాణాలు తీస్తు కొన్నావు.

—కొంగర ఉమా మహేశ్వరరావు. (తెనాలి)

## అహింస కోసం విజ్ఞప్తి

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి ఇకి నైనా, 'ఆంధ్ర'ను సందర్శించితే పరిస్థితులు, కొంత కుదుట పడవచ్చు. ఆమెగారు ఢిల్లీలోవుండి కేంద్ర నాయకులను పంపించితే వారేమో హైదరా

జాదులోనే వుండి ఆంధ్రను పరిశీలించామని ఆమె గారికి బోధిస్తున్నారు. అసలు ఆంధ్రులకు చాలా అన్యాయం జరిగింది. ఇరు పక్షాల వారు విడిపోతాము అన్నప్పుడు 'వీల్లేదు' అని కేంద్రప్రభుత్వం ఖండితంగా చెప్పుతున్నది. ఆంధ్రలో రోజు రోజుకీ, పరిస్థితులు విషమించి పోతున్నాయి. రాష్ట్రపతి పాలన వచ్చినా లాభం లేకుండా పోతుంది. కనుక ఇప్పటికయినా ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి గారు జోక్యం కలుగ జేసుకుంటే, పరిస్థితులు చక్కపడుతాయి. ఇది ప్రజా వుద్యమం. దీనిని ఆప గలిగే శక్తి ఎవరికీ లేదు. కావున విభజన తప్పదు. సమైక్యతా వాదుల మంటూ మున్నాళ్ళ ముచ్చట కోసం ప్రాకులాడిన మంత్రులు ఇప్పటికైనా, బాగా ఆలోచించి క్షమాపణ చెప్పుకుని, శ్రీ బి. వి. సుబ్బారెడ్డితో చేరి, ఈ వుద్యమం నడిపితే బాగుంటుంది. లేక పోతే, ఆంధ్ర ప్రజలు వారిని క్షమించరు. వారికి తగిన రీతిన, బుద్ధి చెప్తారు. ప్రత్యేక ఆంధ్ర వచ్చి తీరుతుంది.

కాని ఒక్క మనవి—వుద్యమం నడిపే వారిని శాంతి యుతంగా, ప్రశాంతంగా అహింసా మార్గమున నడువ మని ప్రార్థిస్తున్నాను. దౌర్జన్య కార్యములు మనకే తీరని నష్టం. కావున ప్రశాంత మార్గమున ప్రత్యేక ఆంధ్రను సాధింతు తాము.

జై ఆంధ్రా

—శ్రీమతి జె. బాలామణి, (నెల్లూరు)

* * *

పెక్కేడ్లో ఆగిన వియత్నాం యుద్ధంను గూర్చి ఘనంగా స్వతంత్ర ప్రధాని ఇందిర తమ ఆనందాన్ని కలకత్తాలో వ్యక్తపరిచారట. ఆంధ్రలో జరుగుతున్న ఆ 'వియత్నాం లాంటి కాబోయే' యుద్ధాన్ని ఆపేందుకు ఎందుకు ప్రయత్నించలేదో?!

—యం. యస్. రాఘవాచార్ (పేరుపోముల)

## దొంగ ముల్కీలు

26—1—73 సంచికలో శ్రీ కె.వి.వి. బ్రహ్మానందరావు గారు వ్రాసిన వ్యాసము చాలా బాధకరంగా ఉంది. ఇందులో వారు నిజంగా, మనస్ఫూర్తిగా విమర్శించే స్వశక్తి యున్న యెడల వారు వ్రాసిన ప్రకారము రుజువు చేయుగలము, ఇక నాగార్జున సాగర్ విషయములో వారికి మాత్రం ఏమియు తెలియదు కాబోలు, వారుమాత్రం ఒకసారి నాగార్జున సాగర్ కుడికాలువ ఏవైపు వెళ్ళుచున్నదో చూచినవారికే అర్థమగును, కుడికాలువ మొత్తం గుంటూరు జిల్లాలో ఎన్నో ఎకరముల భూమికి ఉపయోగపడుచున్నది, విశాఖపట్టణములో యుండే నిజానిజాలు తెలియక విమర్శించడము భావ్యము కాదు. ఇక ఎడమకాలువ ఏ పరిస్థితులలో ఉన్నదో నాగార్జున సాగర్‌లో యున్న ఇంజనీర్లను తెల్సికొన్నచో వారికి అర్థము కాగలదు.

* * *

ఇక 2:1 గా ఇప్పటి పరిస్థితులలో మారినది. కాని దానిని అమలుపరచే సమయములోనే ప్రత్యేక రాష్ట్ర ఉద్యమము ప్రారంభమైనది. అట్టి పరిస్థితులలో అమలు పరచుదామన్న అసెంబ్లీలో వాళ్ల సంఖ్య ఎక్కువ, అటువంటి పరిస్థితులలో ఎలా అమలు పరచగలరు.

ఇక దొంగ సర్టిఫికేట్స్, ముల్కి (దొంగ) విషయములో ఆలోచించుదాం. తెలంగాణాలో 1969 అల్లరుల తర్వాత కూడా ఇప్పటి దొంగ ముల్కి సర్టిఫికేట్స్ సంపాదించి, ఉద్యోగాలు సంపాదించినారు. మీకు రుజువు కావాలంటే, వరంగల్, నిజామాబాదు, ఆదిలాబాదు, జిల్లాలలో ఆధారము చూపించ గలము. ఆధారములు లేనిదే ఎవరు కూడా ఎదుటి వ్యక్తిని విమర్శించరు, నిష్పక్షపాతంగా విమర్శించడమే మా ధ్యేయం, కాని కల్లి, బొల్లిమాటలుకల్పించి వ్రాయడము మా పనికాదని, ఇప్పటికైనా తెల్సుకొంటే ఎంతో సంతోషము!

పి. గంగాశివుడు, ఆల్టినేని రాజమల్లయ్య (జగిత్యాల)

* * *

ది. 26—1—73 సంచికలో జగిత్యాల సోదరులు వెలిబుచ్చిన అభిప్రాయం చాలా ఆశ్చర్యముగా ఉన్నది. పత్రికలో ప్రచురించబడుతున్న వ్యాసములు పక్షపాతముగా ఉన్నవో లేక యదార్థమో ఆ సోదరులు ఒక్కసారి ఆంధ్రప్రాంతములో పర్యటిస్తే, ఇక్కడ జరుగుతున్న నీచ ప్రవర్తన (ప్రభుత్వము వారిది) తెలుస్తుంది. పత్రిక తెలంగాణాలో బాన్ చేసినంతమాత్రాన దాచివుంచుట తగదు.

—కె. రాధాకృష్ణ, అచ్యుత రామయ్యరెడ్డి, హనుమాన్‌పేట, విజయవాడ—3. (ఆంధ్ర)

* * *

ఆంధ్రపత్రికలో ప్రచురితమవుతున్న కొందరు తెలంగాణా సోదరుల ఉత్తరాలు చదువుతుంటే ఆశ్చర్యం కలుగుతోంది. పత్రికలో ఏకపక్షంగా ఉండే వ్యాసాలు పడుతున్నాయని ఆరోపిస్తూ కొందరు, పక్షపాతంగా ఉండే వ్యాసాలు వేస్తున్నారు కాబట్టి మీ పత్రికని బ్యాన్ చేస్తాము అని బెదిరిస్తూ కొందరు ఉత్తరాలు వ్రాస్తున్నారు. 'ఒక విలేఖరి' గారు వ్రాసిన వ్యాసాన్ని దృష్టిలో ఉంచుకొని వీరు ఇలా వ్రాస్తున్నారనుకుంటాను. కాని ఆ వ్యాస రచయిత తన వ్యాసంతోపాటు అవసరమైన పట్టికలు వివరణలు ఇచ్చి తన వ్యాసాన్ని బలపరిచారు. ఆ వ్యాసం నచ్చనివారు, అది సత్యదూరమని భావించే వారు ఆ వ్యాసాన్ని ఖండిస్తూ అందులోని వివరణలు, పట్టికలు తప్పు అని నిరూపిస్తూ మరొక వ్యాసం వ్రాయవచ్చును కదా! ఆవిధంగా ఖండించగలిగితేనే కదా పత్రిక వారిని పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని విమర్శించవచ్చు! అలా ఖండించలేకుండా పత్రికవారి మీద

# ఉత్తరాలు

నిందమోపడం భావ్యంకాదు ఏదైనా ఒక విషయాన్ని ఖండించకుండానే అది అసత్యమనడం, పక్షపాతదృష్టి కలవారనే నిందమోపడం న్యాయం కాదు. తమకు ఇష్టంలేని మాత్రాన నిజం (సాక్ష్యాలతో అయినా) బయట పెట్టకూడదనడం ఏమి సమంజసము?

ఇదేవిధంగా ఇదివరకు కూడా కొందరు పాఠకులు 'ముద్గర మూర్ఖులు'పై విరుచుకుపడ్డారు తమకు అభిమాన పాత్రమైన నాయకురాలైన ఇందిరాగాంధిపై విమర్శ ఉండటమే వీరి కోపానికి కారణం మహేష్ గారు సహేతుకంగా విమర్శ చేసినా ఆ పాఠకులు ఆ విమర్శలను ఖండించలేకపోయినా మహేష్ గారిపై కోపం వెలిబుచ్చారు చేదుగా ఉన్నా నిజం నిజమే అవుతుంది తమకు నచ్చనంతమాత్రాన నిజాన్ని ప్రచురించవద్దనడం బాగాలేదు

—సుధాకర్ (తిరుపతి)

* * *

2—2—73 సంచికలో ప్రచురించిన ఉత్తరాలను చదివిన తరువాత ఈ ఉత్తరమును వ్రాయాలనిపించింది ఆంధ్రప్రదేశ్ ఏర్పడకముందు మనము (ఆంధ్ర) మదరాసువారితో మోసపోయి, తెలంగాణా మమ్ములనుద్ధరించ గలదని వారితో చేరినట్లు అపోహ పడుతున్నారు రాష్ట్ర విస్తీర్ణత, వెనుకబడిన ప్రక్క ప్రాంతము కూడ అభివృద్ధి చెందాలనే గానీ, మోసపోయిన మమ్ములనుద్ధరించగలరనికాదు తెలంగాణాలో కలిసింది ఏదో ఆశయముతో రాజధానిని కర్నూలు నుండి హైదరాబాదుకు మార్చి 'అభివృద్ధి పరచినందుకు మాకే ప్రక్కలో బల్లెమైనారు ఈ వైఖరి చూస్తుంటే 'అరబ్బూ ఒంటెపిట్ట' వ్యవహారం లాగుంది కాస్త జాగా యిమ్మని ముందడిగి, ఆ తరువాత లోనున్న అరబ్బు మహాశయుని బయటకు నెట్టి లోపల చేరిందట ఒంటె

ఏది ఏమైన మనకు తీరని అన్యాయము జరుగుతున్నది మనము తప్పక వేగు పడవలసిందే ప్రతి ఆంధ్రుని నోట 'జై ఆంధ్ర' నినాదాలు మార్మ్రోగుతున్నవి ఈ ఉద్యమానికి అడ్డు లేదు సి ఆర్ పి గాని, సైనికదళములు గాని దీనిని ఆపలేవు ఈ ఉద్యమములో ప్రాణాలర్పించిన సోదరులకు, అమర వీరుడు పేరకాకానికి నా జోహార్లు ఈ ఉద్యమాన్ని తుదివరకు కొనసాగించాలని మన ఉద్యమకారులకు మనవి చేయుచున్నాను విజయం తథ్యం ఇందిరమ్మ మన ధాటికి లొంగార్సిందే.

'జై ఆంధ్ర'

—ఆర్ శంకరరెడ్డి, ఆర్ సదాశివరెడ్డి, ఎన్ మునిరత్నంరెడ్డి, కె. బలకిష్టారెడ్డి, ఎన్ రామచంద్రారెడ్డి.

(అమ్మరాజు పల్లె)

చిత్తూరు జిల్లా,

* * *

అయ్యా! ఆంధ్రా లోని ప్రస్తుత శోచనీయమయిన అరాచక పరిస్థితి అందరకూ తెలిసినదే. ఈ పరిస్థితి ఏర్పడి మూడు మాసములు దాటినది కానీ, ఇంకా సరి పక్షమునకు రాలేదు. ఆంధ్రాలో ఇంత అలజడి, రక్తపాతము జరుగు చున్ననూ ఇందిరమ్మ ఇంకా ఏమీ పరిష్కారము చూపించకుండా ఉంది మన క్షేమాత్రము సంబంధములేని బాంగ్లా ప్రజల పరిస్థితిని అతి చాతుర్యముగా మెరుగు పరచి అధిక ధనము వ్యయ పరచినది. కానీ, మనదేశములో అధిక మెజారిటీ కాంగ్రెస్‌గల ఆంధ్రాలో ఇంత రక్తపాతము జరుగుచున్నప్పటికినీ, ఆంధ్రా ప్రజల న్యాయమైన కోర్కెలను అరి కట్టుటకు అదనముగా సైన్యమును, సి ఆర్, పి. ని అందించుటయెంత అశోచనీయముగా నున్నదో ఒక సారి దీర్ఘముగా ఆలోచించిన వ్యక్తమగును. ఇదే శ్రద్ధతో ఆంధ్రుల కోర్కె ప్రకారము రాష్ట్ర విభజన జరిగి యున్నచో ఆంధ్రులెంత ఆనంద భరితులై ఇందిరమ్మను హర్షించి యుందురు. ఇప్పటికయినను మించినది లేదు ప్రజలు దిక్కుతోచని ఈ ప్రళయమును తేక మునుపే, ఆంధ్రుల కోర్కెను అనుమతించ వలసింది, ఇందిరమ్మను అనేక విధములుగా అర్థించు చున్నానుగా

—దాసరి వెంకరయ్య,

గంగి రెడ్డి శివరామిరెడ్డి (వెంకటరెడ్డిపల్లి)

## ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకత

2—2—73 వారపత్రికలో తాడూరి రామకృష్ణారావుగారి (ఖమ్మం) లేఖతో నేను చాలావరకు ఏకీభవిస్తున్నాను

గత తెలంగాణా ఉద్యమంలో "ఆంధ్ర గో బాక్" అను నినాదం ద్వారా తెలంగాణ సోదరులు "ఆంధ్ర" శబ్దం తమకు వర్తించదని నిష్కర్షగా ప్రకటించగా, "ఆంధ్ర" ప్రదేశ్ సమైక్యతకు 1969 లో ఆంధ్రులు పడిన ఆరాటం ఎవరికైన జాలి కల్గించక మానదు 1969 లో గుర్తించవలసిన అవసరాన్ని 1972 లో గుర్తించటం వారి అంధత్వమునకు చిహ్నంగాని మరొకటి కాదు

విశాలాంధ్ర స్వప్నలోకంలో విహరిస్తూ, కర్ణాటక మరట్వాడలకు లేని 21 లు, ప్రాంతీయ సంఘాలకు ఒప్పుకోవటం కూడా వారి అంధత్వానికి చిహ్నమే. ఇవి లేకపోతే "ఆంధ్ర" ప్రదేశ్ ఏర్పడేదికాదా అన వచ్చు. ఏర్పడక పోతే ఏం కొంప మునిగేది?

ముల్కీ ప్రాంతంలో రాజధాని వున్నా అక్కడకు అన్ని ప్రాంతాల వారు రాక తప్పదు ఇందువల్ల ఉద్యోగాలలో మాత్రమేగాక మిగతా రంగాలలో కూడ నాన్ ముల్కీలు తమను దోపిడీ చేస్తున్నారని తెలంగాణ సోదరులు అభిప్రాయపడుతున్నారు "కంట్రాక్టర్లు, వ్యాపారస్తులు, వ్యవసాయదారులు ఆంధ్ర నుండి వస్తున్నారు ద్రాక్షతోటలు పెంచి లాభాలు గడిస్తున్నారు" ఈ పనులు తెలంగాణలో ఆంధ్రులే కాదు అన్యభారతీయులు కూడా చేస్తున్నారు ఈ పనులు ఆంధ్రులు తెలంగాణలోనేగాక మిగతా భారతీయ ప్రాంతాలలోనూ చేస్తున్నారు. '69 సంఘ

ట్నాలలో తేరిందేమంటే ఆంధ్రులు జీవనభృతికొరకు ఎక్కడికైనా వెళ్ళవచ్చు ఒక్క తెలంగాణ తప్ప. ఈ వ్యాపారం, వ్యవసాయం వంటి లాభసాటి పనులు తెలంగాణలో ఆంధ్రులు తప్ప ఎవరైనా చేయవచ్చు.

ఆంధ్రులు మద్రాసు, నాగపూర్, సాగర్ బెనారస్, కలకత్తా విశ్వవిద్యాలయాల్లో చదువవచ్చు. ముల్కీ గనుక ఉస్మానియాలో అతనికి తావు లేదు. సీట్లు నిండకపోతే ఖాళీగా వుంటాయి. వాటిని ఆంధ్రులు పూరించటానికి వీలులేదు.

రాజధానిలో జరిగే ప్రభుత్వపు ఖర్చుమాత్రం 2:1 వుండటం. ఆదాయం మాత్రం తెలంగాణది. ఆంధ్రలో వసూలయ్యే రాబడిపన్ను, వర్తకం పన్ను మొదలైనవి రాజధానిలో ప్రధాన కార్యాలయాల్లో జమచేయటం వల్ల అవి కూడా తెలంగాణ రాబడి క్రింద లెక్క. ఇలా ప్రతిసంవత్సరం 10 కోట్ల రూ.లు ఆంధ్రులు కోల్పోవటం అలావుంచి, "తెలంగాణ వల్లనే ఆంధ్రప్రాంతం ఎంతో అభివృద్ధి చెందిందని, తెలంగాణ ధనం హరించి తెలంగాణను అణగద్రొక్కినారని" ఉల్టా తిట్లు తినటం. విజయవాడలో కొన్న పాలు ఆంధ్రకుఖర్చు, తెలంగాణకు రాబడి వంటి వింత ఆర్థిక ప్రతిపత్తులు బహుశ ఈ 'ఆంధ్రప్రదేశ్'లో తప్ప ప్రపంచంలో ఎక్కడ ఉండకపోవచ్చు.

అందువల్ల విడిపోతే ఉద్యోగరంగంలో తెలంగాణను "అన్యాయం" చేయటం ఉండదు. అలాగే ఆర్థిక రంగంలో ప్రతిఏడు 10 కోట్లు గొరిగించుకొంటూ "మా సొమ్ము తిని బ్రతుకుతున్న పరాన్నజీవు" లనే అపవాదు ఉండదు. తెలంగాణ వారికి వలయునన్ని ఉద్యోగాలు, ఆంధ్రులకు ఆత్మగౌరవం స్వేచ్ఛ లభిస్తాయి.

తెలంగాణ వారికి తెలుగురాదని పందెంవేసి మాట్లాడటం లో అర్థంలేదని నేను కూడా అనుకుంటున్నాను. అయితే ప్రజాసమితినాయకులు చాలమంది ఉర్దూలో ఉపన్యాసాలిస్తుంటారని అంటారు. అది తెలుగు తెలియని కొందరి భారతీయ సోదరుల సౌలభ్యం కొరకు కావచ్చు. లేక తెలుగుకన్న ఉరుదు ఉత్తేజకరమైన భాషగనుక వారు అలా చేస్తుండవచ్చు. అసలు ఏ భాషయితే ఏమి? తెలుగు చదవటం రాయటం రాని ఎందరో ఉద్యోగులు రాజధానిలోని రాష్ట్ర కార్యాలయాల్లో పనిచేయటం లేదా? రాష్ట్రస్థాయిలో తెలుగు అధికారభాష, కార్యాలయభాష కానంతవరకూ ఎవరుంటే ఏమిటి? తెలంగాణలో 90 % తెలుగు వారేయైనా రాష్ట్ర కార్యాలయాల్లో తెలుగురాని ముల్కీలు ఎక్కువగా ఉండటం వల్లనే తెలుగు ఈనాటి వరకు అధికారభాష కాలేకపోయిందని కొందరు అనుభవజ్ఞులు అంటుంటారు.

—ఒక ప్రవాసాంధ్రుడు, (రూర్కెలా)

## సమాధానం

2—2—73 పత్రికలో జగిత్యాల నుండి వ్రాసిన ఆర్. గంగాధర్, శ్రీమతి ఆర్. గంగా... మొదలగువారు వ్రాసిన ఉత్తరం చదివి వెంటనే వారికి సమాధానంగా ఈ ఉత్తరాన్ని వ్రాస్తున్నాను.

భావ సమైక్యత, సర్వమానవ సమానత, పరస్పర స్నేహశీలత. . . . ఇవన్నీ మూల సూత్రాలుగా రూపొందించబడిన ప్రజాప్రభుత్వ విధానంలో — ఇటువంటి ప్రజా ప్రభుత్వమే నెలకొనబడిన మన విశాల భారతదేశంలో. . . . ఒకేరాష్ట్రంలోని పౌరులకు సమానమైన ఉద్యోగ అవకాశ, హక్కులే లేనపుడు అది ప్రజా ప్రభుత్వం అవుతుందా? సమగ్ర ఆంధ్ర రాష్ట్ర, రాజధానిలో ఆంధ్రునికి సమాన హక్కు లేకుండా పోయి — అతను రెండవ పౌరునిగా పరిగణింపబడి. ఇవ్విధముగా గౌరవింపబడుతున్నాడంటే అతడెంత అదృష్టవంతుడో వూహించండి!! ఇటువంటి దమననీతి, బూటకపు న్యాయం ఏ రాష్ట్రంలో ఉన్నదో చూపించండి?

ఎప్పటికి ఒకేతల్లి పిల్లలమధ్య ఎలాంటి హెచ్చు తగ్గులు ఉండవు. వాళ్ళలో వాళ్ళు కలహించుకోటానికి ప్రయత్నించినా, పిల్లల శ్రేయస్సు కోరే తల్లి వాళ్ళ హెచ్చు తగ్గులను గమనించి సరిదిద్దుతుంది. ఈ కాలంలో పాలకులే ప్రజలతో చక్క దిద్దించుకొనుచున్నారు... వాళ్ళు చేసే అవివేకపు పనులకి. తెలంగాణా ప్రజలు అమాయకులని... వారి ఉద్యోగాలని మేము (ఆంధ్రులం) బలవంతంగా ఆక్రమించు కొంటున్నామని అపోహ పడ్డారు. ఇలా అనుకోవడం .... వూహించుకోవడం అంతా మీకే చెల్లుతుంది. నిబ్బరంగా; నిశితంగా, పరిశీలనా దృష్టితో పరిశీలిస్తే అంతా అవగత మవుతుంది. 1969 లో జరిగిన అరాచక, పైశాచిక, అమానుష, రాక్షసకాండ ఆంధ్రులు మార్చలేనిది. కట్టుబట్టలతో మమ్మల్ని తరిమి తరిమికొట్టారంటే వారెంత అమాయకులో, హింసించబడిన మేమెంత కిరాతకులమో ప్రజానీకం సులభంగా అర్థం చేసుకొంటుంది. అంతర్ రాష్ట్ర పోరాటం మన కొకరికే పరిమితం కాదు. దేశమంతా, వీలైతే విదేశాలలో కూడా ఈ విషయం పాకిపోతుంది. ఇప్పటికే కొంత పాకి ఉంటుంది.

బంగ్లాదేశీయులకి 'విముక్తి' కలిగించిన శ్రీమతి ఇందిరా ఎందుకిలా అంధురాలిగా ప్రవర్తిస్తోందో... ఇంకా మీనమేషములు ఎందుకు లెక్కపెడుతోందో అవగాహన కావటం లేదు. ఇలా ఒకరిమీద ఒకరు నిందలూ — నిష్ఠూరాలు వేసుకొని, ఆగ్రహపడటం కన్నా సోదరభావంతో, సమంజసంగా, పరస్పర ప్రశాంతంగా విడిపోవడంలోనే 'విజయం' ఉన్నది. జై ఆంధ్రా!

—కె. మురళీమోహన్, 6—9. కోటవీధి, జమ్మలమడుగు. (కడప)

## మీకు తెలుసా?

- 'మానవతా నిధి'కి శ్రీ నాగిరెడ్డి అర్ధలక్ష నిచ్చారట.
- హీరో కృష్ణ 30 వేలు, జమున 10 వేలు, వాణిశ్రీ 10 వేలు, భారతి 10 వేలు యిచ్చారట.
- హీరో నాగేశ్వరరావు, రామారావు, రంగారావుగార్లు చెరి పదేసి యిచ్చారట.
- రాజసులోచన, చంద్రకళ, జయలలిత, కె. ఆర్. విజయ తలకొక అయిదువేలు యిచ్చారట. శోభన్‌బాబు, రాజబాబు, గుమ్మడి, చెరొక 5 వేలు యిచ్చారట.
- చిన్న నటి విజయభాను తన నగను తాకట్టుపెట్టి, వెయ్యిరూపాయలు యిచ్చిందట.
- 'కోడెనాగు' హీరో శోభన్‌కి 200 మంది వచ్చారట. పాపం! ఏ ఒక్కరూ సరిపోలేదట.

—శ్రీనివాస్

# పుస్తకాలు

## మూడు పుస్తకాలు

**1. చీకటి తొలగిన రాత్రి** (కథలు) రచయిత్రి—డి కామేశ్వరి ప్రచురణ—స్టూడెంట్స్ బుక్‌సెంటర్, విజయవాడ—2, వెల—రూ 3. 75

**2 పాప నవ్వింది** ( నవల ) రచయిత్రి—గోళ్ళమూడి లలిత ప్రచురణ—స్టూడెంట్స్ బుక్ సెంటర్, విజయవాడ—2, వెల—రూ 2 50

**3 అపశ్రుతులు** ( నవల ) రచయిత్రి — కావిలిపాటి విజయలక్ష్మి, ప్రచురణ—స్టూడెంట్స్‌బుక్ సెంటర్, విజయవాడ—2, వెల—రూ4 00

* * *

ఈ సంకలనములో ఎనిమిది కథలు వున్నాయి. ఇవి వివిధ పత్రికలలో ఇదివరకు ప్రచురింపబడ్డాయి.

మొదటి కథ 'చీకటి తొలగిన రాత్రి' పెద్దకథ నాగరిక ప్రపంచంలో జీవించే మీనాక్షి, ఆమెకు పూర్తిగా వ్యతిరేకి అయిన భర్త రామాపతారం ఒక జంట. మీనాక్షి బావ పార్టీలు, క్లబ్‌లు కావలసిన వాడు. అతని భార్య శాంతి అభిరుచులు అందుకు వ్యతిరేకం బావతో జరుగవలసిన మీనాక్షి పెళ్ళి జరుగదు పదకొండు పన్నెండేళ్ళ తర్వాత కలసుకున్నప్పుడు బావ మీనాక్షి చనువుని అపార్థం చేసుకుంటాడు. శాంతిలోని ప్రశాంతికి బావ మనసునిండా ఆవరించుకున్న చీకటి తొలగుతుంది ఈ కథలో రచయిత్రి పాఠకులను ఒరిస్సా విహార యాత్రకు తీసుకు వెళ్తారు 'ఆడ వాళ్ళు అమ్మమ్మలు కాకుండా వుండ కూడదూ?' కథలో వయసుపెరిగే స్త్రీలోని ఆరాటాన్ని అందంగా ఆవిష్కరించారు కామేశ్వరి ఇతర కథలు వంకర గీతలు, ఓడిపోయాను, పేదవాడి ప్రేమ, నగరంలోని నాలుగిళ్ళు, మనిషి మారలేదు, తల్లి.

రచయిత్రి తన వూహలకు అందమయిన రూపకల్పన చేయగలదు. పాఠకులు హాయిగా చదువుకోగల కథలు ఇవి. ఈ ఎనిమిది కథలలో మూడు కథలు ఎప్పుడు ప్రచురింప బడ్డాయో పేర్కొనడం జరిగింది మిగతా ఐదు కథల గురించి గూడా ఈ వివరం అందించి వుండ వలసింది.

* * *

తలి దండ్రులను చిన్నప్పుడే పోగొట్టుకున్న కమల బి. యే పరీక్ష వ్రాసి, తల్లిలేని ఓ పాపను కనిపెట్టుకుని వుండే ఉద్యోగంలో చేరుతుంది పాప తల్లి దండ్రులు ఆశ, శ్రీపతులు విడిపోగా శ్రీపతి విదేశాలకు వెళ్తాడు పాప నాయనమ్మ వద్ద వుంటుంది పాపకి కమల వద్ద చనువు పెరుగుతుంది విదేశాలనుంచి తిరిగి వచ్చిన శ్రీపతికి కమలకు వివాహం అవుతుంది

కథలో కావలసిన మెలికలు వున్నాయి. ఈకథని ఇంతకన్నా బాగా వ్రాయగల అవకాశం వుంది. ఇది రచయిత్రి మొదటిప్రయత్నం. ఆంధ్రసచిత్ర వార పత్రికలో ఈ నవల ధారా వాహికంగా వెలువడింది తనకి లభించిన ప్రోత్సాహాన్ని రచయిత్రి సద్వినియోగం చేసుకోవాలి

* * *

బాగా చదువుకున్నా స్వగ్రామంలోనే వ్యవసాయం చేయాలనుకునే శ్రీనివాసరావుకి పట్టణంలో వుద్యోగం చేసే రమాదేవితో వివాహం అవుతుంది రమాదేవి ఉద్దేశాలు నచ్చని శ్రీనివాసరావు రమాదేవి నుంచి విడిపోయి శాంతిని వివాహం చేసుకుంటాడు. రమాదేవికి, శ్రీనివాసరావుకి, కలిగిన బిడ్డ రాధ, రమాదేవి ఒక ప్రమాదంలో మరణించగా, శ్రీనివాసయ్యర్ ఆశ్రయంలో పెరుగుతుంది. పెరిగి పెద్దయిన రాధని విపరీత పరిస్థితులలో కలుసుకుని ఇంటికి తెస్తాడు శ్రీనివాసరావు అప్పటికే రాధ రామకృష్ణని రిజిష్టర్డ్ మ్యారేజి చేసుకుంటుంది రామకృష్ణ, శ్రీనివాసరావు మేనల్లుడే రాధని రామకృష్ణకి ఇచ్చి పెళ్ళి చేద్దామనుకుంటాడు శ్రీనివాసరావు రామకృష్ణ విదేశం నుంచి తిన్నగా శ్రీనివాసరావు ఇంటికే వస్తాడు కథ 'సుఖంగా' ముగుస్తుంది

కథ సామాన్యంగా వుంది. శ్రీనివాసరావు, రమాదేవి విడిపోవడానికి గల పరిస్థితులు చాలా పేలవంగా వున్నాయి రాధ హోటల్‌లో తండ్రి గదిలోకి పంపబడడము, రాధని వివాహం చేసుకున్న రామకృష్ణ, శ్రీనివాసరావు మేనల్లుడు కావడం, రామకృష్ణకి రాధని ఇవ్వాలని శ్రీనివాసరావు అనుకోవడం, రామకృష్ణ విదేశం నుంచి తిన్నగా శ్రీనివాసరావు ఇంటికి రావడం— ఈ సన్ని వేశాలన్నీ చాలా 'సినిమాటిక్'గా వున్నాయి.

ఒక వార పత్రికలో ఈ నవల సీరియల్‌గా వెలువడింది. —ప్రసాద్.

## బుచ్చిబాబు : చైతన్య స్రవంతి

రచయిత • బుచ్చిబాబు పాకెట్‌బుక్ పుటలు: 216. వెల : రు 2 50 ప్రచురణ యం. శేషాచలం అండ్‌కో, మచిలీపట్నం, మద్రాస్, సికింద్రాబాద్

ఎన్నిక చేసిన కథల సంపుటి ఆధునికాంధ్ర సాహిత్య సామ్రాజ్యంలో ఒక నవాబు బుచ్చిబాబు—రచయిత పరిచయం చెయ్యనక్కరలేదు ఈయన వ్రాసిన చివరకు మిగిలేది తెలుగు సాహిత్యంలో చివరకు మిగిలేది అని అందరకూ తెలుసు

నిరంతర త్రయం, మేడమెట్లు, ఎల్లోరాలో ఏకాంత సేవ, అరకులోయలో కూలిన శిఖరం, చైతన్య స్రవంతి ఇవీ ఇందులోని కథలు నిజానికి మొదటి నాలుగే అసలు కథలు. చివరిది 'చైతన్య స్రవంతి' ప్రక్రియ పేరని చెప్పవచ్చు పుస్తకం పేరు గూడా, అదే!

బుచ్చిబాబు రచనల్లో ప్రకృతికి కాళ్ళుంటాయి గుసగుస నడుస్తుందది ప్రకృతి చైతన్యవంతంగా కనబడుతుంది ఆ ప్రకృతి వర్ణనల్లో రచయిత ప్రతిభ ద్యోతకమవుతుంది!

అన్నీ చిన్నచిన్న ఇతివృత్తాలు గొప్ప శిల్ప నైపుణ్యం వలన కథ కనబడదు హాస్యం అనిపించినా లోపల అనంత విషాదం! ఈ కళాత్మకమైన కథల్లో సహజత్వం కోసమూ, ప్రయోజనం కోసమూ వెదకటం తప్పు!

ముఖ్యప్రాణ్, మధురభక్తి మొదలైన పేరులూ, చిన్న సంఘటనకే కన్నీరూ చూస్తే ఎవరో బెంగాలీ రచయిత వ్రాశారా అనిపిస్తుంది ప్రేమకు ప్రాధాన్యముంది. స్త్రీ పాత్రలు ప్రత్యేకత నిలుపబెట్టుకున్నాయి మొదటి నాలుగు కథలూ నిస్సందేహంగా నచ్చుతాయి.

చివరి కథ చైతన్య స్రవంతి

శతాబ్దం క్రితం పాశ్చాత్య సాహిత్యంలో వచ్చిన ప్రక్రియలు ఈ దశాబ్దంలో తెలుగులో వస్తున్నాయి. ఆ ప్రక్రియలు ఇప్పుడు అవి పుట్టిన చోటనే ఆదరింపబడటం లేదు అటువంటి వాటిల్లో "స్ట్రీమ్ ఆఫ్ కాంక్షన్ నెస్" ఒకటి ఈ పద్ధతిలో జేమ్స్ జాయిస్ "యులిసిస్" వ్రాశాడు "పాఠకుల్ని నవ్వించటానికి" తాను రచించినట్లు జాయిస్ చెప్పాడు. "మెదడుకు చక్కిలి గింతలు పెట్టడం, పాండిత్య ప్రకర్ష ఈ రెండు మాత్రమే కాదు ఈ రచన ఉద్దేశ్యం" అని బుచ్చిబాబు చెప్తున్నారు! జాయిస్ "మీ జీవితాన్నంతా నా పుస్తకాలు అర్థం చేసుకోవటానికి వినియోగించండి!" అని పాఠకులకు సలహా పారేశాడు ప్రాచీన సాహిత్యం జటిలమని నిరసించే వాళ్ళు ఈ ప్రక్రియను మెచ్చుకుంటే —వాళ్ళని ఏమనాలి? అసలు రచన కంటే వ్యాఖ్యానం ఎక్కువ కావాలి దీనికి !

చెప్పబడని, చెయ్యబడని భావాలు— ఎట్లా వస్తే అట్లా వ్రాయడమే 'స్ట్రీమ్ ఆఫ్ కాంక్షస్ నెస్' ఈ చైతన్య స్రవంతి గందరగోళమైన మహాప్రవాహం లాగా తోచి పాఠకులు అందులో కొట్టుకొని పోయే ప్రమాదం లేకపోలేదు!

—పులిచెర్ల

## అవీ.. ఇవీ:

'బాటా' పాదరక్ష తయారీ సంస్థ అధిపతి థామస్ జె బాటా భారతదేశం పర్యటిస్తున్నారు. ఇక్కడ ఈ పరిశ్రమ లభివృద్ధిని ఆయన పరిశీలిస్తారు 'బాటా—ఇండియా'లో 22000 వేలమందికి పైగా పనిచేస్తున్నారు. (ఒ. వి.)

*

'ఆంధ్రసంఘము' పూనా వార్షికోత్సవం జనవరి 14వ తేదీన జరిగింది. శ్రీ వి జి శర్మ అధ్యక్షత వహించారు ఆంధ్ర సంఘ అధ్యక్షులు శ్రీ యస్. మోహనరావు స్వాగతం చెప్పారు కార్యదర్శి శ్రీ టి. యస్ ప్రసాదరావు వార్షికనివేదిక సమర్పించారు. 'లేతగులాబీ' నాటిక ప్రదర్శింపబడింది ఫ్లూట్ సంగీతము, రవీంద్రసంగీతము, మహారథి కర్ణ ఏకపాత్రాభినయం, బేబి జయశ్రీ భరతనాట్య ప్రదర్శనము ఏర్పాటు చేయబడినవి (ఒ. వి.)

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press ( & 7. Thambu Chetty Street, Madras-1, and at Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada 3. Editor : S. Radhakrishna.